

2వ పేజీలో..


# ఉగ్రవాదం దేశానికి ప్రమాదకరం

## - సిపిఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ

హుజూర్‌నగర్‌టౌన్ మే 12 ప్రభాతవార్త

ఉగ్రవాదం ప్రపంచంతోపాటు భారతదేశ అభివృద్ధికి ప్రమాదకరంగా మారిందని సిపిఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ అన్నారు. సోమవారం హుజూర్‌నగర్


నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

మంగళవారం 13, మే 2025 16 పేజీలు


# ఉక్కపోతతో.. ఉక్కిరి బిక్కిరి





## తీవ్ర ఎండలతో ఇబ్బందులు

- రానున్న రెండు రోజులు పెరగనున్న ఉష్ణోగ్రతలు
- గృహాలకే పరిమితమవుతున్న ప్రజలు
- పెరిగిన విద్యుత్ వినియోగం
- రోహిణి కార్తెను తలచుకొని ఆందోళన

**ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట) :** రోజు రోజుకూ ఎండ తీవ్రత పెరుగుతుంది. జనజీవనం ఇబ్బందిగా మారింది. ఉదయం 10 గంటల లోపే పనులు పూర్తి చేసుకుని ఇంటి ముఖం పడుతున్నారు. వివిధ ప్రభుత్వ కార్యాలయాలకు వస్తున్న అధికారులు, ఉద్యోగులు కార్యాలయాలకే పరిమితమవుతున్నారు. క్షేత్ర పర్యటన నిర్వహించాలన్న ఇబ్బందిగానే మారింది. కార్యాలయాలకు వివిధ పనుల నిమిత్తం ఎండ వేడిమికి ప్రజలు రాలేని పరిస్థితి నెలకొంది. వచ్చిన సాయంత్రం వరకు ఉండి పనులు పూర్తి చేసుకుని ఇళ్లకు వెళ్తున్నారు. ఒకవైపు ఎండ తీవ్రత మరోవైపు ఉక్కపోతతో జనం ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. విద్యుత్ వినియోగం కూడా పెరిగింది. ఎక్కువ శాతం ఇళ్లకే పరిమితమవుతున్నారు. ఏసీలు, కూలర్ల వినియోగం పెరిగిపోయింది. జనం వాటికి అతుక్కుపోతున్నారు. ఉక్కపోతతో ఒక దగ్గర నిలబడలేని పరిస్థితి నెలకొంది.

మరో 10 రోజుల్లో రోహిణి కార్తె ప్రారంభం కానుంది. రోహిణి కార్తిలో రోలు పలిగే ఎండలు ఉంటాయని అంటుంటారు. వాస్తవంగా కూడా రోహిణి కార్తలో ఉండే ఎండలకు రోలు పగలడం ఖాయం. ఇప్పుడే ఎండ తీవ్రత ఇలా ఉంటే రోహిణి కార్తిని తెలుసుకొని జనం ఆందోళన చెందుతున్నారు. పక్షం రోజులపాటు రోహిణి కార్తె ఉంటుంది.

2 లో..



2 లో..

# ప్రజల విజ్ఞప్తులను సత్వరమే పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ హనుమంతరావు

భువనగిరి ,మే 12 ప్రభాతవార్త :

ప్రజల విజ్ఞప్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎం హనుమంతరావు సంబంధిత అధికారులనుఆదేశించారు .సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి 56 దరఖాస్తులను స్వీకరించారు. అందులో కొన్ని ఇలాఉన్నాయి.గుండాల మండలం అంబాల గ్రామానికి చెందిన కందాల శాంతమ్మ దరఖాస్తు అందిస్తూ భర్త కృష్ణా రెడ్డి మృతి చెందారని, వికలాంగురాలు అయినందున 4ఎకరాల 32 కుంటల భూమి తనకు తెలియకుండా ఇద్దరు కొడుకులు వాళ్ళ పేర్లపై మార్చుకున్నారని, ఇల్లు కూడా విక్రయుంచుకున్నారని, తనను చూడడం లేదని తన భూమి



మధ్యాహ్నం 3:30 కి సిబ్బంది వెళ్లిపోయి ఖాళీగా ఉన్న ఆరోగ్య కేంద్రం

- అటెండెన్స్ ఫుల్.. విధులు నిల్..
- గరిడేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కొంతమంది సిబ్బంది ఇష్టారాజ్యం

# ఆరోగ్య కేంద్రానికి.. అనారోగ్యం

2 లో..

గరిడేపల్లి, మే 12, ప్రభాతవార్త :

అటెండెన్స్ చూస్తే ప్రతిరోజు ఫుల్ గానే ఉంటుంది..... కానీ విధులు మాత్రం నిల్...... ఇది మండల కేంద్రమైన గరిడేపల్లి లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పనితీరు.... రోగులకు సరైన సమయంలో వైద్యం అందించాల్సి న బాధ్యత కలిగిన వైద్య సిబ్బంది విధుల పట్ల నిరక్ష ్యంగా వ్యవహరిస్తూ తమకేమీ పట్టనట్లుగా ఇలా వచ్చి అలా వెళ్తారు..... సమయపాలన పాటించరు..... రోగులకు వైద్యం



కేసు వివరాలు తెలుపుతున్న ఏసీబీ అధికారులు

2 లో..

## సూర్యాపేట డిఎస్పీ కార్యాలయంలో

# ఏసీబీ సోదాలు

- లంచం డిమాండ్ చేసిన పోలీసులు
- ఏసీబీని ఆశ్రయించిన ఫిర్యాదు దారుడు

ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)

సూర్యాపేట జిల్లా కేంద్రంలో కొద్ది రోజులుగా అనుమతి లేకుండా ఆసుపత్రుల నిర్వహణ, నకిలీ డాక్టర్ల వ్యవహార విషయం చర్చనీయాంశంగా మారడంతో పాటు పలు ఆసుపత్రుల నిర్వాహకులకు, డాక్టర్లకు నోటీసులు జారీచేసిన సంగతి తెలిసిందే. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ఈ విషయంలో విచారణ జరిపి అనుమతులు లేని ఆసుపత్రులు, నకిలీ డాక్టర్ ల వ్యవహారంపై విచారణ జరిపి చర్యలకు వైద్య ఆరోగ్యశాఖ పూనుకుంది. ఈ క్రమంలో కొద్దిరోజులుగా పట్టణములో ఈ విషయం చర్చనీ అంశమైన సంగతి తెలిసిందే. మెడికల్ అంశానికి సంబంధించి ఒక వ్యక్తి నల్లగొండ ఏసీబీని ఆశ్రయించగా

# ఉక్కపోతతో ఉక్కిరి బిక్కిరి

(మొదటి పేజీ తరువాయి..)

మరింత విద్యుత్ వినియోగం పెరగనుంది. గత రెండు రోజులుగా ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఉష్ణోగ్రతలను పరిశీలిస్తే 41 నుంచి 42 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదు అవుతుంది. రానున్న రెండు రోజుల్లో మరింత ఉష్ణోగ్రతలు పెరుగుతాయని ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని వాతావరణ శాఖ అధికారులు పేర్కొంటున్నారు. వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు పాటించాలని సూచిస్తున్నారు. ఎండ తీవ్రతలకు జనం నీరసించి పోతున్నారు. శుభ కార్యాలకు మంచి రోజులు. ఎక్కువ సంఖ్యలో వివాహాలు, గృహప్రవేశాలు, తదితర శుభకార్యాలు జరుగుతున్నాయి. ఎండలకు శుభకార్యాలకు హాజరు కావాలంటే వెళ్లలేని పరిస్థితి నెలకొంది. దూరప్రాంతాలకు వెళ్లి శుభకార్యాలలో పాల్గొనాలంటే ఇబ్బందులు పడుతున్నారు. తప్పని పరిస్థితుల్లో వెళ్తున్నారు. సహజంగా వేసవి సెలవులు ఇవ్వగానే చారిత్రాత్మక ప్రదేశాలు, టూర్లు వెళ్లి వస్తుంటారు. ఈ సంవత్సరం ఎండలు తీవ్రంగా ఉండడంతో టూర్లు వెళ్లాలి అనుకున్న వాళ్లు వెళ్లలేని పరిస్థితుల్లో ఇళ్లకే పరిమితం అవుతున్నారు. ఆహారం తీసుకునే దానికంటే మంచినీళ్లు తాగడం ఎక్కువైంది. విపరీతంగా దాహం వేయడం నాలుక ఎండిపోవడము తదితర కారణాలతో మంచినీటిని ఎక్కువగా సేవిస్తున్నారు. దీంతో ఆహారము ఎక్కువగా తినలేని పరిస్థితి ఏర్పడింది. శీతల పానీయాలకు గిరాకీ పెరిగింది. ప్రతి గల్లీలో, గ్రామాల్లో సైతం జ్యూస్ దుకాణాలు పెద్ద సంఖ్యలో వెలిశాయి. ప్రధాన బజార్లో ఎక్కడ చూసినా జ్యూస్ దుకాణాలే కనిపిస్తున్నాయి. పలువురు వ్యాపారం చేసుకునేందుకు సీజన్ గా మారింది. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కూలీలు కూడా ఉదయాన్నే పనులకు వెళ్లి ముగించుకుంటు న్నారు. ఉదయం 8 గంటలకు పనులకు వెళ్లి 11 గంటల వరకు ముగించుకొని ఇంటి ముఖం పడుతున్నారు. ఎండ వేడిమికి తట్టుకోలేక వెంట మంచినీటి బాటిల్స్ ను తీసుకెళ్తున్నారు. అధికారులు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచి కూలీలకు అందజేస్తున్నారు. ఆదివారం ఖమ్మం జిల్లాలో 41.4 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదు కాగా నల్లగొండ జిల్లాలో 40 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదయింది. రానున్న రెండు రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఉష్ణోగ్రతలు మరింత పెరుగుతాయని అక్కడక్కడ తేలికపాటి వర్షాలు కూడా కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు పేర్కొన్నారు. ఇది ఇలా ఉండగా మరత్ వాడ నుండి అంతర్గత కర్ణాటక తమిళనాడు మీదుగా గల్ఫ్ ఆఫ్ మన్నార వరకు ఉపరితల ద్రోని కొనసాగుతుంది. ఇది సముద్రమట్టం నుంచి సగటున 0.9 కిలోమీటర్ల ఎంతవరకు విస్తరించి ఉంది. దీని ప్రభావంతో రాష్ట్రంలోని దక్షిణ ప్రాంత జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి వర్షాలు నమోదు అయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. దీని ఫలితంగా కొంతమేరకు ఉష్ణోగ్రతలు తగ్గనున్నాయి. గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం మే మాసంలో ఉష్ణోగ్రతలు అధికంగానే నమోదు అయ్యాయి. ఉక్కపోత కూడా తీవ్రంగానే ఉంది. కాగా వేసవి సెలవులు కావడంతో విద్యార్థులు బోరుగా ఫీల్ అవ్వకుండా ఉండేందుకుగాను ఆయా జిల్లాల్లో వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను కూడా నిర్వహిస్తున్నారు. విద్యార్థులు చెరువులు, బావుల వద్దకు వెళ్లి ప్రమాదాలకు గురికాకుండా ఉండేందుకు ఉచిత వేసవి క్రీడా శిబిరాలను నిర్వహిస్తున్నారు. ఈనెల 31 వరకు ఈ శిబిరాలు కొనసాగుతాయి. ఆయా జిల్లాల స్థాయి గేమ్స్ అండ్ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో వీటిని నిర్వహిస్తూ విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాలను పెంపొందిస్తున్నారు. ఈ శిబిరాల కారణంగా విద్యార్థులకు కొంత మేరకు వేసవి సెలవుల్లో టైం పాస్ అవుతుంది. ఇతర వ్యాపకాల మీదికి ఆలోచన రాకుండా ఉండేందుకు ఉచిత వేసవి క్రీడా శిబిరాలు ఎంతగానో దోహద పడుతున్నాయి. తల్లిదండ్రులు కూడా సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# ఆరోగ్య కేంద్రానికి.... అనారోగ్యం....

(మొదటి పేజీ తరువాయి..)

అందించాల్సిన బాధ్యులు వైద్యం అందించరు...... ఇలా అని ఆరోగ్య కేంద్రంలో అందరూ ఇలా బాధ్యతరాహితంగా వ్యవహరిస్తున్నారని కాదు...... కొంతమంది మాత్రం వారు ఇష్టమైనప్పుడు వస్తారు..... ఇష్టమైనప్పుడు వెళ్తారు..... ఇలా గరిడేపల్లిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న కొంతమంది ఉద్యోగుల పనితీరు చర్చనీయాంశంగా మారింది... ఆరోగ్య కేంద్రం పనితీరుపై పలుసార్లు కొంతమంది స్థానికులు జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయగా...... సంబంధిత అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టడం కూడా జరిగింది...... ఆకస్మిక తనిఖీల్లో రిజిస్టర్లో సంతకాలు ఉన్నాయి కానీ విధుల్లో లేని విషయం బట్టబయలైంది..... ఈ విషయంపై జిల్లా ఉన్నతాధికారులు ఆసుపత్రి సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేసి పనితీరు మార్చుకోవాలని హెచ్చరికలు జారీ చేయడం కూడా జరిగింది.... అయినా ఆ కొంత మంది పనితీరు మాత్రం మారలేదు........ సాక్షాత్తు జిల్లా కలెక్టర్ ఒకసారి ఆకస్మిక తనిఖీలో భాగంగా ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న సిబ్బంది తీరు పట్ల మందలించి ఇకనుంచి పని తీరు మారాలని హెచ్చరికలు జారీ చేశారు..... అయినా ఆ కొంత మంది లో ఎలాంటి మార్పు రాలేదు.... ఇటీవల ఆరోగ్య శాఖ జిల్లా అధికారులపైనే పలు ఆరోపణలు రావడంతో ఇక మమ్మల్ని నియంత్రించేవారెవరు అనే ధోరణితో ఆసుపత్రి సిబ్బంది వ్యవహరిస్తున్నారా అనే ప్రశ్నలు తలెత్తున్నాయి. జిల్లా స్థాయి ఉద్యోగులపైనే ర్యాలీలు, ధర్నాలు చేస్తుండడంతో ఇక ఎవరు పట్టించుకుంటారులే అనే విధంగా సిబ్బంది వ్యవహరిస్తున్నారా..? గత కొంత కాలంగా పిహెచ్‌సి లో ఇదే పరిస్థితి. వస్తారు.... ఎప్పుడు వస్తారో తెలియదు. వెళ్తారు....... ఎప్పుడైనా వెళ్తారు. అకస్మాత్తుగా అధికారులు ఎవరైనా వస్తే అప్పటికప్పుడు ఎప్పుడో తయారు చేసి ఉంచిన లీవ్ లెటర్లను చూపిస్తారు.....గతంలో ఉన్నతాధికారులు ఆసుపత్రిని అకస్మాత్తుగా తనిఖీ చేసిన సమయంలో రిజిస్టర్ లో సంతకాలు ఉన్నాయి, వాళ్ళు విధుల్లో లేరని ఉన్నతాధికారులకు తెలిసినా కేవలం హెచ్చరికలతోనే సరిపెట్టారు. డిఎంహెచ్ఓ, డిప్యూటీ డిఎంహెచ్ఓ ఇలా జిల్లా ఉన్నతాధికారులు పలుమార్లు ఆసుపత్రిలో తనిఖీలు నిర్వహించిన సమయంలో పనిచేసే ఉద్యోగుల డొల్లతనం బయటపడింది. అయినప్పటికి ఉన్నతాధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఇదే అదునుగా భావించారో ఏమో గాని మమ్మల్ని ఏం చేస్తారులే అని విధులకి దుమ్మా కొడుతూ, రిజిస్టర్ లో సంతకాలు పెడుతూ చలామణి అవుతున్న తీరు ఇక్కడ ప్రజల్లో ఆగ్రహాన్ని తెప్పిస్తుంది. పేద ప్రజలు ఎప్పుడైనా ఆసుపత్రికి వెళితే చూసే వారే కరువయ్యారు. మందులిస్తారు, కానీ ఫార్మసిస్ట్ ఇవ్వరు. రోగులు వస్తే పరీక్షలు నిర్వహిస్తారు... కానీ వైద్యాధికారి చూడరు, ఇలా ఎవరి పనులు వాళ్ళు చేయకుండా పక్క వాళ్ళతో చేయిస్తూ ప్రభుత్వానికి, పిహెచ్‌సి కి చెడ్డ పేరు తెస్తున్నారు. ఆరోగ్య కేంద్రంలో కొంతమంది సిబ్బంది ఉదయం 10 గంటలకు హాజరై మధ్యాహ్నం 3 గంటలకే వెళ్లిపోతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. మరి కొంతమంది ఆకాశ సమయంలో కూడా ఉండకుండా వెళ్ళిపోతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి...ఆకస్మిక తనిఖీలు వచ్చినప్పుడు పిహెచ్‌సి సిబ్బంది అంతా ముందుగానే ఒక అవగాహనకు వచ్చి, ముందే లీవ్ లెటర్ లు రెడీ గా ఉంచుకొని సిద్ధంగా ఉంచుకుని ఎవరికీ ఏ ఇబ్బంది రాకుండా కలిసికట్టుగా విధులకు దుమ్మా కొడుతున్నారు. ఇలా కొంతమంది వైద్య సిబ్బంది నిరక్ష య ద్వారా నీతో విధులకు గైర్హాజరు కావడంతో రోగులు, గ్రామస్తులు నిత్యం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అవసరమైన సమయంలో సిబ్బంది లేకపోవడం వల్ల అత్యవసర వైద్య సేవల కోసం రోగులు ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. వైద్య సిబ్బందికి ఉన్నతాధికారుల అన్నదండలతో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని స్థానికుల ఆరోపిస్తున్నారు. కలెక్టర్ మాట కూడా పట్టించుకోని విధంగా ప్రవర్తిస్తున్న సిబ్బంది తీరు తో మా పరిస్థితి ఎంత దయనీయంగా ఉందో అర్థం చేసుకోవచ్చు," అని ఓ గ్రామస్థుడు ఆవేదన వ్యక్తం చేశాడు. సోమవారం సాయంత్రం 4 గంటలలోపే స్టాఫ్ నర్స్, ఓ ఆయుర్వేద సిబ్బంది తప్ప డాక్టర్ తో సహా మిగతా సిబ్బంది ఎవరూ లేకేపోవడం తీవ్ర విమర్శలకు తావిస్తోంది. ఇకనైనా జిల్లా ఆరోగ్య శాఖ మరియు ఇతర ఉన్నతాధికారులు స్పందించి గరిడేపల్లి ప్రజలకు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండే విధంగా చేస్తారో, ఎప్పటిలాగానే చూసి చూడనట్టు వదిలేస్తారో వేచి చూడాలిమరి...

# ప్రజల విజ్ఞప్తులను సత్వరమే పరిష్కరించాలి

(మొదటి పేజీ తరువాయి..)

తనకు ఇప్పించాలని కోరారు. భువనగిరి మండలం ఎల్బీనగర్ కు చెందిన బాలమణి తన భర్త చనిపోయాడని రేషన్ కార్డులో తన కొడుకు పేరు చేర్చాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా హనుమపురం కు చెందిన ఎర్రబోయిన ఆండాలు భర్త పెద్ద నరసింహ పింఛన్ రావడంలేదని కూలి పనులపై ఆధారపడి జీవిస్తున్నామని దరఖాస్తు అందించారు. మోత్కూరు మండలం పొడిచెడు గ్రామానికి చెందిన మార్వాక స్వామి తనకు వారసత్వంగా వచ్చిన ఎకరం పావు భూమి ధరణిలో ఇతరుల పేరుపై నమోదయిందని తన పేరుపై చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సంబంధిత అధికారులు దరఖాస్తులను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి సత్వరమే పరిష్కరించాలన్నారు. పభుత్వం చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసం వంటి సంక్షేమ పథకాలను మండల స్పెషల్ అధికారులు గ్రామాలలో తిరిగి అర్హులైన లబ్ధిదారుల ను ప్రోత్సహించాలని, ఇండ్ల నిర్మాణం కోసం బేస్మెంట్ పూర్తి అయితే ప్రభుత్వం మీ తదుపరి కట్టుబడికి లక్ష రూపాయలు మీ అకౌంట్ లో జమ చేస్తుందని , ఆ తదుపరి 2 లక్షలు జమ చేస్తుందని తెలియజేసి ప్రతి ఒక్క పేద కుటుంబం ఇళ్ళు నిర్మించుకునేలా చర్యలు తీసుకోవాలని, రాజీవ్ యువ వికాస్ పథకం కింద 50 వేల నుంచి నాలుగు లక్షల రూపాయల వరకు రుణాలు పొందేందుకు అవకాశం ఉన్నందున, అర్హులైన లబ్ధిదారులకు రుణాలు మంజూరు అయ్యేలా బ్యాంక్ అధికారులను ఒప్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి, జడ్పీ సీఈఓ శోభా బ్బరాణి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జయశ్రీ,వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# సూర్యాపేట డిఎస్పీ కార్యాలయంలో ఏసీబీ సోదాలు

ఏసీబీ అధికారులు సోమవారము సూర్యాపేట డిఎస్పీ కార్యాలయంలో సోదాలు నిర్వహించారు. సదరు వ్యక్తి నుంచి సూర్యాపేట డిఎస్పి, టౌన్ సీఐ లు డబ్బులు పెద్ద మొత్తంలో డిమాండ్ చేసినట్లు ఏసీబీ పి ఆర్వో విలేకరులకు తెలిపారు. 25 లక్షల రూపాయలు వారుడిమాండ్ చేయగా సదరు వ్యక్తి 16 లక్షలు ఇస్తానని ఒప్పుకొని ఇవ్వడం ఇష్టం లేక ఏసీబీ ని ఆశ్రయించినట్లు తెలిపారు. ఈ క్రమంలోనే సోదాలు నిర్వహించి విచారణ జరిపినట్లు ఏసీబీ పిఆర్వో తెలిపారు. రెండున్నర గంటల పాటు విచారణ చేశారు. డి.ఎస్.పి పార్థసారథి, పట్టణ సీఐ వీర రాఘవులు విచారించి కస్టడీలోకి తీసుకున్నట్లు ఏసీబీ పి ఆర్ ఓ తెలిపారు.

ఫిర్యాదు దారుడు వివరాలను గోప్యంగా ఉంచామన్నారు. ఎవరైనా లంచం అడిగితే ఏసీబీ టోల్ ఫ్రీ నెంబర్ 1064 సంప్రదించాలని తెలిపారు. వాట్సప్, ఫేస్బుక్, ట్విట్టర్ ద్వారా కూడా సంప్రదించవచ్చు అన్నారు. వివరాలను గోప్యంగా ఉంచుతామని పిఆర్ఓ తెలిపారు.

# ఉగ్రవాదం దేశానికి ప్రమాదకరం

(మొదటి పేజీ తరువాయి..)

పట్టణంలో జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు దివంగత పశ్య కన్నమ్మ సంతాపసభలో ఆయన మాట్లాడుతూ దేశంలో ఉగ్రవాదుల చర్యలు అణిచి వేయడంలో కేంద్ర ప్రభుత్వం, నిఘా సంస్థలు వైఫల్యం చెందాయని అన్నారు. పర్యాటకులపై కాశ్మీర్‌లో జరిగిన ఉగ్రదాడి మరోసారి నిఘా వైఫల్యాన్ని తెలియజేసిందన్నారు. బిజెపిపార్టీ మత విధానాలతో ఉగ్రవాదుల చర్యలను ముడిపెట్టి లబ్ది పొందాలనుకోవడం సరైన విధానం కాదన్నారు. దేశంలో ప్రతి ఒక వ్రరు ఉగ్రవాదాన్ని అణిచివేయాలని ముక్తకంఠంతో కోరుతున్నారని బిజెపి మాత్రం ఎన్నికల సమయంలో ఉగ్రదాడిలో చనిపోయిన వారి చిత్రపటాలతో ప్రచారంలో వాడుకొని నీచ రాజకీయాలు చేస్తుందని అన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ దేశంలో నిజాయితీగారాజకీయం చేసే సిద్ధాంతం కలిగిన పార్టీ కమ్యూనిస్ట్ పార్టీ అన్నారు. ఏ పార్టీ అయినా అధికారంలోకి రావడానికి కమ్యూనిస్టులు మద్దతు పొందుతున్న విషయం అందరికీ తెలు సనా న్నరు. ప్రజా ఉద్యమాల్లో ముందున్న కమ్యూనిస్టులు ఎన్నికల్లో డబ్బులు పంచడంలో వెనుకబడ్డారని ప్రస్తుత రాజకీయాలను డబ్బులు శాసిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపిలాంటి పార్టీలు ప్రజలను విభజించి పాలిస్తూ ఎమోషనల్ రాజకీయాలకు తెరలేపారన్నారు. ప్రెస్‌అకాడమి చైర్మన్ కె.శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రజలకు దేశ ప్రయోజనాలకు ఏం కావాలో కమూ్యనిస్టులు గ్రహించి అందించడంలో వెనుకబడ్డారని అన్నారు. అవకాశవాద రాజకీయాలు రాజ్యమేలుతున్న నేటి తరుణంలో కమ్యూనిస్టులు ఐక్యంగా బలపడి నూతన రాజకీయ విలువలకు దారి చూపాలన్నారు. ఇండియా, పాకిస్తాన్ రెండు దేశాలు అణ్వాయుధాలు కలిగి ఉన్నా యని ఈ రెండు దేశాల మధ్య యుద్ధం జరిగితే సామాన్యుల ప్రాణాలకు రక్షణ లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు దేశాలమధ్య సయోధ్య, కాశ్మీ ర్ సమస్య పరిష్కారం దిశగా అడుగులు వేయాల్సిన అవసరం ఉందని అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన పార్టీ సీపిఐ అని, నిజమైనదేశభక్తి కమ్యూనిస్టులకు ఉంటే ఈరోజు బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్‌లు దేశభక్తి పేరిట సోషల్ మీడియాల్లో ప్రచారం చేసుకోవడం అవకాశవాద రాజకీయానికి అద్దం పడుతుందన్నారు. ఈ సమావేశంలో సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు పశ్య పద్మ,అక్కినేని వనజ,భాగం హేమంతరావు,రజిని,గన్నా చంద్రశేఖర్,దొడ్డా నారాయణరావు, ప్రసాద్,ఉస్తేల సృజన,విజయలక్ష్మి, గంగాభవాని, ఎల్లావుల రాములు,గుండు వెంకటేశ్వర్లు,ప్రేమ్ పావని,అమీనా, సదాలక్ష్మి,జ్యోతి,మామిడి వెంకటేశ్వర్లు, ప్రజానాట్యమండలి కళాకారుడు గోపనబోయిన వెంకటేశ్వర్లు, ధనుంజయనాయుడు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలి

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయం లోని సమావేశ మందిరం లో జరిగిన ప్రజావాణి లో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పాల్గొని ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వెబ్ పోర్టల్ నందు శాఖల వారీగా డిపార్ట్మెంట్ ప్రొఫైల్, జిల్లా స్థాయి నుండి క్షేత్ర స్థాయి వరకు సిబ్బంది వివరాలు, జాబ్ చార్ట్,వార్షిక నివేదిక,శాఖ ల వారీగా అమలు చేసిన పథకాల లబ్ధిదారులు వివరాలు అప్డేట్ చేయాలని తెలిపారు.ప్రతి శాఖ కార్యాలయంలో ఒక్క అధికారిని నోడల్ అధికారిగా నియమించి శాఖ పరంగా చేయు స్కీమ్స్, ప్రోగ్రామ్స్, అలాగే సమస్య లు ఏమైనా ఉన్న తమకి తెలియజేయాలని అన్నారు.ఎంపిడిఓలు, ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులు, పంచాయతీ కార్యదర్సులతో సమన్వయం చేసుకుంటూవేసవి లో త్రాగునీటి సమస్య లేకుండా ప్రతి ఇంటికి త్రాగునీరు సరఫరా చేయాలనీ జిల్లాలో త్రాగునీటి సమస్య లేకుండా చూడాలని తెలిపారు.జిల్లా అధికారులు చేయు పర్యటనలకి సబందించిన వివరాలను తప్పకుండా ప్రతి అధికారి టూర్ డైరీ ను కలెక్టరేట్ అధికారులకి సమర్పించాలని, సూచించారు.ప్రభుత్వ స్థలాలు కబ్జా కాకుండా కాపుడుకోవాలని తెలిపారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలపై నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, మండలాల ప్రత్యేక అధికారులు సమన్వయం చేసుకుంటూ త్వరగా పూర్తి చేసేలా ప్రణాళికలు తయారు చేసుకోవాలని తెలిపారు.ఈ నెల 25 లోపు సంక్షేమ అధికారులు రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తులని పరిశీలించి, బ్యాంకు క్లియరెన్స్ ఇప్పించి లబ్దిదారులని ఎంపిక చేయాలని తదుపరి జూన్ 2 వ తారీఖున ఎంపికైన లబ్ధిదారులకి ఉత్తర్వులు ఇవ్వటం జరుగుతుందని తెలిపారు.అధికారులు తమ శాఖలో పాలన కి సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే నా దృష్టికి తీసుకవస్తే అందరం కలిసి పరిష్కరించుకుందాం అని తెలిపారు.ధాన్యం కొనుగోలు త్వరగా పూర్తి చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు ప్రజావాణిలో భూ సమస్యలకి సంబంధించి 21దరఖాస్తులు,వివిధ ఎంపిడిఓ లకి 18 దరఖాస్తులు,మున్సిపల్ కమిషనర్లకి 8,పంచాయతీ రాజ్ శాఖ కి (డి పి ఓ )4,మిగిలిన 15 వివిధ శాఖలకి సంబంధించి వచ్చాయని మొత్తం 66 దరఖాస్తులు వచ్చాయని అర్జీలను పరిష్కరించాటానికి సంబంధిత అధికారులకు పం పటం జరిగిందని తెలిపారు.ఈ సమావేశం లో డి ఆర్ డి ఎ పిడి వివి అప్పారావు, డిపి ఓ యాదయ్య, డి డబ్ల్యూ ఓ నరసింహారావు,సీపీ ఓ కిషన్, డి ఈ ఓ అశోక్, డి యమ్ హెచ్ ఓ కోటాచలం, డి ఎ ఓ శ్రీధర్ రెడ్డి,వెల్ఫేర్ అధికారులు శంకర్, దయానంద రాణి, జగదీశ్ రెడ్డి, శ్రీనివాస్ నాయక్, సుపారిటిడెంట్లు సాయిగౌడ్,శ్రీనివాస రాజ్, శ్రీలత రెడ్డి అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ముందస్తు అరెస్టులు



*నార్కట్‌పల్లి ప్రభాతవార్త మే 12*

హైద్రాబాదులో నిర్వమిస్తున్న మిస్ వర్ల్డ్ పోటీలను నిరసిస్తూ బిఆర్ఎస్ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పిలుపు మేరకు హేద్రాబాదు బయలుదేరతారన్న సమాచారంతో స్థానిక బిఆర్ఎస్ నాయకులు నార్కట్‌పల్లి పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు.ప్రశ్నించే గొంతుకులను నిలువరిస్తున్నారంటూ నాయకులు నినాదాలు చేశారు.అరెస్టైన వారిలో

నార్కట్ పల్లి బిఆర్ఎస్ మండల యువజన అధ్యక్షుడు పుల్లెంల వెంకట్ గౌడ్, జడల అజయ్ యాదవ్ ,రాగిరి శివ శంకర్ గౌడ్ , గోపి ముదిరాజ్ తదితరులు ఉన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ



*నార్కట్‌పల్లి ప్రభాతవార్త మే 2*

మండలంలోని తొండల్ వాయి గ్రామానికి చెందిన సీఎం సహాయ నిధి లబ్దిదారులు రాపోలు సుగుణమ్మ (రాములు),నక్క అయోధ్య లకు ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూరైన చెక్కులను సోమవారం తాజా మాజీ సర్పంచ్ బింగి కొండయ్య,బింగి మహేష్ ,బెల్లి స్టాలిన్ ,చింత సునీల్ ,చింత విజయ్, చింత సైదుల్ (పౌల్ ) తదితరులు అందజేశారు.అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ముఖ్యమంత్రి సహాయనిధి పెన్నిధి అని దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో స్థానిక నాయకులు,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## సుదాకర్ రెడ్డినిపరామర్శించిన చిరుమర్తి



*నార్కట్‌పల్లి ప్రభాతవార్త మే 12*

ఇటీవలి రోడ్డు ప్రమాదంలో మామిడి సుధాకర్ రెడ్డి గాయపడ్డారు.విషయం తెలియగానే మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, చెరువుగట్టు మాజీ డైరెక్టర్ మేక వెంకట్ రెడ్డి , గ్రామశాఖ అధ్యక్షుడు బైరోజు నరసింహ చారి తదితర నాయకులతో కలిసి ఆయన నివాసానికి వెళ్ళి పరామర్శించారు.వారి వెంట స్థానిక నాయకులు కొమ్మనబోయిన పరమేష్ యాదవ్ ,ఎండి జానీ తదితరులున్నారు.

## ఘనంగా మాస కళ్యాణోత్సవం

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త మే 12*



పౌర్ణమి సందర్భంగా ప్రసిద్ధ శైవ క్షేత్రం చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవాలయంలో స్వామి వారి మాస కళ్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు.స్వామి వారి మహామండపంలో స్వామి అమ్మవార్ల విగ్రహాలను వధూవరులగా అలంకరించి కళ్యాణ ఘట్టాలను వివరిస్తూ ఆలయ అర్చకులు కళ్యాణ క్రతువును శాస్త్రోక్తంగా నిర్వహించారు.సమస్త శుభకార్యాలకు స్వామి వారి కళ్యాణ వీక్షణం ఎంతో ఫలప్రదమని అర్చకులు తెలిపారు.

## గ్రామదేవతల గుళ్ళకు విరాళాలు ఇచ్చిన దాతలు



*నార్కట్‌పల్లి ప్రభాతవార్త మే 12*

నార్కట్పల్లిలో పునర్నిర్మాణము జరుగుతున్న నాలుగు గ్రామ దేవతల గుళ్లకు తమ వంతు విరాళంగా కీ.శే. మాశెట్టి రాజు జ్ఞాపకార్థము ఆయన తల్లి మా శెట్టి వెంకటమ్మ,అక్క జ్యోతి ఒక లక్ష రూపాయలు,ఉడిపి హోటల్ యజమాని మనిగాడి సుభాష్ 30 బస్తాల సిమెంటు ,5,000 రూపాయలు, లుంబిని హోటల్ యజమాని గవ్వలపల్లి నాగరాజు 5,000 రూపాయలు కామినేని మెడికల్ షాప్ యజమాని తాడూరి ఉపేందర్ రెడ్డి 5,000 రూపాయలు విరాళంగా నల్లగొండ జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు సల్ల వాసుదేవ్ దంపతులు ఆలయ నిర్మాణ కమిటి సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఐతరాజు యాదయ్య, రాధారపు భిక్షపతి, సట్టు సత్తయ్య, పుల్లెంల అచ్చాలు, సామ కొండల్ రెడ్డి, ఇడుకుల్ల బిక్షమయ్య, మిరియాల రాములు, ఖమ్మంపాటి రాములు తదితరులు పాల్గొన్నారు.

## అరుదైన ఫెలోషిప్ దక్కించుకున్న ఎంజియు ఉపకులపతి



*నార్కట్‌పల్లి ప్రభాతవార్త మే 12*

అకాడమీ ఫర్ సైన్స్ టెక్నాలజీ అండ్ కమ్యూనికేషన్ (ఏఎస్‌టిసి) హైదరాబాద్ చాప్టర్ గౌరవ ఫెలోగా ఎంజియూ ఉపకులపతి ఆచార్య కాజా అల్తాఫ్ హుస్సేన్ ఎంపికయ్యారు.శాస్త్ర సాంకేతిక రంగ అభివృద్ధికి తన పరిశోధనలతో విశేషమైన కృషికి గుర్తింపుగా ఐఐసిటి హైదరాబాద్ వేదికగా 11/5/2025 న జరిగిన అకాడమీ ఫర్ సైన్స్ టెక్నాలజీ అండ్ కమ్యూనికేషన్స్ సమావేశంలో నియామక పత్రాన్ని అందుకున్నారు. తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, ముఖ్యఅతిథిగా హాజరై శాస్త్రవేత్తలను ఉద్దేశించి ప్రసంగించారు.అనంతరం డా నాగేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా ఉపకులపతి ఆచార్య కాజా అల్తాఫ్ హుస్సేన్ తన నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంజియుకు దక్కిన గౌరవంగా భావిస్తూ మా అధ్యాపకులకు సైతం ఉత్తమమైన పరిశోధనలకు స్ఫూర్తిగా నిలుస్తుంది అన్నారు. ఈ సందర్భంగా అధికారులు అధ్యాపకులు ఉపకుల పతికి శుభాకాంక్షలు తెలిపారు.

## మహాఅన్నప్రసాదం పంపిణీ



*నార్కట్‌పల్లి ప్రభాతవార్త మే 12*

మండల కేంద్రంలోని శ్రీశ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో సోమవారం పౌర్ణమి తిథిని పురస్కరించుకుని స్వామి వారికి విశేష అభిషేకములు ప్రత్యేక అలంకారములు నిర్వహించిన అనంతరం దాతలు అద్దంకి కృష్ణమాచారి సంధ్యారాణి దంపతుల సహకారంతో మహాఅన్నప్రసాద వినియోగం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి దాతల తమ దాతృత్వంతో సహకరించాలని కోరారు.కార్యక్రమంలో ఆర్చకులు ఉత్తరపల్లి అనంతాచార్యులు,ఆలయ కమిటి సభ్యులు ,గడగోజు సత్యనారాయణ,చొల్లేటి ఓం ప్రకాశ్, శివాని, దాతలు, ధర్మకర్తలు, గ్రామస్థులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## సీఐ కొండలరావు సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

*ఆలేరు, మే 12 ప్రభాత వార్త*



ఆలేరు నూతన సీఐ గా బాధ్యతలు చేపట్టిన కొండలరావును కాంగ్రెస్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ ముదిగొండ శ్రీకాంత్ అధ్యర్యంలో ఘనం గా సన్మానించారు ఈ కార్యక్ర ‘మంలో ఓ బి సి పట్టణ అధ్యక్షులు పొరల్ల.సతీష్, ఐ ఎన్ టీ యూ సీ జిల్లా ప్రధానకార్యదర్శి ఆలేటి అనిల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మన్నె సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

*మిర్యాలగూడ, మే 12 ప్రభాతవార్త*



రోడ్డు ప్రమాదంలో వృద్ధుడు మృతి చెందిన సంఘటన మిర్యాలగూడ మండలం తుంగపాడ్ గ్రామంలో సోమవారం చోటు చేసుకున్నట్లు మిర్యాలగూడ గ్రామీణ ఎస్ఐ లక్ష్మయ్య తెలిపారు. త్రిపురారం మండలం కంపాలపల్లిగ్రామానికి చెందిన నాగెల్లి రాములు (80) చెన్నాయిపాలెం గ్రామంలోని తన మనవరాలు ఇంటికి వెళ్తుండగా హాలియావైపు నుండి మిర్యాలగూడ వైపు వస్తున్న లారీ తుంగపాడ్ వద్ద రోడ్డు దాటుతుండగా ఢీకొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. దీంతో చికిత్స నిమిత్తం మిర్యాలగూడ ఏరియా అసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుని కుమారుడు నాగెల్లి శ్రీను ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## చికిత్స పొందుతున్న మహిళ మృతి

*చౌటుప్పల్, మే 12 ప్రభాతవార్త*

చౌటుప్పల్ మండలం జైకేసారం గ్రామ పరిధిలో గత రెండు రోజులు క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి హైద్రాబాద్‌లో చికిత్స పొందుతున్న పెద్దగోని అంజమ్మ(50) చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. వలిగొండ మండలం లింగరాజుపల్లి గ్రామానికి చెందిన పెద్దగోని శేఖర్ తన తల్లి అయిన మృతురాలిని మోటార్ సైకిల్‌పై తంగడపల్లికి వస్తున్న క్రమంలో రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. 108లో చికిత్స నిమిత్తం చౌటుప్పల్‌లోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం హైద్రబాద్‌కు తరలించి వైద్యం అందించినా ఫలితం లేకుండా పోయింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు జరుపుతున్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు

*చౌటుప్పల్, మే 12 ప్రభాతవార్త*

చౌటుప్పల్ మండలం జైకేసారం గ్రామ పరిధిలో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో కరంటోతు విజయ్‌కుమార్(20) తీవ్రంగా గాయపడినట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. వలిగొండకు మోటార్ సైకిల్‌పై వెళ్లి తిరిగి వస్తున్న సమయంలో గ్రామ శివారులోకి రాగానే చౌటుప్పల్ నుంచి వలిగొండ వైపు వెళ్తున్న ట్రాక్టర్ ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో గాయాలకు గురైన విజయ్‌కుమార్‌ను చికిత్స నిమిత్తం హైద్రాబాద్ ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

## విద్యుత్తు మోటార్లను భద్రపరచుకోవాలి

*నడిగూడెం, మే 12, ప్రభాతవార్త:*

వేసవికాలం కావడంతో దొంగతనాలు ఎక్కువగా జరిగే అవకాశం ఉన్నందున వ్యవసాయ భూములలో ఏర్పాటుచేసిన విద్యుత్తు మోటార్లను, పరికరాలను భద్రపరుచుకోవాలని ఎస్సై అజయ్ కుమార్ అన్నారు. వ్యవసాయ విద్యుత్ యంత్ర పరికరాలను తెచ్చుకొని గృహాల్లో ఉంచుకోవాలన్నారు. జిల్లాలో పోలీస్ యాక్ట్ 25 సెక్షన్ అమల్లో ఉందన్నారు. సభలు సమావేశాలు నిర్వహించేవారు పోలీస్ శాఖ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. డీజే లు నిషేధించినట్లు తెలిపారు. పోలీస్ యాక్ట్ ఉల్లంఘిస్తే కేసులు నమోదు చేయనున్నట్లు ఎస్సై తెలిపారు.

# మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**కోదాడ, మే 12, ప్రభాతవార్త:**

కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఎన్ఎంఆర్ పిక్స్డ్ తదితర పద్ధతిలో పనిచేస్తున్న మున్సిపాలిటీ సిబ్బంది అందరిని పర్మినెంట్ చేసి కనీస వేతనాన్ని 26 వేల రూపాయలు అమలు చేయాలని సిఐటియు జిల్లా కోశాధికారి కోటగిరి వెంకట్ నారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక మున్సిపాలిటీలో పనిచేస్తున్న ఎన్ఎంఆర్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్ రమాదేవి కి సోమవారం సమస్యల తో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, పారిశుద్ధ్య కార్మికులందరికీ కనీస వేతనాలు అమలు చేయాలని, శాశ్వతమైన పనులకు శాశ్వతమైన కార్మికులను నియమించాలని భారత రాజ్యాంగం దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు మరియు రాష్ట్ర హైకోర్టు చెబుతున్నప్పటికీ ఏ ఒక్కటీ అమలుకు నోచుకోవటం లేదని, ఇట్టి విషయంలో



ప్రభుత్వం నిరక్ష్యం వహిస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కొన్ని మున్సిపాలిటీలో 8 గంటల పని దినాలను అమలు చేయకుండా కార్మికులతో 12 గంటలపాటు పనిచేయిస్తున్నారని ఇది సరైన కాదని పనిభారాన్ని తగ్గించాలని 8 గంటల పని దినాలను అమలు చేయాలని, మున్సిపల్ కార్మికులు మరణిస్తే దహన ఖర్చులు నిమిత్తం 30 వేల రూపాయలు ఇవ్వాలని వయసు పైబడి అనారోగ్యానికి గురై చనిపోయిన కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు అవకాశం కల్పించాలని ,మున్సిపల్ కార్మికులందరికీ డబల్ బెడ్ రూమ్ ఇందిరమ్మ ఇల్లు ఇళ్ల స్థలాలు కేటాయించి పెరుగుతున్న పట్టణ విస్తరణకు అనుగుణంగా కొత్త సిబ్బందిని నియమించాల న్నారు. మున్సిపాలిటీలో పెండింగ్లో ఉన్న వేతనాలను చెల్లించాలన్నారు. తమ డిమాండ్సు్న పరిష్కరిస్తున్నట్లయితే మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కార్యదర్శి మిట్ట గనుపుల ముత్యాలు యూనియన్ అధ్యక్షులు నాగేశ్వరరావు నాగమణి ధనమ్మ గోపి రామారావు లక్ష్మణ్ హరిప్రసాద్ వెంకటేశ్వర్లు లింగమ్మ బాబురావు సురేష్ సైదులు తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

**కోదాడ, మే 12, ప్రభాతవార్త:**

మే 20న జరిగే సార్వత్రిక గ్రామీణ భారత్ బంద్ ను జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం సూర్యాపేట జిల్లా కార్యదర్శి దండా వెంకట్ రెడ్డి రైతులకు పిలుపునిచ్చారు. సోమవారం మండల పరిధిలోనీ దొరకుంట గ్రామంలో జరిగిన రైతు సంఘం గ్రామీణ సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడారు. కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం రైతు కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను అమలు చేస్తుందన్నారు. దేశంలో రైతు వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చి ఆ చట్టాలను రద్దు చేయాలని 13 నెలల పాటు ఢిల్లీ సరిహద్దుల్లో దేశవ్యాప్తంగా ఉన్న రైతులందరూ పోరాటాలు నిర్వహించారని, ఈ పోరాట



ఫలితంగా కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి రైతు వ్యతిరేక చట్టాలను వెనక్కి తీసుకున్నారన్నారు. కార్మిక వర్గం దశాబ్దాలుగా పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలు రద్దుచేసి కార్మికులకు ఉరితాళ్ల వంటి నాలుగు లేబర్ కోడ్లను తీసుకొచ్చి అమలు చేయుటకు పూనుకుందని వారన్నారు. వ్యవసాయ కార్మికులకు ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరణ చేయాలని, కూలీలకు రోజుకి కనీసం 600 రూపాయలు ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, ఈనెల 20న జరిగే సావిత్రిక సమ్మెలో రైతులు, వ్యవసాయ కార్మికులు ,కూలీలు వివిధ రంగాల కార్మికులు అందరి మద్దతుతో పెద్ద ఎత్తున సార్వత్రిక సమ్మె నిర్వహిస్తామని ఈ సమ్మెలో అన్ని రంగాల కార్మికులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కౌల్దార్ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు షేక్ సైదా, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, దేవరం వెంకటరెడ్డి, మిట్టగణు పుల ముత్యాలు, అలస గాని బ్రహ్మయ్య, వేమ నారాయణ జొన్నలగడ్డ వెంకటయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# వేసవి శిక్షణ శిబిరంలో ప్రథమ చికిత్స కిట్టుల పంపిణీ

**.కోదాడ, మే 12, ప్రభాతవార్త:**

జనవిజ్ఞాన వేదిక, తెలంగాణ రైజింగ్ పాఠశాల విద్యాశాఖ సారథ్యంలో స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించబడుతున్న వేసవి శిక్షణ శిబిరాలను డాక్టర్ అభిరామ్ సందర్శించి, ఆరోగ్యం వైద్యం పై సూచనలు, సలహాలు అందించారు. సి పి ఆర్ పరికరం ఉపయోగించే పద్ధతిని, ఆగిపోయిన శ్వాసని పునరుద్ధరించే విధానం, అత్యవసర ప్రాణాపాయ ప్రమాద పరిస్థితులలో గుండెకు సంబంధించిన శ్వాస నడిపే విధానం విద్యార్థులకు స్వయంగా శిక్షణ ఇవ్వడం జరిగింది. విద్యార్థులు వేసవికాలంలో



మధ్యాహ్నం పూట బయట తిరగకూడదు ,ఎండలు వేడి వలన వడదెబ్బ తగిలే ప్రమాదం ఉన్నదని, చల్లటి ప్రదేశంలో ఉండాలి,మంచినీరు, మజ్జిగ తీసుకోవాలని, పలుచని దుస్తులు ధరించాలని, వడదెబ్బ తగిలిన సంకేతాలు కనిపించిన వెంటనే ప్రాథమిక చికిత్స కోసం హాస్పిటల్ కి వెళ్ళాలని సూచించారు. ప్రథమ చికిత్స కు సంబంధించిన విషయాలు తెలియజేసి, విద్యార్థులకు ఉచితంగా ప్రథమ చికిత్స కిట్టును పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కోదాడ మండల విద్యాధికారి, పాఠశాల గెజిటెడ్ హెచ్ఎం ఎండి .సలీం షరీఫ్, జన విజ్ఞాన సమ్మర్ క్యాంప్ వేదిక కోఆర్డినేటర్ ఎస్ కె .జాఫర్, ఉపాధ్యాయులు చందా శ్రీనివాసరావు, బడుగుల సైదులు, ఎస్.కె కాజా మియా, కె. రామకృష్ణ ,విశ్రాంత ఉపాధ్యాయులు పుప్పాల కృష్ణమూర్తి , విద్యార్థులు పాల్గొన్నారు.

## లిఫ్ట్ ట్రాన్స్ఫార్మర్ కాపర్ వైర్ చోరీ

**మునగాల మే 12 ప్రభాతవార్త**

మునగాల గ్రామంలోని ఎన్ఎస్పి కాల్వ ఎల్ 33 మొదటి స్టేజి లిఫ్ట్ ట్రాన్స్ఫార్మర్స్ లోని కాపర్ వైర్ ను గుర్తు తెలియని వ్యక్తులు రాత్రి ట్రాన్స్ఫార్మర్లని పగలగొట్టి కాపర్ వైర్లు, ఆయిల్ ని దొంగిలించుకుని పోయినారని పంపు ఆపరేటర్ గడ్డం వెంకన్న స్థానిక స్టేషన్లో ఫిర్యాదు చేశారు. రైతులు వ్యవసాయ భూములకు నీరు అందించే లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ లో ఇలాంటి చోరీ జరగటం పట్ల పలు రైతులు ఆవేదన గురవుతున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు.

## బరాకత్ గూడెంలో తిరుపతమ్మ గోపయ్య కళ్యాణం

**మునగాల మే 12 ప్రభాతవార్త**

మండల పరిధిలోని బరాకత్ గూడెం తిరుపతమ్మ దేవాలయంలో తిరుపతమ్మ గోపయ్య కళ్యాణాన్ని ఆలయ అర్చకులు కందాల శ్రీనివాస్ చార్యులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. గత మూడు రోజులుగా గ్రామంలో జాతర వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తొలుత ప్రభ బండ్లతో గ్రామంలో సందడి వాతావరణం మధ్య వేడుకలు నిర్వహించారు. గ్రామస్తులు ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. కళ్యాణ మహోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కళ్యాణాన్ని తిలకించడం జరిగింది. అనంతరం తీర్థ ప్రసాదాల అందించారు.ప్రతి సంవత్సరం వార్షికోత్సవంలో జాతర నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## కోదాడ



## దరఖాస్తుల గడువు పెంపు

**నడిగూడెం, మే 12, ప్రభాతవార్త:**

బీసీ గురుకుల కాలేజీల్లో 202526 విద్యా సంవత్సరానికి గాను ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో చేరేందుకుగాను దరఖాస్తు చేసుకునేందుకు గడువును ఈ నెల 17 వరకు పొడిగించారు. ఈ మేరకు సంబంధిత సంక్షేమ శాఖ అధికారులు ఆదేశాలు జారీ చేశారు. పదవ తరగతిలో వచ్చిన మార్పులు ఆధారంగా సీట్లు కేటాయిస్తారు. బీసీ గురుకుల వెబ్సైట్ ద్వారా ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవాలని ఆదేశాల్లో పేర్కొన్నారు. ఎంపీసీ, బైపిసి, ఎం ఇ సి, సీఈసీ, హెచ్ఈసి కోర్సులతోపాటు వృత్తివిద్య కోర్సులు కూడా నిర్వహిస్తున్నందున దరఖాస్తులు చేసుకోవాలని కోరారు.

## గ్రామ సభల్లో లబ్దిదారులను ఎంపిక చేయాలి

**నడిగూడెం, మే 12, ప్రభాతవార్త:**

గ్రామ సభలు నిర్వహించి ఇందిరమ్మ గృహాల లబ్ధిదారుల ఎంపిక చేపట్టాలని మండల సిపిఎం కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ అన్నారు. అధికార పార్టీ నాయకులు సొంతంగా జాబితాలను తయారు చేసి ఇందిరమ్మ గృహాలను కేటాయించడం సరైంది కాదన్నారు. జిల్లాలో ని పలుచోట్ల లబ్ధిదారుల ఎంపిక ఏకపక్షంగా జరుగుతుందన్నారు. లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా ఉండాలని అర్హులను ఎంపిక చేయాలన్నారు. సంవత్సరాల తరబడి ఎంతోమంది ఇందిరమ్మ గృహాల కోసం ఎదురుచూస్తున్నారని గత ప్రభుత్వము డబల్ బెడ్ రూమ్ గృహాలు ఇవ్వకపోవడంతో నష్టపోయారు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై ఆశలు పెట్టుకున్న అర్హులైన వారికి గ్రామ సభలు నిర్వహించి లబ్ధిదారుల ఎంపిక చేపట్టాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు.

## ఇంటర్ లో ప్రవేశానికి దరఖాస్తులు

**నడిగూడెం, మే 12, ప్రభాతవార్త:**

202526 విద్యా సంవత్సరంలో మోడల్ స్కూల్స్ లో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో చేరేందుకుగాను దరఖాస్తులను ఈ నెల 20 వరకు చేసుకునే అవకాశం సంబంధిత శాఖ ఉన్నత అధికారులు కల్పించారు. ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో 31 మోడల్ స్కూల్స్ ఉన్నాయి. ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ఎంపీసీ బైపిసి సిఇసి ఎంఈసి గ్రూపుల్లో చేరేందుకు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఒక్కొక్క గ్రూపులో 40 సీట్లు కేటాయించారు. ఆంగ్ల మాధ్యమంలో విద్యాబోధన జరుగుతుంది. ఈనెల 20 దరఖాస్తులకు తుది గడువు కాగా 26న దరఖాస్తులను పరిశీలించి ఎంపికైన విద్యార్థుల జాబితాలను పాఠశాలల్లో ప్రదర్శిస్తారు. ఈనెల 27 నుంచి 31 వరకు ఎంపికైన విద్యార్థుల సర్టిఫికెట్లను పరిశీలించి అడ్మిషన్ ఇస్తారు. జూన్ రెండవ తేదీ నుంచి తరగతులు ప్రారంభమవుతాయి. మోడల్ స్కూల్స్ లో చదువుకునే బాలికలకు హాస్టల్ సౌకర్యం కూడా ఉంది. 9, 10 తరగతుల బాలికలతో పాటు ఇంటర్మీడియట్ ట్ చదువుతున్న 100 మందికి హాస్టల్ లో ఉండే అవకాశం ఇచ్చారు. పాఠశాల కు మూడు కిలోమీటర్ల దూరం గ్రామాల నుండి వచ్చే బాలికలకు మాత్రమే హాస్టల్లో ఉండే సౌకర్యం కల్పించారు. దరఖాస్తులు తీసుకొని అడ్మిషన్స్ పొందాలని ప్రధాన ఆచార్యులు కోరుతున్నారు.

## ఘనంగా నర్సుల దినోత్సవం

**నడిగూడెం, మే 12, ప్రభాతవార్త:**



మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో అంతర్జాతీయ నర్సుల దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఫన్నీశ్వర్ సీనియర్ నర్స్ సునీతను సన్మానించారు. అనంతరం కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ మాట్లాడుతూ వైద్యుని తర్వాత వైద్య వృత్తిలో అత్యంత కీలకమైనది నర్స్ లుఅని అన్నారు. ప్రజలకు నర్సులు అందిస్తున్న సేవలు మరువలేనివి అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ విలువైన వైద్య సేవలు అందిస్తున్నారు అన్నారు.ఈ కార్యక్రమంలో నర్సింగ్ ఆఫీసర్లు ఎం విజయ, జి విజయ, కే భరత్ రెడ్డి, హరి, వసంత తదితరులు పాల్గొన్నారు.

# భారత ఆర్మీ ప్రతి అడుగులు విజయం సాధించాలి

రామన్నపేట, మే12 (ప్రభాతవార్త)

దేశం కోసం ప్రాణాలను లెక్కచేయకుండా పోరాటం చేస్తున్న భారత ఆర్మీకి ప్రతి అడుగులోనూ విజయం సాధించాలని బిజెపి మండల అధ్యక్షుడు బంద మధుకర్ రెడ్డి ఆకాంక్షి ఒచారు. భారత ఆర్మీ విజయాన్ని కోరుతూ పార్టీ బృందంతో కలిసి సోమవారం మండల కేంద్రంలోని ప్రసన్నాంజనేయ స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ తీసుకునే ప్రతి నిర్ణయంలో భగవంతుని ఆశీస్సులు ఉండాలని, ఇలాంటి విపత్కర పరిస్థితిలో భారత ఆర్మీకి ఎలాంటి నష్టం కలగకుండా కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ,నకిరేకల్ నియోజకవర్గ ఇన్చార్జి నగరికంటి మొగులయ్య , స్టేట్ కౌన్సిల్ మెంబర్ వనం అంజయ్య, కంభంపాటి శివరంజని, బట్టి రమేష్, షానగొండ మల్లికార్జున్, మద్దెలపూరి ఐలయ్య, జంగిలి ,సత్యనారాయణ, బెజ్జంకి




శివకుమార్, రేపాక లింగస్వామి, అక్కినపల్లి సైదులు ,గునబోయిన మధు ,దావునూరి అజయ్ ,స్వామి బొడ్డుపల్లి సైదులు, నోముల శ్రీను ,నరేష్ ,బోయపల్లి ప్రవీణ్ ,బాత్క నరేష్ ,పెండెం శీను ,నల్ల బోతు మధు తదితరులు పాల్గొన్నారు




## వేసవి శిక్షణ కేంద్రాన్ని సద్విని చేసుకోవాలి

బీబీనగర్, మే 12 (ప్రభాతవార్త):

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈనెల 15వ తేదీ నుండి 31 తేదీ వరకు 15 రోజులు విద్యార్థుల కోసం వేసవి శిక్షణ కేంద్రం ప్రారంభిస్తున్నట్లు ప్రధానోపాధ్యాయురాలు బి. ఇందిరా ప్రేమ జ్యోతి ఒక ప్రకటనలో తెలిపారు. 6 వ తరగతి నుండి 9వ తరగతి విద్యార్థులకు ఉదయం 8 గంటల నుండి 11 వరకు స్పోకెన్ ఇంగ్లీష్, లైఫ్ స్కిల్స్, ఇండోర్ గేమ్, డ్రాయింగ్ లాంటి పలు అంశాలతో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ శిబిరంలో ప్రభుత్వ ప్రవేట్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొనవచ్చునని తెలిపారు. పట్టణ కేంద్రంలోని విద్యార్థినీ విద్యార్థులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

# యుద్ధ వీరులకు శుభం కలగాలని సామూహిక యజ్ఞం

భువనగిరి రూరల్ మే 12 (ప్రభాతవార్త)

: భువనగిరి పట్టణంలోని వన ప్రస్థానంలో సోమవారం మాజీ డీఎస్పి నలిని ఆధ్వర్యంలో సోమవారం సూక్త సహిత సామూహిక యజ్ఞం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గూడూరు నారాయణరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..యజ్ఞం భారత్ పాక్ మధ్య జరుగుతున్న యుద్ధంలో అలుపు పెరగని పోరాటం చేస్తున్న వివిధ దళాలకు,యుద్ధానికి నాయకత్వం వహిస్తున్న మన దేశ ప్రధాని నరేంద్ర మోడీకి విజయ ప్రాప్తి కోరుతూ స్వరాజ్య సూక్త సాహిత్య సామూహిక యజ్ఞాన్ని ప్రారంభించామని తెలియజేశారు. దేశ ప్రధాని చెప్పినట్టు పిఒకె ని భారత్ కి అప్పగించాలని,ఉగ్రవాదులను అంతం చేయాలనే లక్ష్యంగా కఠిన నిర్ణయాలు తీసుకుంటున్న నరేంద్ర మోడీకి తమ వంతు సహకరించి ప్రతి ఒక్కరూ దేశ భవిష్యత్తు కోసం ఆలోచన చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు అశోక్ గౌడ్ , మాజీ జిల్లా అధ్యక్షులు



పాశం భాస్కర్ , జిల్లా నాయకులు గూడూరు సర్వోత్తమ్ రెడ్డి , జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా, దొనకొండ సత్యనారాయణ , కొంగరి లక్ష్మణ్ , జిల్లా కార్యదర్శి వైజయంతి, కొల్లోజు సతీష్, ఆశ్రమ నిర్వాహకులు రామారావు గారు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు వేసవి శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలి

ఆత్మకూరు(ఎం) మే 12 (ప్రభాతవార్త):

వేసవిలో సమయాన్ని వృథా చేసుకోకుండా శిక్షణ ద్వారా విద్యార్థులు భవిష్యత్‌లో రాణించవచ్చనే సంకల్పంతో ప్రభుత్వం వేసవి శిక్షణ తరగతులను నిర్వహిస్తుందని ఆత్మకూరు(ఎం) మండల విద్యాశాఖాధికారి కే.మహాదేవ రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ నెల 15 నుండి పదిహేను రోజుల పాటు నిర్వహించే వేసవి శిక్షణ తరగతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కే మహాదేవ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిబిరంలో ఇండోర్, అవుట్ డోర్ క్రీడలు, స్పోకెన్ ఇంగ్లీష్, చిత్ర లేఖనం తదితర విభాగాల్లో శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు. 6వ తరగతి నుండి 9వ తరగతి వరకు పూర్తి చేసుకున్న విద్యార్థులు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడిని సంప్రదించి వివరాలు నమోదు చేసుకోవాలని కోరారు.

# చిన్నతనంలోనే విశాల దృక్పథం

భువనగిరి, మే 12 (ప్రభాతవార్త)

ఇటీవల ఇండియా, పాకిస్తాన్ ల మధ్య యుద్ధం జరుగుతుండడంతో భారత సైన్యానికి తన వంతు కర్తవ్యం గా లక్ష రూపాయల విరాళాన్ని తన తల్లి (ప్రభుత్వ విప్ శాసనసభ్యులు బీర్ల ఐలయ్య సతీమణి) అనితతో కుమారుడు శివమణి వెళ్లి స్వయంగా జిల్లా కలెక్టర్ హనుమంతరావు కు అందజేశారు.సోమవారం కలెక్టరేట్ కు వచ్చి తాను కిడ్డి బ్యాగులో దాచుకున్న సొమ్మును మాత్రమే తనవంతు కర్తవ్యం గా సైనికులకు విరాళంగా జిల్లా కలెక్టర్ కు అందజేశారు.చిన్నతనంలోనే ఇంతటి ఔదార్యాన్ని కనబరిచిన శివమణి భవిష్యత్తులో మరింత ప్రయోజకుడు కావాలని, ఎన్నో సమాజ హితం కోరే కార్యక్రమాలు



చేపట్టాలని తాను మనస్పూర్తిగా ఆకాంక్షి స్తున్నట్టు కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా శివమణి తో శివమణి మాతృమూర్తి అయిన ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సతీమణిని కలెక్టర్ శాలువాతో ఘనంగా సన్మానించారు.

# అధికారుల బ్యాంకు బాట

.జిల్లా కలెక్టర్ ఎం. హనుమంతరావు.

భువనగిరి, మే 12 (ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం యువతకు ఉపాధి కల్పించాలనే గొప్ప సంకల్ప బలంతో రాజీవ్ యువ వికాసానికి శ్రీకారం చుట్టిందని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. సోమవారం ఆయన వివిధ శాఖల అధికారులతో రాజీవ్ యువ వికాస్ అమలుపై ప్రత్యక్ష సమీక్ష సమావేశం నిర్వహించారు. సంబంధిత మండల ప్రత్యేక అధికారులతో సమీక్షి ంచి రాజీవ్ యువ వికాస లక్ష్యాలను సాధించాలన్నారు.అంతేకాకుండా ఎల్‌డీఎం కె. శివరామకృష్ణ తో కలిసి భువనగిరి ఎస్‌బీఐ స్టేషన్ రోడ్ బ్రాంచ్‌ను ఆకస్మికంగా సందర్శించారు.రాజీవ్ యువ వికాసం పథకానికి సంబంధించిన దరఖాస్తులపై బ్యాంకర్ల ధృవీకరణ పురోగతిని పరిశీలించారు. బ్రాంచ్ మేనేజర్ అశోక్ సాయిని ధృవీకరణ ప్రక్రియను అత్యవసర ప్రాతిపదికన త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. అలాగే, ఎస్‌బీఐ ప్రాంతీయ కార్యాలయానికి కూడా అన్ని శాఖలకు అవసరమైన సహకారం అందించాలని సూచించారు. ఈ సమావేశంలో అధికారులు, బ్యాంక్ శాఖలను సందర్శించి, దరఖాస్తుదారుల క్రెడిట్ నివేదికలను ధృవీకరించడంలో బ్యాంకులకు అవసరమైన సిబ్బందిని ఇవ్వాలని ఆదేశించారు.అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందుకు సాగి పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని కోరారు.

# ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాలల మేనేజ్‌మెంట్ సమ్మె విరమణ

భువనగిరి రూరల్ మే 12 (ప్రభాతవార్త)

:తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాలల మేనేజ్‌మెంట్ అసోసియేషన్ (గిశిదిశిలీశి) గత 40 రోజులుగా చేపట్టిన పరీక్షల బహిష్కరణ సమ్మెను సోమవారం విరమించినట్లు ఉమ్మడి నల్గొండ జిల్లా ఫైనాన్స్ సెక్రటరీ, శ్రీ సాయి కృప డిగ్రీ, పీజీ కళాశాల చైర్మన్ దరిపెల్లి ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాలకిష్టా రెడ్డి డిగ్రీ కళాశాల యాజమాన్యాల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి విద్యాసంస్థల సమస్యలను వివరించగా సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి డిగ్రీ కళాశాల ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను వెంటనే విడుదల చేస్తామని హామీ ఇవ్వడంతో..ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాలకిష్టా రెడ్డి అన్ని యూనివర్సిటీల రాష్ట్ర కమిటీలతో మాట్లాడి కళాశాలల యాజమాన్యాలకు హామీ ఇవ్వడంతో సమ్మెను విరమించినట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా విశ్వవిద్యాలయాల పరిధిలో పరీక్షలు




ప్రారంభిస్తామని తెలియజేశారు.ప్రభుత్వంతో జరిగిన చర్చలు సఫలమయ్యాయని, విద్యార్థుల పట్ల బాధ్యతతో సమ్మెను విరమించాలని, భవన యజమానులు, అధ్యాపకులు సహృదయంతో కళాశాలల యాజమాన్యాలకి సహకరించాలని ఉన్నత విద్యా మండలి చైర్మన్, ప్రొఫెసర్ బాలకిష్టా రెడ్డి కోరారు.గత ఆరు నెలలుగా డిగ్రీ కళాశాలల ఫీజు రియంబర్స్మెంట్ విషయంలో అలుపెరుగని కృషితో నిరంతరం ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతూ ఫీజు రియంబర్స్మెంట్ నిధులు విడుదల చేయించుటలో సఫలీకృతులు అవుతున్న ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాలకిష్టా రెడ్డికి తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ కళాశాలల యాజమాన్యాల సంఘం ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసింది.

## సన్న బియ్యం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

బీబీనగర్, మే 12 (ప్రభాతవార్త):

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజిలెన్స్ ఇన్ఫోర్స్మెంట్ డిఎస్పి నర్సింగ్ యాదవ్ అన్నారు. మండలంలోని కొండమడుగు, రహీమ్ ఖాన్ గూడెం, రాఘవాపురం, రుద్రవెల్లి, వెంకిర్యాల, పడమటి సోమవారం గ్రామాల్లో హైదరాబాద్ విజిలెన్స్ డిఎస్పి నర్సింగ్ యాదవ్ ఆధ్వర్యంలో చౌకధర దుకాణాలను సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రేషన్ కార్డు లబ్ధిదారులతో మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. డీలర్లు సకాలంలో బియ్యం అందజేస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో డిటి నరసింహారావు, ఎస్ఐ స్వామి దాస్, సిబ్బంది శ్రీనివాస్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## కె.హెచ్.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ కిట్ అందజేత

ఆత్మకూరు(ఎం) మే 12 (ప్రభాతవార్త):

మండల కేంద్రంలోని నేతాజీ యువజన మండలి క్రీడాకారులకు కె.హెచ్.ఆర్ ఫౌండేషన్ అధినేత, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో క్రీడాకారులకు క్రికెట్ కిట్ ను సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో నేతాజీ యువజన మండలి అధ్యక్షులు ప్రతికంఠం శాంతన్ రాజ్, ప్రధాన కార్యదర్శి ఎలిమినేటి వంశీకృష్ణ, యువజన మండలి



సభ్యులు యాస మహేందర్ రెడ్డి, గుండెగాని కిరణ్ గౌడ్, గడ్డం సతీష్ గౌడ్, యాస సుభాష్ రెడ్డి, సూర్య, గుండెగాని వినయ్, లక్ష్మణ్, అభినయ్, భరత్, రాజు, సాయి, బండారి సాయి, రామ్ చరణ్, మనీ, శివ, పంజాల శివ, రాకేష్ పాల్గొన్నారు.

## పిల్లల పట్ల తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలి

*గట్టుప్పల్,12మే,ప్రభాతవార్త:*



వేసవి సెలవుల్లో పిల్లలపట్ల తల్లిదండ్రులు మరింత జాగ్రత్తగా ఉండాలని గట్టుప్పల్ ఎస్ఐ గుత్త వెంకట్‌రెడ్డి సూచించారు.సెలవుల్లో పిల్లలు చదువుల ఒత్తిడి నుంచి బయటపడుతూ ఆటలకోసం వీధుల్లో,చెరువులు, బావులు, కాలువల్లో తిరుగుతూ ప్రమాదాలకు లోనవుతున్నారని ఆయన తెలిపారు.

### ప్రమాదాలు పొంచి ఉన్నాయి:

పలు ఘటనల్లో గ్రామీణ ప్రాంతాల్లో చెరువుల్లో ఈతలకు వెళ్లిన చిన్నారులు ప్రాణాలు కోల్పోయిన ఉదంతాలు గుర్తుచేస్తూ ,తల్లిదండ్రులు నిత్యం పిల్లలను పర్యవేక్షించాలని, చెరువులు,బావులవద్దకు వెళ్లకుండా చూడాలని ఆయన కోరారు.ఈత రాకున్నాపిల్లల మీద ఉన్న విశ్వాసంతో పంపకూడదని స్పష్టం చేశారు.వేసవితాపం ఎక్కువగా ఉండటంతో బయట ఎక్కువసేపు ఆడితే వడదెబ్బకు గురయ్యే ప్రమాదం ఉందని అన్నారు.ఇంటి ఆవరణలోనే చెట్ల నీడలో,లేదా ఇంట్లోనే ఉండి ఆడుకునే ఆటలపై దృష్టి పెట్టాలన్నారు.

### మేధావికాసానికి శ్రేణి ఆటలు:

చెస్,క్యారమ్స్.వైకుంఠపాళి వంటి ఆత్మవికాస ఆటలపై పిల్లల్లో ఆసక్తి పెంచాలన్నారు.ఇవి మేథస్సు ను మెరుగుపరచడమేకాక ఆరోగ్యాన్ని కూడా కాపాడుతాయని వివరించారు.అంతేకాక మైనర్లకు ద్విచక్రవాహనాలు ఇవ్వవద్దని,వాహనాలపై పిల్లలు ప్రయాణించేటప్పుడు తల్లిదండ్రులు రక్షణ చర్యలు తప్పనిసరిగా తీసుకోవాలని ఎస్ఐ తెలిపారు.

## కాంగ్రెస్‌ది అసమర్థ పాలన : బొట్ట శివన్న

*గట్టుప్పల్,12మే,ప్రభాతవార్త:*



మునుగోడు నియోజకవర్గంలో కాంగ్రెస్ అసమర్థ పాలన వల్ల రైతుల వద్ల కొనుగోలు పూర్తిగా స్థంభించిందని బహుజన సమాజ్ పార్టీ నియోజ కరవర్గ ఉపాధ్యక్షుడు బొట్ట శివన్న తీవ్రంగా విమర్శలు చేశారు.గత నెల రోజులుగా రైతులు ఐకెపి కేంద్రాలకు తీసుకువచ్చిన ధాన్యాన్ని అధికారులు కొనకుండా నిర్లక్ష్యంవహిస్తున్నారని ఆరోపించారు.ప్రభుత్వం అలసత్వం వహించడంతో అకాల వర్షాలకు ధాన్యం తడిసి నాణ్యత కోల్పోతుందని,ఇది రైతులకు తీవ్రమైన ఆర్థిక నష్టాన్ని కలిగిస్తోందని పేర్కొన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కనీస సౌకర్యాలు కూడా లేవని,రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపట్ల ప్రభుత్వం కళ్లు మూసుకుందని విమర్శించారు.రైతే రాజు అంటూ ఊకదంపుడు మాటలు చెప్పే కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు.మునుగోడు ఎమ్మెల్యే తక్షణమే స్పందించి కొనుగోళ్లు సజావుగా జరిగేలా చూడాలని అన్నారు.అట్టడుగు పేద రైతుల బతుకులు మెరుగుపడాలంటే బహుజన రాజ్యాధికారమై శరణ్యమని శివన్న అన్నారు.ఈ కార్యక్రమంలో బిఎస్పీ నేత అన్నెపాక శంకర్, నియోజకవర్గ జనరల్ సెక్రటరీ బుషిపాక మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

## 17న బిఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ

*కొండమల్లేపల్లి,12మే,ప్రభాతవార్త:*

ఈ నెల17న నల్లగొండ జిల్లా కనగల్ మండలం రామచంద్రపురంలో



నవభారత రాజ్యాంగ నిర్మాత,ప్రపంచ మేధావి బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ జరుగనున్నట్లు ఎమ్మెల్సీ, ఎమ్మార్పిఎస్ కొండమల్లేపల్లి నియోజకవర్గ ఇన్చార్ తెలిపారు. ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ,ప్రొఫెసర్ ఖాసీంల చేతులమీదుగా జరిగే విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి వేలాదిగా తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు.సోమవారం కొండమల్లేపల్లి మండల కేంద్రంలో ఎమ్మార్పిఎస్,ఎమ్మెస్పి ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.

ఎదుళ్ల ఎల్లయ్యమాదిగ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా నియోజకవవర్గ ఇన్చార్జ్ పాల్గొని మాట్లాడుతూ విశ్వమంతటి ఖ్యాతి గడించిన సామాజిక వైతాళికుడు,చరిత్ర గమనాన్ని మార్చిన తాత్వికుడు,సమసమాజపు స్వాప్నికుడైన అంబేద్కర్ ఆశయ సాధనలో భాగస్వామ్యం కావాలని అన్నారు.ప్రతి గ్రామంలో బాబా సాహెబ్ అంబేద్కర్ వదిలిన ఆత్మగౌరవ హక్కుల రాజ్యాధికార రథాన్ని ముందుకు నడపాలని,అసమానతలులేని నూతన సమసమాజ నిర్మాణందిశగా అన్ని సామాజిక వర్గాలు ఏకమై పయనించాలని ఆయన పిలుపునిచ్చారు.

## దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయండి

*గట్టుప్పల్,12మే,ప్రభాతవార్త:*



20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని గట్టుప్పల్ సిపిఎం మండల కార్యదర్శి కర్నాటి మల్లేశం కార్మికులకు పిలుపునిచ్చారు.సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం చేపట్టే సమ్మెను విజయవంతం చేయాలన్నారు.కేంద్రం ప్రభుత్వం కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తోందని,నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లను అమలులోకి తేవడం తీవ్రమైన దుస్థితి అని పేర్కొన్నారు.కార్మిక హక్కులను అణగదొక్కుతున్నారని విమర్శించారు.బడ్జెట్‌లో సామాజిక సంక్షేమంలో కోతలు విధించి, కార్పోరేట్ సంస్థలకు వేల కోట్లు ప్రకటించడం ప్రజా వ్యతిరేక చర్య అన్నారు.ప్రజల సమస్యలను పట్టించుకోకపోవడంలేదని విమర్శించారు.కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు, ప్రమాదబీమా 10లక్షలు,పెట్రోల్,డీజిల్ ధరలను తగ్గించాలని,మహాలక్ష్మి పథకం ద్వారా ఆటో క్యాబ్ డ్రైవర్లకు నెలకు రూ.4500,మోటార్ వాహన చట్టాలను కార్మికులకు అనుగుణంగా మార్చాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.

## ఈ నెల 14వ తేదీ నుండి డిగ్రీ పరీక్షలు

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త మే 12*

ఈ నెల 14వ తేదీ నుండి డిగ్రీ 6వ, 4వ, 2వ సెమిస్టర్ రెగ్యులర్ మరియు బ్యాక్లాగ్ పరీక్షలు, అలాగే 1వ, 3వ, 5వ సెమిస్టర్ బ్యాక్లాగ్ పరీక్షలు జరగనున్నట్లు సి ఓ ఈ డా.ఉపేందర్ రెడ్డి తెలిపారు. విద్యార్థులు గతంలో పొందిన హాల్ టికెట్లతోగానీ లేదా కొత్తగా హాల్ టికెట్లు తీసుకొని గానీ ఈ పరీక్షలకు హాజరు కావచ్చు అని ఆయన తెలిపారు.డిగ్రీ ఆరవ సెమిస్టర్ లో 8487,4వ సెమ్ 8660, 2వ సెమ్ 10408 ,1వ సెమ్ 6066, 3వ ఎమ్ 5109,5వ సెమ్ 4171 విద్యార్థులు పరీక్షలు రాయవలసి ఉందన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు అందజేత



*నార్కట్‌పల్లి ప్రభాతవార్త మే 12*

మండలంలోని చెరువుగట్టు గ్రామానికి చెందిన ఆర్.శంకరాచారి కి సీఎం రిలీఫ్ ఫండు చెక్కు మంజూరయ్యింది.సోమవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ శాఖ అధ్యక్షుడు వారాల రమేష్ ,రేగట్టి నవీన్ రెడ్డి లు ఆయనకు అంజేశారు.కార్యక్రమంలో స్థానిక నాయకులు మల్గ శంకర్, మేడి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్‌లు హక్కుల సాధన కోసం ఏకం కావాలి

*నల్లబెల్లి, మే 12, ప్రభాతవార్త*

ముదిరాజ్‌లు హక్కుల సాధన కోసం ఏకం కావాలని మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్‌ముదిరాజ్ అన్నారు. మెపా నల్లబెల్లి మండల నూతన కమిటీ ఎన్నిక నియామక పత్రాలు రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్‌కు అందజేశారు. సోమవారం వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం మెపా కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సమావేశ అధ్యక్షులు, జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల కృష్ణ తెలిపారు. ముదిరాజ్‌లు పార్టీలకు అతీతంగా సంఘాలకు అతీతంగా ఐక్యం కావలసిన సమయం ఆసన్నమైందని, ముదిరాజ్ ఎల్‌పి పార్టీ సిద్ధాంతాలు వేరైనా జాతి సిద్ధాంతాల కోసం ముందుకు రావాలని అన్నారు. అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల కృష్ణముదిరాజ్ మాట్లాడుతూ ముదిరాజ్‌లు విద్య, ఉద్యోగ సాధికారత కోసం కృషి చేయాలని, వాణిజ్య వ్యాపార రంగంలో అభివృద్ధి చెందాలని అప్పుడే రాజకీయంగా రాణించడానికి అవకాశాలు మెండుగా ఉంటాయని అందుకు నల్లబెల్లి ముదిరాజ్‌లు ముందకు రావడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం జిల్లా ఉపాధ్యక్షులు పొలుదాసరి రాము, డివిజన్ నాయకులు తాడబోయిన స్వామినాథన్, ముదిరాజ్‌లు సంయుక్తంగా మాట్లాడారు. అనంతరం నూతన కమిటిని ఎన్నుకున్నారు.




## విత్తనాలు తప్పనిసరిగా ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలి

*మునుగోడు మే 12 ప్రభాత వార్త*



విత్తనాలు, ఎరువులను, పురుగు మందులను ఎమ్మార్పీ ధరకే విక్రయించాలని,ఎమ్మార్పీ కన్నా అధిక ధరలకు విక్రయించినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని అవసరమైతే దుకాణాలను సీజ్ చేస్తామని మండల వ్యవసాయ అధికారి పద్మజ డీలర్లను హెచ్చరించారు.సోమవారం మండలంలోని రైతు వేదికలో ఎరువుల దుకాణాల డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ రైతులకు విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు సకాలంలో అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు. ప్రతి రోజు అమ్మకపు వివరాలను రికార్డుల్లో నమోదు చేయాలని సూచించారు. కాటన్ విత్తనాల ఎమ్మార్పీ ధర రూ.901 గా నిర్ధారించబడిందని తెలిపారు. ప్రతి విత్తన దుకాణం ముందు ఈ ధర వివరాలు, సంబంధిత వ్యవసాయ అధికారి ఫోన్ నంబర్‌తో కూడిన ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని సూచించారు.రైతులకు తప్పనిసరిగా బిల్లు ఇవ్వాలని, నకిలీ విత్తనాలు, లూజ్ విత్తనాల విక్రయంపై సమాచారం ఇవ్వాలని కోరారు. రైతులు మోసపోకుండా ఉండేందుకు లైసెన్స్ ఉన్న దుకాణాల నుండే విత్తనాలు కొనుగోలు చేయాలని, బిల్లులను పంట కాలం పూర్తయ్యే వరకు భద్రపరచుకోవాలని అన్నారు.విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల చట్టాలపై సమావేశంలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం దళితులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

*మునుగోడు, మే 12 ప్రభాత వార్త*



ప్రజా ప్రభుత్వం పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, ఎన్నికల ముందు దళితులకు ఆర్థిక, సామాజిక అభివృద్ధికి కట్టుబడి పని చేస్తామన్న హామీని ఇప్పటిదాకా అమలు చేయలేదని దళిత హక్కుల పోరాట సమితి నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు మునుగోడు ఇన్‌చార్జి తహసీల్దార్ నరేశ్‌కు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సోమవారం అందజేశారు. ఇందులో ముఖ్యంగా "ఇందిరమ్మ ఇళ్ల పథకం"లో దళితులకు 50!! కేటాయింపు ఉండాలని వారు డిమాండ్ చేశారు.అలాగే, "రాజీవ్ యువ వికాసం" పథకానికి సంబంధించి బ్యాంక్ సివిల్ స్కోర్ నిబంధనలను తొలగించాలని, ప్రభుత్వ హామీతోనే రుణాలు మంజూరు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ గోసుకొండ లింగయ్య, దుబ్బ వెంకన్న,నందిపాటి అశోక్,దుబ్బ ముత్యాలు,ఏర్పుల నరేష్, సిపిఐ నాయకులు ఇదులకంటి కైలాష్, చాపల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

*మునుగోడు మే 12 ప్రభాత వార్త*



మండల పరిధిలో రత్తిపల్లి గ్రామానికి చెందిన కోట్ల వసుమతి భర్త ఉమారెడ్డి గత కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందగా ప్రభుత్వ ఆర్థిక సహకారం నిమిత్తం సీఎంఆర్ఎఫ్ కి మునుగోడు ఎమ్మెల్యే సహకారంతో దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు మంజూరైన రూ.35,500/ సీఎంఆర్ఎఫ్ చెక్కును సోమవారం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు లబ్ధిదారునికి అందజేశారు.ఈ సందర్భంగా లబ్ధిదారుడు మాట్లాడుతూ తనకి సహకరించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రత్తిపల్లి మాజీ సర్పంచ్ మాధగోని రాజేష్ గౌడ్, గాదె బిక్షమయ్య, గాదె నరసింహా, శ్రీను, యాదయ్య, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# సరస్వతీ పుష్కరాలకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు

**జయశంకర్ భూపాలపల్లి**

**జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**

*కాళేశ్వరం, మే 12, ప్రభాతవార్త*

ఈ నెల 15 నుంచి 26 వరకు 12 రోజుల పాటు కాళేశ్వరంలో నిర్వహించనున్న సరస్వతీ పుష్కరాలలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. సోమవారం కాళేశ్వరంలో పుష్కర ఘాట్ల సందర్శనతో పాటు పోలీసు భద్రత ఏర్పాట్లు, పార్కింగ్ స్థలాలను ఎస్పీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..సరస్వతి పుష్కరాలకు తెలంగాణతో పాటు, మహారాష్ట్ర, ఛత్తీస్ గడ్, ఆంధ్రప్రదేశ్, అలాగే వివిధ రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు వస్తారని, పేర్కొన్నారు. సరిహద్దు రాష్ట్రాలైన మహారాష్ట్ర చత్తీస్గడ్ పోలీసులతో సమన్వయంతో పనిచేస్తున్నామని, గోదావరి పరివాహక ప్రాంతాల్లో పకడ్బందీ భద్రతా చర్యలను చేపట్టామని తెలిపారు. పుష్కరాల సందర్భంగా మల్టీ జోన్ 1 నుంచి సుమారు 3500 మంది పోలీసు అధికారులు, సిబ్బంది మూడు షిఫ్ట్ ల్లో విధులు నిర్వర్తించనున్నారని చెప్పారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా, ట్రాఫిక్



సమస్య లేకుండా శాంతి భద్రతల పర్యవేక్షణ చేస్తామన్నారు. 200 సీసీ కెమెరాలు మరియు డ్రోన్ కెమెరాలను కమాండ్ కంట్రోల్‌కి అనుసంధానించామని ఎస్పీ వెల్లడించారు. తద్వారా ట్రాఫిక్, శాంతి భద్రతలను 24 గంటలు పర్యవేక్షి స్తామన్నారు. అలాగే పుష్కరాలకు తరలి వచ్చే భక్తుల వాహనాలు పార్కింగ్ స్థలాలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. వాహనాలు నిలపడానికి మొత్తం 14 పార్కింగ్ స్థలాలు, 7 హోల్డింగ్ పాయింట్స్ సంసిద్ధంగా ఉన్నాయన్నారు. ఏవైనా కారణాలతో వాహనాలు రోడ్డుమధ్యలో నిలిచిపోతే తొలగించేందుకు క్రేన్లు, టోవింగ్ వాహనాలు, జేసీబీలను సిద్ధంగా ఉన్నాయని, మరోవైపు పుష్కరాలలో దొంగతనాలు నివారణకు క్రైమ్ పోలీసులు పనిచేస్తారని అలాగే పాత నేరస్థులపై నిఘా వేసి ఉంచామని ఎస్పీ పేర్కొన్నారు. మహిళలు, చిన్న పిల్లల రక్షణ కోసం ప్రత్యేక మహిళా పోలీసు విభాగంతో పాటు, షి టీమ్ లు పనిచేస్తాయని ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. అంతే కాకుండా హైదరాబాద్ వరంగల్ నుంచి వచ్చే వాహనాలు కాటారం నుండి పలుగుల ఎక్స్ రోడ్ మీదుగా కాళేశ్వరం చేరుకోవాలని, కరీంనగర్ నుంచి వచ్చే వాహనాలు మంథని, గంగారం ఎక్స్ రోడ్ , పలుగుల ఎక్స్ రోడ్ మీదుగా కాళేశ్వరం రావాలని, అలాగే, మహారాష్ట్ర చత్తీస్గడ్, నిర్మల్, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల నుంచి వచ్చే వాహనాలు సిరోంచ ఇంటర్ స్టేట్ బ్రిడ్జి నుంచి కాళేశ్వరం చేరుకోవాలని, భక్తుల సౌకర్యార్థం ఫ్రీ సెటిల్ బస్ లు నడపనున్నారని, ఘాట్ల వద్ద ప్రమాదాలు జరగకుండా ఎన్ డిఆర్ ఎఫ్, ఎస్ డి ఆర్ ఎఫ్, సింగరేణి, రెస్క్యూ టీంలు , పోలీసులు పనిచేస్తారని ఎస్పీ అన్నారు. భక్తుల క్షేమమే జిల్లా పోలీసుల అభిమతమని, ప్రజలు పోలీసులకు సహకరించాలని ఎస్పీ కిరణ్ ఖరే విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బోనాల కిషన్, కాటారం, భూపాలపల్లి, వర్టికల్ డిఎస్పిలు రామ్మోహన్ రెడ్డి, సంపత్ రావు, నారాయణ నాయక్, మాహదేవ్పూర్, కాటారం సిఐ లు రామచందర్ రావు, నాగార్జున రావు, నరేశ్, కాళేశ్వరం ఎస్సై తమాషా రెడ్డి, జిల్లా పరిధిలోని ఎస్సైలు పాల్గొన్నారు.

# ఇళ్ల మంజూరిలో అవినీతి బాగోతం

**ఇళ్ల మంజూరులో ఎవరివాట ఎంత..?**

**ప్రశ్నించేవారే మోసాలు చేస్తే ఎలా..!**

*చిన్నగూడూరు,మే12,ప్రభాతవార్త*

నాయకత్వం మారినా, ప్రభుత్వాలు మారినా పేదప్రజల బ్రతుకులు మాత్రం మారలేదు. అదే ఇరకాటం.. అదే లంచగొండి తనం.. అదే లోసగులు. పేదవారి అవసరాన్ని ఆసరాగా తీసు కొని రాజకీయ నాయకులు, ప్రశ్నించే గొంతుకలు తమ చేతి చలువతో అందినకాడికి దండుకొని పేదవారికి నిలువనీడ కూడా లేకుండా చేసిన పాపం ఎవరిది. వివరాల్లోకి వెళితె.. మహబూబాబాద్ జిల్లాలోని చిన్నగూడూరు మండల కేంద్రంలో గత ప్రభుత్వం డబుల్‌బెడ్‌రూం ఇళ్ల నిర్మాణాలను చేపట్టింది. గ్రామంలో డబుల్‌బెడ్ రూం ఇళ్ల నిర్మాణంతో ఇకనైనా పూరిగుడిసెలు, పెంకుటిల్లులో నివాసం ఉంటున్న ప్రతి పేదవాడు తమ సొంతింటి కల నెరవేరుతుందని ఆశపడ్డారు. ఇదే అదునుగా మాయ, మోసం తెలియని అమాయక ప్రజలను వారి అశక్తతను అసరాగా చేసుకొని ఇండ్లు ఇప్పిస్తామని నాటి రాజకీయ నాయకులు, కొంతమంది వ్యక్తులు డబ్బులు వసూలు చేశారు. కొంతమంది నిరుపేదలు కాయాకష్టం చేయగా వచ్చిన డబ్బులను వారి చేతుల్లో పెట్టి వెయికళ్లతో ఎదురు చూస్తున్నారు. ఇందిరమ్మ ఇళ్లకు బదలాయిస్తున్నారనే ఆరోపణలు రావడంతో లబ్ధిదారులంతా కలసి ఇక ఇప్పుడు మాకు ఇళ్లు రాకపోతే ఎప్పటికీ రావనే ఆపోహతో ఇటీవల డబుల్ బెడ్‌రూం ఇళ్లలోకి ప్రవేశించారు. స్థానిక తహాశీల్దారు పిర్యాదుతో సదరు వ్యక్తులపై చిన్నగూడూరు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. వీరిలో పలువురికి రిమాండ్ విధించగా మిగతా వ్యక్తులు తమ పలుకుబడితో దర్జాగా తిరుగుతున్నారని పలువురు చర్చించుకుంటున్నారు. ఈ వరుస పరిణామాలతో ఇండ్లు ఎమో గాని కట్టిన డబ్బులు వస్తాయో రావో అనే దీనస్థితిలో ఎవరికి చెప్పాలో అర్థంకాక బాధితులు ఆందోళన చెందుతున్నారు. గత బిఆర్ఎస్ హాయంలో అందినకాడికి దొచుకున్న వారిలో ఎవరి వాటా ఎంత అన్ని ప్రజలు చర్చించుకుంటున్నారు.

## ఘనంగా చౌడమ్మ తల్లి లింగమంతుల స్వామి జాతర



*ప్రభాతవార్త కేతేపల్లి మే 12*

కేతేపల్లి మండల కేంద్రంలో యాదవ కులస్తుల ఆరాధ్య దైవమైన శ్రీ చౌడమ్మ తల్లి లింగమంతుల స్వామి జాతరకు హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు వేముల వీరేశం, ఎమ్మెల్యేకి ఘన స్వాగతం పలికిన యాదవ్ సంఘం కులస్థులు, స్వామి వారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఎమ్మెల్యే వీరేశం అన్నారు, యాదవ సంఘం ఉపాధ్యక్షులు జటంగి వెంకట నర్సయ్య యాదవ్, మాజీ సర్పంచ్ ముత్తమ్మ, మండల పార్టీ అధ్యక్షుడు కంప సాటి శ్రీను, మార్కెట్ చైర్మన్ గుత్త మంజుల మాధవరెడ్డి, మాజీ జెడ్పిటిసి మల్లికార్జున్, మాజీ ఎంపీటీసీ మట్టి సునీత సల్మాన్, బీరంజాన్ రెడ్డి, పరుష రాములు బండమీది రవి, దోమలపల్లి సంపత్, సోమ లింగయ్య యాదవ్, నాయకులు యాదవ సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ యోగానంద లక్ష్మీనరసింహస్వామి తిరుకళ్యాణం

*నర్సింహులపేట ప్రభాతవార్త12..,:*

మండల కేంద్రంలోని అతి పురాతన దేవాలయంగా పేరుగాంచిన కపిలగిరి కొండపై వెలసిన శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహస్వామి తిరు కళ్యాణోత్సవం చెంచులక్ష్మి, ఆదిలక్ష్మి, అమ్మవార్లతో సోమవారం రాత్రి 9 గంటలకు అంగరంగ వైభవంగా జరిగింది. స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడవరోజు తొలుత ఆలయంలో ఉత్సవ విగ్రహాలను ప్రధాన అర్చకులు కుమారాచార్యులు, సముద్రాల నరసింహచార్యులు, శ్రీనివాసచార్యులు, రాగి ఏకాంబరం చారిల ఆధ్వర్యంలో అగ్ని ప్రతిష్ట, మూలమంత్ర హోవవచనంతో పూజలు ప్రారంభించిన అనంతరం ఆలయ నిర్వాహకులు నూకల గౌతంరెడ్డి, శ్రీ యోగానంద లక్ష్మి నరసింహ స్వామి సేవా సమిత ఆధ్వ ర్యంలో ఉత్సవ విగ్రహాలను గరుడ వాహనంపై పల్లకిలో ఊరేగించి ఎదుర్కోలు నిర్వహించారు. రాత్రి 9 గంటలకు పూలతో అలంకరించిన మండపంపై స్వామివారి చెంచులక్ష్మి, ఆదిలక్ష్మి అమ్మ వార్ల ఉత్సవ విగ్రహాలకు పూజలు నిర్వహించి మేళతాళాల నడుమ కళ్యాణ మండపం పైకి తీసుకువచ్చి కళ్యాణ తంతు కార్యక్రమం నిర్వహించారు. శాశ్వత కళ్యాణ దాతలు నూకల గౌతంరెడ్డి, చెన్నూరి శంకర్ రెడ్డి, మంచినీళ్ల రజితా రవీందర్ రెడ్డి, నాయిని హరీష్ రెడ్డి, జగదీశ్ రెడ్డి వీరందరూ పూస్తే మెట్టెలు, పట్టు వస్త్రాలు స్వామి వారికి సమర్పించారు. అభిజిత్ లగ్నంలో ఆదిలక్ష్మి, చెంచులక్ష్మి నరసింహ స్వామికి పాణి గ్రహణం(జీలకర్ర బెల్లం) కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మాంగల్య ధారణ




## చదువుల తల్లి కి సన్మానం

*ప్రభాతవార్త కేతేపల్లి మే 12*



పదవ తరగతి నల్గొండ జిల్లా నకిరేకల్ నియోజకవర్గం కేతపల్లి మండలానికి చెందిన నిరుపేద విద్యార్థిని, అక్కినపల్లి సిరిచందన తండ్రి బ్రహ్మ చారి, ఈ విద్యార్థిని తండ్రి గత రెండు సంవత్సరాల క్రితం అనారోగ్యం తో చనిపోగా అన్ని తానై వారి తల్లి అజిత కుట్టు మిషన్ కుడుతూ జీవనం సాగిస్తున్నారు, వీరికి ఉండడానికి ఇల్లు తప్ప మరేది లేదు, నాన్న లేడనే మనో ధైర్యం కోల్పోకుండా కష్టపడి ప్రభుత్వ విద్యాసంస్థలో చదివి పదవ తరగతి లో జిల్లా టాపర్ 573 మార్కులుగా నిలిచిన పేదింటి ఆణిముత్యాన్ని ఈ రోజు కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం ఎన్ఎస్ యు ఐ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది, ఈ కార్యక్రమం లో ఎన్ఎస్ యుఐ నల్గొండ జిల్లా నాయకులు అల్లి అంజన్ యాదవ్, సంతోష్, ఖ సెల్ అధ్యక్షులు పోడేటి సింహాద్రి, గణేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కార్యకర్తకు రవీందం ఆర్థిక సహాయం

*ప్రభాతవార్త నకిరేకల్ మే 12*



నకిరేకల్ మండలం తాటికల్ గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త సీతా వెంకటయ్య అనారోగ్యంతో మృతి చెందినాడు, వారి దిశ దిన కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి వారి కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేసి వారి కుటుంబాన్ని ఓదార్చిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు దైద రవీందర్, ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు పోలగొని వెంకటేష్, కార్ యూకో యూనియన్ అధ్యక్షుడు జిల్లా ఆనంద్, జిల్లా మహేష్, జంజిరాల తిరుమలేష్, మాగి వినయ్, మాగి అజయ్, సీత మోహన్, జిల్లా జానయ్య, నాగరాజు గౌడు, మహేష్, గిరి, గణేష్, హరీష్, సైదులు, తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం నాయకుల అక్రమ అరెస్టులను ఖండించండి

*!ప్రభాతవార్త కేతేపల్లి మే 12*



కేతేపల్లిలోని సిపిఎం నాయకులను హైదరాబాదులో జరుగుతున్నటువంటి మిస్ వరల్డ్ అందాల పోటీలను అడ్డుకుంటారని కారణంతో సిపిఎం, మండల కార్యదర్శి చింతపల్లి లూర్దు మారయ్య ను , బొజ్జ చిన్న వెంకులు ను , పోలీసులు అరెస్టు చేశారు , బడా పెట్టుబడిదారులు తమ వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరించుకోవడం కోసం అందాల పోటీల పేరుతో స్త్రీ ని వ్యాపార వస్తువుగా చూడవద్దు అని స్త్రీ శరీర అవయవాలను ప్రదర్శించి వ్యాపారం చేసుకోవడం ఈ స్త్రీ జాతిని అవమానించడమే అవుతుంది అన్నారు, ప్రభుత్వం చేస్తున్నటువంటి అక్రమ అరెస్టులను ప్రజలందరూ ఖండించాలని పిలుపునిచ్చారు.

## ఘనంగా శ్రీబాలనారసింహ స్వామి కళ్యాణం

*చిట్యాల, మే 12, ప్రభాతవార్త*



చిట్యాల పట్టణ శివారులో గల శ్రీ బాలా నరసింహ స్వామి దేవాలయం నందు వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం స్వామివారి కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే వేముల వీరేశం దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దౌలతాబాద్ వాసుదేవ శర్మ ఆచార్యత్వంలో జరిగిన ఈ కార్యక్రమాలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. మున్సిపల్ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జడల చిన్న మల్లయ్య యాదవ్, పందిరి శ్రీనివాస్, వనమా వెంకటేశ్వర్లు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాటన్ వెంకన్న, ఏర్పుల సైదులు, కొనేటి కృష్ణ, గుడిపాటి లక్ష్మీనరసింహ, బొబ్బల రామ్ రెడ్డి, దేవాలయ చైర్మన్ ఇమ్మడి వెంకన్న, బెలిదే నర్మద సత్యనారాయణ, నల్ల మహేందర్ రెడ్డి, బూడిద లింగస్వామి ఉన్నారు.

# వడ్ల కొనుగోలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది

అడిశర్లపల్లి,12 మే ప్రభాతవార్త





:వడ్ల కొనుగోలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది అని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.సోమవారం పిప పల్లి ఘణపురం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మాజీ శాసనసభ్యులు రవీంద్ర కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి పండించిన పంట కొనే దిక్కులేక రైతులు ఆవేదన చెందుతున్నారు అని ఆయన తెలిపారు.ములుగే నక్కపై తాటి పండు పడ్డట్టు రైతు పరిస్థితి ఉంది అని ఆయన అన్నారు.అప్పులు తెచ్చి పంట పండిస్తే కొనే దిక్కులేక పోయారు అని అన్నారు.అందాల పోటీలపై ఉన్న శ్రద్ధ ప్రభుత్వానికి రైతుల ధాన్యం కొనగోలుపై లేదు అని ఆయన అన్నారు.గన్ని బ్యాగులు ఇచ్చే పరిస్థితిలో ప్రభుత్వం లేదు అని అన్నారు.కేసీఆర్ గారు ఉన్నపుడు ఎప్పుడూ వడ్ల కొనుగోలులో ఇంత ఆలస్యం కాలేదు అని ఆయన గుర్తు చేశారు.ప్రభుత్వం రైతుల నుండి తరుగు పేరిట 3 కేజీల వడ్లు కట్ చేస్తున్నారు అని వెంటనే ఆపాలని కోరారు.అధికారులు ఏం చేస్తున్నారు కొనుగోలు కేంద్రాల్లో తిరగాలి అని సూచించారు ఈ ప్రభుత్వం రైతుల ఉసురు పోసుకుంటుంది అని అన్నారు.పాలన చేతకాకుంటే రేవంత్ రెడ్డి దిగిపోవాలి అని కోరారు రేవంత్ రెడ్డి 44 సార్లు ఢిల్లీ వెళ్ళి ఏం సాధించారు అని ఆయన ప్రశ్నించారు.మంత్రులు గాలిమోటర్ల ప్రయాణాలు తప్ప ఏం లేదు అని ఆయన అన్నారు.ఎన్నికల ముందు ఇచ్చిన 7గ్యారంటీలు,420హామీలు అమలు చేయాలి అని ఆయన డిమాండ్ చేశారు.అధికారులతో ఫోన్లో మాట్లాడి తక్షణమే ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వేలుగురి వల్లపు రెడ్డి, మునగాల అంజి రెడ్డి,అర్వపల్లి నర్సింహ, మద సుధాకర్ గౌడ్,ఎర్ర యాదగిరి,రయినబోయిన శ్రీను, బొద్దుపల్లి మహేందర్, వంగాల కృష్ణా రెడ్డి, గోలి గిరి, నిమ్మల విష్ణువర్ధన్ రెడ్డి,కర్నాటి రవి,ప్రదీప్, శివ,తదితరులు ఉన్నారు.

## నిడమనూరు మండలంలో సిఎంఆర్ అందజేత

నిడమనూరు ప్రభాతవార్త మే12

నిడమనూరు మండలంలోని ఏడు గ్రామాల్లోని సిఎంఆర్ చెక్కుల ను వ్యవసాయ మార్కెట్లో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం లబ్ధిదారులకు అందజేశారు. వీటి మొత్తం విలువ ఆరు లక్షల 19000 / వేలు. తుమ్మడం, రాజన్న గూడెం, ముప్పారం, వెంకన్నగూడెం వేంపాడు, వడ్డెర గూడెం, ఎర్రబెల్లి, ముకుందాపురం, వెనిగండ్ల నారమ్మ గూడెం, , వెంకటాపురం, సోమవారిగూడెం గ్రామాల చెక్కులు అందజేసినట్లు తెలిపారు. సిఎంఆర్ చెక్కులు అన్ని గ్రామాలకు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అల్లంపల్లి మైసయ్య, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కొండశ్రీనివాస్ రెడ్డి, గంగాధర్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొండూరు చంద్రశేఖర్, బై రోజు రాజయ్య లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవం

హాలియా, ప్రభాతవార్త, మే 12:

హాలియా మున్సిపాలిటీలోని స్వయంభు శ్రీ వెంకటేశ్వర స్వామి పుష్కర 12వ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి తిరు కళ్యాణోత్సవాన్ని పురోహితులు భక్తుల నడుమ అంగరంగ వైభవంగా నిర్వహించారు. కళ్యాణోత్సవం సందర్భంగా ఉదయం భగవారాధన, సేవా కాలం, తీర్థ గోష్టి, అనంతరం స్వామివారి కల్యాణ నిర్వహించి మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. సాయంత్రం పురవీధుల్లో స్వామివారి శోభాయాత్రను ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో డప్పు వాయిద్యాల నడుమ ఘనంగా నిర్వహించారు. అదే విధంగా మంగళవారం భగవారాధన, తీర్థ ప్రసాద గోష్టి, మహా పూర్ణాహుతి, చక్రస్నానం, మహాకుంభ ప్రోక్షణ, తీర్థ ప్రసాద వితరణ తదితర కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకటరెడ్డి, పీత వెంకటేశ్వరరాజు, చవాకుల రాజు, తిరుపతి నాయుడు, భాగ్య, సరస్వతి, స్వాతి, అరుణ, వరలక్ష్మి మ, పురోహితులు రాఘవాచార్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## యాజమాన్య పద్ధతులను సమర్థవంతంగా అమలు చేయాలి

: త్రిపురారం. ప్రభాతవార్త:

సమర్థవంతంగా నీటి యాజమాన్య పద్ధతులు అమలు చేసి సాగునీటి వృధాను అరికట్టి వాటిని భవిష్యత్ తరాలకు అందించాలని కంప సాగర్ వ్యవసాయ పరిశోధన స్థానం హెడ్ డాక్టర్ ఎన్. లింగయ్య అన్నారు. ఆచార్య జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో రైతుల శ్రేయస్సు కొరకు వినూత్నంగా చేపట్టిన " రైతుల ముంగిట్లోకే శాస్త్రవేత్తలు" అనే కార్యక్రమంలో భాగంగా సోమ వారం మండలంలోని బాబుసాయిపేట గ్రామం లో నిర్వహించిన అవగాహన సమావేశ ంలోస హవర శాస్త్రవేత్త డాక్టర్ కే. సంధ్యారాణి తో కలిసి మాట్లాడుతూ రైతులు భూసార పరీక్షలకు అనుగుణంగా యూరియా కాంప్లెక్స్ ఎరువుల వినియోగాన్ని తగ్గించుకొని పరిరక్షి ంచడంతోపాటు పర్యావరణ చర్యలు చేపట్టాలన్నారు. పంట మార్పిడి చేసి సుస్థిర వ్యవసాయంతో అదనపు ఆదాయం పొందా లన్నారు. ఈ కార్యక్రమంలో ఫాక్స్ చైర్మన్ విజయ భాస్కర్ , తాజా మాజీ సర్పంచ్ కలగాని శ్రవణ్ , మాజీ ఎంపీటీసీ గట్టు యాదగిరి,ఏఈఓ సమీర్ పాషా, రైతులు మట్టయ్య, లక్ష్మయ్య తదితరులు న్నారు.






## నాయిని నరసింహారెడ్డి కార్మిక హక్కుల పక్షపాతి

దేవరకొండ, మే 12, ప్రభాతవార్త:



నాయిని నరసింహారెడ్డి కార్మిక హక్కుల పక్షపాతి అని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. సోమవారం పట్టణంలో మాజీ మంత్రి స్వర్గీయ నాయిని నరసింహారెడ్డి జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల సంక్షేమం కోసం నిరంతరం పోరాడిన నాయకుడు నాయిని నరసింహారెడ్డి అని తెలిపారు.రాజకీయాల్లో ఆస్తులకంటే పేరు, గౌరవం సంపాదించిన అరుదైన నాయకుడు అని ఆయన అన్నారు.పార్టీ కోసం దశాబ్దాల పాటు సేవలు అందించిన నాయిని కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని చెప్పారు. రెండు దశాబ్దాల పాటు నాయిని నర్సింహారెడ్డి కేసీఆర్ సోదరునిలా కలిసి పని చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముక్కమల్ల బాలయ్య, బొడ్డుపల్లి కృష్ణ, అరెకంటి రాములు, పల్లా లోహిత్ రెడ్డి,మకాం చంద్రమోళి, చాట్ల రాములు, రేపాని ఇద్దయ్య, మాదెం రాములు,భరత్,పాతవత్ లక్ష్మణ్, పొట్ట మధు, జామీర్ బాబా, రిజ్వాన్, గందూరి లక్ష్మణ్, కొర్ర రాజేష్, మైనంపల్లి ప్రవీణ్, లెండాల లక్ష్మీకాంత్,వడ్త్య గణేష్,కొర్ర జగదీష్, తదితరులు ఉన్నారు.

## వాల్టా చట్టం పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలి



అదనపు కలెక్టర్ వీరారెడ్డి

భువనగిరి రూరల్ మే 12 ప్రభాతవార్త

:వాల్టా చట్టం పట్ల సంబంధిత అధికారులు అప్రమత్తంగా ఉండాలని అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో భూగర్భ జల శాఖ అధికారి జ్యోతి కుమార్ ఆధ్వర్యంలో సంబంధిత శాఖలకు అదనపు కలెక్టర్ వీరారెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నీటి వినియోగంపై అవగాహన అవసరమని భూగర్భ జలాలను ఎట్టి పరిస్థితుల్లోనూ వృధా చేయరాదన్నారు.వినియోగించిన నీటిని భూమిలోకి ఇంకింప చేసేందుకు సోక్ పిట్ల నిర్మాణం తక్షణం చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. యజమానులు బోర్ వేసేందుకు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలన్నారు.వాల్టా చట్టాన్ని కఠిన తరం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫిడెన్స్ లో సంబంధిత శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# దోపిడి రహిత సమాజ నిర్మాణం కోసమే సిపిఐ నిరంతర పోరాటాలు

## పల్లా వెంకట్‌రెడ్డి

చండూరు,12మే,(ప్రభాతవార్త):





నిరంతరం ప్రజల పక్షాన నిలబడి దోపిడీ రహిత సమసమాజ నిర్మాణం కోసమే భారత కమ్యూనిస్టు పార్టీ నిరంతరం పోరాటాలు నిర్వహిస్తుందని సిపిఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకట్‌రెడ్డి అన్నారు.సోమవారం భారత కమ్యూనిస్టుపార్టీ మండల 15వ మహాసభ మండల పరిధిలోని దోనిపాముల గ్రామంలో జరిగింది.ఈ సభకు ముఖ్య అతిథులుగా సిపిఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకట్‌రెడ్డి,జిల్లా పార్టీ కార్యదర్శి,ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం హాజరయ్యారు.సభకుముందు పార్టీ అరుణ పతాకాన్ని ఎమ్మెల్సీ ఆవిష్కరించారు. అనంతరం అమరవీరుల స్తూపంవద్ద అమరులకు ఘనంగా నివాళులర్పించారు.అనంతరం ఏర్పాటు చేసిన సభలో పల్లా వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చి 11 సంవత్సరాలు కావస్తున్నా పేద ప్రజలకు ఒరిగిందేమీలేదన్నారు.నరేంద్రమోడీ ప్రభుత్వం పెట్టుబడిదారులకు,కార్పోరేట్ శక్తులకు మేలుకలిగించే విధానాలకు పాల్పడుతున్నారని అన్నారు.పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడి జరగడం బాధాకరమన్నారు.ప్రపంచ దేశాలు శాంతిగా ఉండాలంటే టెర్రరిజాన్ని అంతమొందించాలని అన్నారు.ఇందుకు సిపిఐ పూర్తి మద్దతు ఉస్తుందని తెలిపారు.కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం వారి మద్దతు ఉన్న రాష్ట్రాలకు బడ్జెట్ ఎక్కువ కేటాయించడం,కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలకు నిధులు తక్కువ కేటాయించడం, వెనుకబడిన రాష్ట్రాలను నిర్లక్ష్యం చేయడం సరైన పద్ధతి కాదన్నారు.వందేళ్ల చరిత్ర కలిగిన ఏకైకపార్టీ సిపిఐ అని,ఉద్యమాలద్వారానే పార్టీకి మంచి గుర్తింపు వస్తుందని, ప్రజా సమస్యలపై బలమైన ఉద్యమాలు నిర్వహించాలని పిలుపు నిచ్చారు.ఎమ్మెల్సీ సత్యం మాట్లాడుతూ చండూరు మండలంలో సిపిఐకి ఎంతో బలం ఉందని, ఎన్నో పోరాటాలు, ఉద్యమాలు నిర్వహించి త్యాగాలు చేసిన పార్టీగా గుర్తింపు ఉందన్నారు.మండలంలో అన్ని గ్రామాల్లో పార్టీ బలోపేతం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయడానికి సన్నద్ధం కావాలన్నారు.మండల పార్టీ సహాయ కార్యదర్శి యాదయ్య,బొడ్డు వెంకటేశ్వర్లు,మాదగోని విజయలక్ష్మి,బరిగెల వెంకటేష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నలపరాజు రామలింగయ్య,మండల కార్యదర్శి నలపరాజు సతీష్‌కుమార్,మండల కార్యవర్గ సభ్యులు తిప్పర్తి రాములు,బరిగెల వెంకటేష్, దోటి వెంకన్న,బండమీది వెంకటేశం,సిహెచ్ ఉషయ్య, గంట రమేష్,ఇరిగి సంజీవ,బోయపల్లి భిక్షమయ్య,జంగయ్య,సత్తయ్య, పాల్గొన్నారు.

# చింతపల్లిలో అందాల తారల సందడి



చింతపల్లి,12మే,(ప్రభాతవార్త):

మిస్ వరల్డ్ ప్రపంచ సుందరీమణులు చింతపల్లి మండల పరిధిలోని తీదేడు గ్రామశివారులో గల వెల్లంకి గెస్ట్‌హౌస్‌లో సోమవారం సందడి చేశారు.హైద్రాబాద్ మహానగరంలో ప్రపంచ మిస్ వరల్డ్ 2025 పోటీలకు వచ్చిన అందాల తారలు నాగార్జున సాగర్‌కు వెళుతూ మార్గ మధ్యలో మండలంలోని వెంకటంపేట వెల్లంకి ఫుడ్స్ గెస్ట్‌హౌస్‌కు మధ్యాహ్నం 2:30 నిముషాల ప్రాంతంలో చేరుకుని,గెస్ట్‌హౌస్‌లో సేదతీరారు.మిస్‌వరల్డ్ పోటీదారులు మండల కేంద్రంమీదుగా నాగార్జునసాగర్ వెళుతుండటంతో వారిని చూసేందుకు చుట్టుపక్కల గ్రామాల ప్రజలతోపాటు అటుగా వెళుతున్న వాహనదారులు ఆసక్తి చూపారు.మాల్ వెంకటేశ్వరనగర్ నుండి నాగార్జునసాగర్ రహదారివెంట పోలీసులు పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేశారు.వెల్లంకి గెస్ట్‌హౌస్‌వద్ద మూడంచెల బందోబస్తును ఏర్పాటు చేశారు.

# కబ్జా కోరల్లో దిర్శించర్ల ఊరచెరువు

### చెరువును పరిరక్షించాలని కోర్టును ఆశ్రయించిన మత్స్యసొసైటీ చైర్మన్

### 22 మంది రైతులు 50 ఏకరాల ఆక్రమణ






నేరేడుచర్ల మే 22 (ప్రభాతవార్త)

నేరేడుచర్ల మండలంలోని దిర్శించర్ల ఊర చెరువు కబ్జా కోరల్లో చిక్కుకొని పోగా చెరువును పరిరక్షి ంచాలని మత్స్య సొసైటీ చైర్మన్ కోర్టును ఆశ్రయించాడు.చెరువులు, కుంటలు అనవాలు కోల్పోతున్న అధికారులు పట్టించుకోకపోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. రానున్న కాలంలో చెరువులు, కుంటలు మాయమయ్యే పరిస్థితి నెలకొంటుంది, నేరేడుచర్ల మండలం దిర్శించర్ల గ్రామంలోని సర్వేనెంబర్ 52 లోని ఊర చెరువు దర్జాగా కబ్జాకు గురవుతుంది. ఎన్నో ఏండ్లుగా చెర్వును అనుకొని సాగు చేసుకుంటున్న కొంత మంది రైతులు చెరువు శిఖం భూమిని ప్రతి ఏటా కొద్ది కొద్దిగా యదేచ్చగా అక్రమించుకుంటున్నా సంబంధిత అధికారులు మాత్రం అవేవు కన్నెత్తి కూడా చూడటం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. చెరువు సమీపంలోని రైతు ఏకంగా చెర్వులోనే మట్టి ఎత్తుకొని శిఖం భూమిని చదును చేస్తున్నారు. 62 సర్వే నెంబర్లోని ఊర చెరువు మొత్తం 111.28 ఏకరాలు స్థలంలో చెరువు శిఖం ఉంది.ఈ చెరువును పునరుద్ధరించడం కోసం గత బీఆర్ఎస్ ప్రభుత్వం మిషన్ కాకతీయ పథకం క్రింద రూ.33 లక్షలు మంజూరు చేసింది. కాని గుత్తేదారులు అక్రమణకు గురైయిన చెరువు శిఖం భూముల జోలికి వెళ్లకుండానే మిగిలిన చెరువులోనే పూడికతీత పనులు చేపట్టారు. దీంతో చెరువు శిఖం పలువురి రైతుల కబంద హస్తాలలోనేఉండిపోయింది. దీంతో చెరువు శిఖంను కాపాడాలని గ్రామానికి చెందిన వంగ నాగరాజు కోర్టును సైతం ఆశ్రయించారు....... 22 మంది రైతుల చేతిలో 50 ఏకరాల శిఖం భూమి .....ఇటీవల రెవిన్యూ, ఇరి గేషన్ అదికారులు కలిసి 111.28 ఏకరాల చెరువు శిఖంను పూర్తి స్థాయిలో సర్వే చేయగా చాలా భూమి ఆక్రమణకు గురైనట్లు తేలింది. చెరువు చుట్టూఉన్న రైతులు చాలా మంది భూమిని ఆక్రమించుకున్నట్లు తేలింది. సుమారు ఇవి మంది రైతులు 50 ఏకరాల వరకు ఆక్రమించుకున్నట్లు గుర్తించి వారికి నోటీసులు జారీ చేశారు కాని ఇంత వరకు వారి నుంచి మాత్రం స్వాధీనం చేసుకోలేదు. దీంతో చెరువు సమీపంలోని రైతులు ఏకంగా నా పోలంలో కూడా శిఖం భూమి ఉందని ప్రభుత్వం స్వాధీనంతో చేసుకుంటే అందరితో పాటు నాభూమిలోని శిఖం భూమి పోతుందని లేక పోతే అంతే ఉంటుందని బాహాటంగా ఒప్పుకుంటున్న అధికారులు పట్టించుకోకపోవడం వాల నిర్లక్ష్యంకు నిదర్శనం. ఇప్పటికైన అధికారులు కోర్టు ఉత్తర్వులను గౌరవించి తక్షణమే రెవిన్యూ నీటిపారుదల శాఖ అధికారులు సమన్వయంగా దృష్టి సారించి ఆక్రమణలకు గురైన చెరువు శిఖాలను గుర్తించి హద్దులు ఏర్పాటు చేయాలని ఆయా గ్రామాల రైతులు, ప్రజలు కోరుతూన్నారు.........కోర్టును ఆశ్రయించిన చెరువు చైర్మన్.... అక్రమణకు గురవుతున్న ఊర చెరువును కాపాడాలని కోరుతూ అదే గ్రామానికి చెందిన చెరువు మత్స్య పారిశ్రామిక సహకార సంఘం చైర్మన్ వంగ నాగరాజు కోర్టును ఆశ్రయించాడు. చెరువు శిఖంను కాపాడాలని 112025లో ఐకోర్టులో పిటిషన్ దాఖలాలు చేశాడు. దీంతో స్పందించిన న్యాయస్థానం 922015న ఊర చెరువు ఆక్రమణలు నిజమేనా, ఈ విషయంపై తుదిజాబితాను 22285 లోపు కోర్టుకు నివేదికను అందజేయాలని రెవిన్యూ అధికారులను కోరింది. దీంతో స్పందించిన రెవెన్యూ, ఇది గేషన్ అధికారులు సర్వే చేసి మొత్తం 22 మంది రైతులు సుమారు 50 ఏకరాలు అక్రమించుకున్నట్లు నివేదిక తయారు చేసి వారికి నోటీసులు జారీ చేశారు. కాని ఇంత వరకు ఆక్రమించుకున్న చెరువు శిఖంను మాత్రం రెవిన్యూ అధికారులు స్వాధీనం చేసుకోలేకపోయారు. త్వరలోనే స్వాధీనం చేసుకుంటాం.. తాసిల్దార్ సురగి సైదులు.. దర్శించర్లఊర చెరువు ఆక్రమణకు గురైందని దృష్టికి వచ్చింది. చెరువు శిఖం ఆక్రమించుకున్న వారికి నోటీసులు జారీ చేశాం. త్వరలోనే ఉన్న తాధికారుల దృష్టికి తీసుకవెళ్లి చెరువు శిఖం భూములను సర్వే చేయించి స్వాధీనం చేసుకుంటాం. ప్రభుత్వ స్థలాలను, చెరువు శిఖం భూములను అక్కమించుకున్నట్లు తేలితే వాలపై

# మట్టపల్లి కి పోటెత్తిన భక్తులు

### కన్నుల పండుగ నరసింహుని తిరు కళ్యాణ మహోత్సవం



మఠంపల్లి. మే 12. (ప్రభాతవార్త)

ప్రసిద్ద పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి తిరుకల్యాణ మహోత్సవం ఆదివారం అర్ధరాత్రి 12 గంటలకు బ్రహ్మశ్రీ బొర్రా వాసుదేవా చార్యులు ఆచార్యత్వమును దేవాలయ అర్చకులు ఆగమ శాస్త్ర పండితులచే స్వామివారి కల్యాణం అత్యంత వైభవ్వేతంగా





వేలాదిమంది భక్తుల నడుమ కన్నుల పండుగ నిర్వహించారు. యాదగిరిగుట్ట దేవాలయం నుండి వార్షికముగా ఆనవాయితీగా సమర్పించు పట్టు వస్త్రాలను యాద గిరిగుట్ట జిల్లా కలెక్టర్ మంత్రి ప్రగడ హనుమంతరావు యాదగిరిగుట్ట దేవస్థానం అనువంశిక ధర్మకర్త బి నరసింహమూర్తి స్వామి వారికి సమర్పించారు. కళ్యాణాన్ని తిలకించేందుకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి వేలాదిమంది భక్తులు ఆదివారం సాయంత్రానికి ఆలయానికి చేరుకొని కళ్యాణాన్ని తిలకించి తరించారు ముందుగా ఎదుర్కోళ్ల మహోత్స వ కార్యక్రమం కన్నుల పండుగ జరిగింది సోమవారం ఉదయం ఆలయంలో ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా క్యూలైన్లు ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరు స్వామి వారిని దర్శించుకునేలా అన్ని ఏర్పాట్లు చేశారు ఆలయ పాలకవర్గం వారు స్వామివారి ప్రసాదం ప్రతి ఒక్కరికి అందేలా ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి భక్తులకు అసౌకర్యం కలగకుండా ఏర్పాటు చేశారు దేవాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వివిధ కులాల అన్నదాన సత్రాలలో



భక్తులకు ఉచిత అన్నదానం ఏర్పాటు చేశారు సిమెంట్ పరిశ్రమలకు చెందిన యాజమాన్యాలు మంచినీరు మజ్జిగ ప్యాకెట్లతోపాటు అల్పాహారాన్ని భక్తులకు అందజేశారు కళ్యాణాన్ని తిలకించేందుకు వచ్చే భక్తులకు కోదాడ మిర్యాలగూడ తో పాటు ఆంధ్ర ప్రాంతం నుండి దాచేపల్లి పిడుగురాళ్ల బస్ స్టేషన్ల నుండి ప్రతి అర్ధగంటకు ఒక బస్సును ఏర్పాటు చేశారు, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిఐ జి చరమందు రాజు, ఎస్సై పి బాబు ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు ఉదయం 10 గంటలకు స్వామివారి గరుడ వాహన సేవ గ్రామంలో కన్నుల పండుగ వేలాది మంది భక్తుల నడుమ జరిగింది ఈ కార్యక్రమాలలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

# ట్రాక్టర్ యునియన్ నూతన కార్యవర్గం ఎన్నిక



నార్కట్‌పల్లి ప్రభాతవార్త మే 12

యల్లారెడ్డిగూడెం ట్రాక్టర్ యనియన్ నూతన కార్యవర్గంను సోమవారం ఎన్నుకున్నారు.ట్రాక్టర్ యూనియన్ నూతన అధ్యక్షులుగా మేడి రామలింగం (చిప్ప) ఉపాధ్యక్షులుగా ఎనుగుల నాగేష్ కార్యదర్శిగా దండు లింగస్వామి (కుయ్యం) మరియు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

# నరసింహ్మారెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే




నార్కట్‌పల్లి ప్రభాతవార్త మే 12

మండలంలోని సిరిపురం గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు సిరిగిరెడ్డి నర్సింహారెడ్డి అనారోగ్యంతో బాధపడుతు ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుం టుం డగా వారిని పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య వివరాలను అడిగి తెలుసు కున్నారు,త్వరగాఆరోగ్యంచేకూరాలనిఎమ్మెల్యేవేములవీరేశం ఆకాంక్షించారు.

# ప్రతి ఒక్కరూ సంస్కృతి, సంప్రదాయాలను గౌరవించాలి

త్రిపురారం.ప్రభాతవార్త:

ఆధునిక సమాజంలో గ్రామీణ ప్రాంతాలల్లోని ప్రజలందరూ పరస్పర అవగాహనతో భావితరాలకు దిక్సూచిగా ఉండే సంస్కృతి, సంప్రదాయాలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి అన్నారు. మండలంలోని కామారెడ్డి గూడెం గ్రామపంచాయతీ పరిధిలోని లక్ష్మీ ్మపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ కంఠమహేశ్వర స్వామి, నాభి శిల ( బొడ్రాయి ), సూరమాంబ వనం ఎల్లమ్మ,వనం మైసమ్మ, ముత్యాలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా నెలకొల్పిన ఆయా దేవత మూర్తుల విగ్రహాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో గ్రామ దేవతలతో పాటు, జీర్ణోదర ణ దేవాలయాల పునరుద్ధరణకు తమ వంతు సహకారం అందిస్తామన్నారు. యువత సామాజిక స్పృహతో సమాజ సేవ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో దిలీప్ కుమార్ రెడ్డి, బుర్రి రాంరెడ్డి,



నిడదవోలు ఏఎంసి వైస్ చైర్మన్ బు సి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచులు జొన్నలగడ్డ రమేష్ రెడ్డి, కలగాని శ్రవణ్ కుమార్, జనార్దన్ రెడ్డి, వెంకటరెడ్డి, నర్సింగ్ యాదగిరి, పరశురామ్ గౌడ్, నాగరాజు గౌడ్, మట్టయ్య మధుసూదన్ రెడ్డి, భాస్కర్ రెడ్డి,లింగస్వామి, రమేష్ చారి ప లువు రు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నేత్రపర్వంగా సాగిన వెంకటేశ్వర స్వామి కళ్యాణ వేడుకలు

త్రిపురారం. ప్రభాతవార్త:

కోరిన కోరికలు తీర్చే భక్తుల కొంగుబంగారమై విరసిల్లుతున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ వేడుకలు మండలంలోని బొర్రాయిపాలెం గ్రామంలో నేత్రపర్వంగా సాగింది. ఈ నెల 9 నుండి 14 వరకు నిర్వహించే శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం జరిగిన తిరు కళ్యా ణ మహో త్సవ వేడుక శ్రీ మాన్ ఠ య్యాల పణి కుమారాచార్యుల పంచాహ్నిక దీ క్షతో యాజ్ఞానిక నిర్వహణలో కమనీయంగా, రమణీయంగా ఆద్యాంతం ఆధ్యాత్మిక శోభ ఉట్టిపడేలా నిర్వహించారు. అశ్వవాహనం పై భజభజంత్రి లు, మేళ తాళాల మధ్య పల్లకిలో కళ్యాణమండపం చేరుకున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి కళ్యాణ మండపంలో భక్తజన సందోహం మధ్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్ ప్రత్యేక పూజలు.. శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవ వేడుకల్లో ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఆలయ మర్యాదలతో ఆతిథ్యమిచ్చి పూలమాలలు శాలువాలతో ఘనంగా



సన్మానించారు. అనంతరం దాతల సహకారంతో మహా అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. పురాతనమైన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో నిర్వహించే ఈ వేడుకలకు మండలంలోని పలు గ్రామాలతో పాటు, మిర్యాలగూడ దామరచర్ల నిడమనూరు తదితర మండలాల చెందిన అనేకమంది తరలివచ్చి వేడుకలను తిలకించారు. దీంతో గ్రామంలో బంధుమిత్రుల రాకతో పండుగ శోభన సంతరించుకొని ఆధ్యాత్మికతను ఉట్టిపడేలా చేసింది.

# మిర్యాలగూడ వార్త

## పోరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన రెవెన్యూ మంత్రి పొంగులేటి

మాడుగులపల్లి, మే 12ప్రభాత వార్త



మండలంలోని, పోరెడ్డి గూడెం గ్రామానికి చెందిన, రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వ్యక్తి గత సహాయకులు, పోరెడ్డి వెంకట్ రెడ్డి మాతృమూర్తి పోరెడ్డి రంగమ్మ ఇటీవల పర మపది ంచగా,విషయం తెలిసిన, రెవిన్యూ మంత్రి పొంగులేటి సోమవారం నాడు పోరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వారి వెంట మిర్యాలగూడ శాసన సభ్యులు బత్తుల లక్ష్మా రెడ్డి, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, మాడుగులపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గడ్డం వేణుగోపాల్ రెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు పుల్లెం ల నర్సింహా, వాంకు డోతూ యాదగిరినాయక్, తదితరులున్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల అందచేత

మాడుగులపల్లి, మే 12ప్రభాతవార్త

మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదేశాలమేరకు,మండలంలోని ఇందుగుల



గ్రామానికి చెందిన కట్టా మంజుల భర్త నాగిరెడ్డి, పందిరి రాధిక భర్త సైదులు లకు, ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన 120000 ఒక లక్ష ఇరవై వేల రూపాయల ( సీఎంఆర్ఎఫ్) చెక్కులను సోమవారం నాడు, ఇందుగుల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కళ్ళు శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా అందచేశారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి పేదల పాలిట వరం అని, ఆపద కాలం లో, ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న వారికి ఇది ఎంతో ఉపయోగ పడుతుందని తెలిపారు.కార్యక్రమం లో, మాజీ సర్పంచ్ కట్టా అనురాధ,శ్రీనివాస్ రెడ్డి, బాల్నే ఇంద్రారెడ్డి, సైదులు,తందారుపల్లి నాగరాజు, కొండలు, పాపకంటి యల్లయ్య, శ్రీనివాస్, తదితరులున్నారు.

# నేడు ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు

మిర్యాలగూడ, మే 12 ప్రభాతవార్త

ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు ఈనెల 13 నుండి 15 వరకు మిర్యాలగూడ మండలం తడకమళ్ల గ్రామంలోనిర్వహిస్తున్నట్లు సుదర్శన్ అన్న యువసేన కమిటి పేర్కొంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూప్రథమ బహుమతి రూ.30వేలు, ద్వితీయ రూ.25వేలు, తృతీయ- రూ.20వేలు, నాల్గవ బహుమతి18వేలు, ఐదవ బహుమతి రూ.15వేలు, అరవ బహుమతి రూ.13వేలు, ఏడవ బహు మతిరూ.10వేలు, 8వ బహుమతి 8వేలు, తొమ్మిదవ బహుమతి 6వేలు, పదవ బహుమతి 5వేలతో పాటుషీల్డ్ అందజేయనున్నట్లు తెలిపారు. ముఖ్యఅతిథులుగా మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్), ఎమ్మెల్సీ కేతావత్ శంకర్నాయక్లు పాల్గొనున్నట్లు తెలిపారు. ఈ క్రీడాపోటీలను మిర్యాలగూడ డిఎస్పికె.రాజశేఖర్రాజు, మిర్యాలగూడ సిఐ పిఎన్డి ప్రసాద్, గ్రామీణ ఎస్ఐ ఎం.లక్ష్మయ్య, మిర్యాలగూడ మండలకాంగ్రెస్ నాయకులు గుండు నరేందర్, గ్రామశాఖ అధ్యక్షులు చనగాని సైదులు ప్రారంభించనున్నట్లు తెలిపారు.పూర్తి వివరాలకు అహ్మద్ సెల్: 9010390650, లెనిన్బాబు 8186099 504, చిన్నారి- 9010663 604,నాగేందర్-7095733357లను సంప్రదించాలన్నారు.

## మీడియా ఇంచార్జిగా రావిరాల శ్రీనివాస్

మిర్యాలగూడ, మే 12 ప్రభాతవార్త



అఖిలభారత పద్మశాలి నిత్య అన్నదాన సత్రం మట్టపల్లి క్షేత్రం మీడియా విభాగం ఇంచార్జిగా మిర్యాలగూడ పట్టణానికి చెందిన రావిరాల శ్రీనివాస్ నియావ ుకమైనట్లు సోమవారం తెలిపారు .ఈ మేరకు అధ్యక్షుడిగా చిన్నం వీరమల్లు, ఉపాధ్యక్షులుగా రావి ాలు వెంకటేశ్వర్లు, సహాయకా ర్యదర్శిగాముసిని ప్రసాద్లు నియమితులైనట్లు తెలిపారు. నూతన కమిటి సభ్యులు మాట్లాడుతూ అలయానికివచ్చే పద్మశాలి కులబాంధవులకు పూర్తి సౌకర్యాలు కల్పిస్తామని పేర్కొన్నారు.

## బిజెపి పార్టీ వన్టౌన్ కార్యవర్గం ఎన్నిక

మిర్యాలగూడ, మే 12 ప్రభాతవార్త

బిజెపి పార్టీ మిర్యాలగూడ పట్టణ వన్టౌన్ నూతన కార్యవర్గాన్ని సోమవారం జిల్లా పార్టీఅధ్యక్షులు నాగం వర్షిత్రెడ్డి ప్రకటించారు. ఉపాధ్యక్షులుగా పోరెడ్డి శ్రీనివాస్రెడ్డి, అశోక్, రవి,జనాబాయి, ప్రధానకార్యదర్శులుగా వెంకటరమణ, రాజిరెడ్డి, సభ్యులు మల్లేష్, వెంకటేష్, చంద్రకళ,వజ్రమ్మ తదితరులు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీనియర్ నాయకులు సాధినేనిశ్రీనివాస్రావు, బంటు సైదులు, పురుషోత్తంరెడ్డి, బంటు సైదులు, తుమ్మలపల్లి హన్మంతరెడ్డి,అశోక్రెడ్డి, వన్టౌన్ అధ్యక్షులు బంటు గిరిల అధ్వర్యంలో పార్టీని బలోపేతానికి కృషి చేస్తామన్నారు.

## హౌసింగ్ బోర్డ్ కాలనీలో స్పీడ్ బ్రేకర్ లు ఏర్పాటు

భువనగిరి రూరల్ మే 12 ప్రభాతవార్త

:భువనగిరి మున్సిపల్ పరిధిలోని 10వ వార్డు హౌసింగ్ బోర్డ్ కాలనీలో సోమవారం స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పిసిసి ప్రధాన కార్యదర్శి ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ గత వారం అనుకోకుండా అతివేగంతో ఒక చిన్నారి ప్రాణం బలి కావడం దురదృష్టకరమని అన్నారు. వార్డు ప్రజల విజ్ఞప్తి మేరకు ప్రమాదాల నివారణకై స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయాలని భువనగిరి మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లగా స్పందించిన మున్సిపల్ కమిషనర్ రామలింగం ఆదేశాలతో సోమవారం స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పడిగెల ప్రదీప్, వార్డు అధ్యక్షులు అమానాతుల్ల, సీనియర్ సిటిజెన్లు జిట్టా యాదిరెడ్డి, భూపాల్ రెడ్డి, సైదుల్ రెడ్డి, మిత్తింటి నారాయణ, దేవరంగుల కవిత, రిటైర్డ్ ఎస్సై చంద్రశేఖర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శేఖర్,తదితరులు పాల్గొని పనులని పర్యవేక్షి ంచారు.



## అద్వితీయమైన సేవ నిర తకి నిదర్శనం నర్సింగ్ సేవలు

త్రిపురారం. ప్రభాతవార్త:



మానవసేవే మాధవసేవ లక్ష ్యంగా వైద్యులకు సమానంగా రోగులకు వైద్య సేవలందించే నర్సుల సేవలు అద్వితీయమైన సేవా ని రతికి నిదర్శనమని మండల వైద్యాధికారి డాక్టర్ మాలో త్ సంజయ్ అన్నారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం నిర్వహించిన ప్రపంచ నర్సుల దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన వైద్య వృత్తికి దైవంగా భావించి రోగులకు సేవలు అందించే నర్సులను గౌరవించాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్ వై జర్ కమలమ్మ, సిబ్బంది పుట్టా గోపాల్ రెడ్డి, లె ల్లెందుల నళీ నీకాంత్, ఏఎన్ఎంలు నూర్జహాన్, రాములమ్మ, వీణ, లలిత తదితరులున్నారు.

# కల్మలచెరువులో ఘనంగా నరసింహస్వామి కళ్యాణం

*గరిడేపల్లి, మే 12, ప్రభాతవార్త :* మండలంలోని కల్మలచెరువు గ్రామంలో సోమవారం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. స్వామి వారి కళ్యాణం సందర్భంగా వేకువ ఝాము నుంచి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్తుల సహకారంతో స్వామివారి కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం నరసింహ స్వామి కళ్యాణాన్ని అత్యంత వైభవంగా గ్రామస్తులు నిర్వహిస్తారు. ఈ సంవత్సరం



కూడా స్వామివారి కళ్యాణాన్ని నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. పెద్ద సంఖ్యలో పాల్గొన్న ప్రజలకు భక్తులకు అవసరమైన వసతులను కల్పించారు. వేసవికాలం కావడంతో భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా దేవాలయం



కమిటీ ఆధ్వర్యంలో అవసరమైన చర్యలు తీసుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు, భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పోరాటనారి, అలుపెరగని కమ్యూనిస్ట్ మహిళ నాయకురాలు కన్నమ్మ

*హుజూర్‌నగర్‌టౌన్ మే 12 ప్రభాతవార్త* భూమి కోసం, భుక్తి కోసం తెలంగాణలో దొరల నిజాం నిరంకుశ పరిపాలనకు వ్యతిరేకంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పాల్గొన్న వీరనారి, అలుపెరగని కమ్యూనిస్ట్ మహిళ నేత దివంగత కా మైద్ పశ్య కన్నమ్మ అని సిపిఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ, రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, ప్రెస్ అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాసరెడ్డిలు అన్నారు. సోమవారం పశ్య కన్నమ్మ సంతాపసభ హుజూర్‌నగర్ పట్టణంలోని ప్రియదర్శినీ డిగ్రీ కళాశాలలో నిర్వహించగా వారు పాల్గొని మాట్లాడుతూ పాత తాలుకా హుజూర్‌నగర్‌తోపాటు ఉమ్మడి నల్లగొండజిల్లాలో తొలి తెలంగాణ పోరాటంలో



పశ్య కన్నమ్మ భర్త పశ్య రాంరెడ్డి, సోదరుడు దొంతిరెడ్డి శంభిరెడ్డిలతో కలిసి పోరాటం చేశారని కొనియాడారు. నిజాన్ని నిక్కచ్చిగా మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో ఎవ రినీ నిర్బంధాలను లెక్కచేయని, భయపడని తత్వం పశ్య కన్నమ్మలో కనపడిందన్నారు. ఆమె పోరాటం, ఆశయాలు నేటి తరాలు ఆదర్శంగా తీసుకొని కమ్యూనిస్ట్ పార్టీ బలోపేతం కృషి చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ సంతాపసభలో సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాళ్లు పశ్యపద్మ, అక్కినేని వనజ, జాతీయ మహి ళ కార్యదర్శి రజిని, రాష్ట్ర నాయకులు దొడ్డా నా రా య ణ రా వు, గ న్నా చ ంద్రశేఖర్, ప్రసాద్, భాగం హేమంతరావు, ఉస్తేల సృజన, విజయలక్ష్మి, గంగాభవాని, మామిడి వెం కటేశ్వర్లు, ఎల్లావుల రాములు, గుండు వెంకటేశ్వర్లు, ప్రజానాట్య మండలి కళాకారుడు గోపనబోయిన వెంకటేశ్వర్లు, ధూళిపాలధనుంజయనాయుడు, రిటైర్డ్ చరిత్ర అధ్యాప కులు అర్వపల్లి రంగారావు, ప్రసాద్, నాగారపు పాండు, ప్రముఖులు పాల్గొని కన్నమ్మ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు.

## శుభ్రత పాటించని హోటళ్లకు జరిమానా



*హుజూర్‌నగర్‌టౌన్ మే 12 ప్రభాతవార్త* హుజూర్‌నగర్ పట్టణంలోని గ్రంథాలయం సమీపంలో ఉన్న అప్పారావు హోటల్, వసుంధర హోటల్, న్యూ అప్పారావు, రాజేశ్వరి హోటల్స్‌ను మున్సిపల్ శానిటేషన్ అధికారులు సోమవారం తనిఖీ చేసి నిల్వ ఉన్న ఆహార పదార్థాలు ఏమైనా ఉన్నాయా అని పరిశీలించారు. ఈ సందర్భంగా అప్పారావు హోటల్‌లో నిల్వ ఉన్న నాలుగు మజ్జిగ ప్యాకెట్లు, వసుంధర హోటల్, న్యూ అప్పారావు హోటల్స్‌లో 200 ప్లాస్టిక్ కవర్లు దొరకడంతో రూ.500లు పెనాల్టి వేశారు. నిల్వ ఉన్న ఆహార పదార్థాలను ఉపయోగించరాదని, హోటల్ వంటగదులు శుభ్రంగా ఉంచాలని ఈ సందర్భంగా అధికారులు హోటల్ యజమానులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ మెరిగ అశోక్, వార్డు ఆఫీసర్ అశోక్, లక్ష్మి, సీతారాములు, ఇతర మున్సిపల్టీ అధికారులు పాల్గొన్నారు.

## మున్సిపల్ సిబ్బంది ఆకస్మికతనిఖీలు

### పారిశుద్ధం పాటించని దుకాణాలకు జరిమానాలు

*నేరేడుచర్ల మే 12 ప్రభాతవార్త*



నేరేడుచర్ల మున్సిపాలిటీ అధికారులు సోమవారం పట్టణ పరిధిలోని పలు బేకరీలు, దుకాణాలు, హోటళ్లలో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. పారిశుద్ధం పాటించని పలు యాజమాన్యాలకు జరిమానాలు విధించారు. మున్సిపల్ కమిషనర్ యడవల్లి అశోక్ రెడ్డి ఆదేశాల మేరకు మేనేజర్ యాకూబ్ పాషా సిబ్బందితో కలిసి రిలయన్స్ స్మార్ట్ తో పాటు పలు హోటళ్ల బేకరీలను పరిశీలించారు. పారిశుద్ధం పాటించకుండా నిరక్ష్యం వహిస్తున్న వారి వద్ద నుండి ఒక్కొక్కరికి రూ.500 జరిమానా విధించారు. పారిశుధ్యం పాటించకుండా ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడితే చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ తనిఖీ లలో శానిటరీ ఇన్స్పెక్టర్ షరీఫ్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ ప్రవీణ్ వార్డు అధికారులు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## 20న గ్రామీణ బందును జయప్రదం చేయండి



*గరిడేపల్లి, మే 12, ప్రభాతవార్త :* ఈనెల 20న దేశవ్యాప్తంగా ఐక్య కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి మందారి డేవిడ్ కుమార్ కోరారు. మండలంలోని వెలిదండ గ్రామంలో నాగన్న అధ్యక్షతన సోమవారం జరిగిన సిపిఐ (ఎం ఎల్) న్యూ డెమోక్రసీ హుజూర్నగర్ డివిజన్ ప్రజాసంఘాల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సార్వత్రిక సమ్మెలో భాగంగా సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్ కె ఎం) ఆధ్వర్యంలో గ్రామీణ భారత్ బంద్ ను నిర్వహించాలని కోరారు. సంఘటిత, అసంఘటిత రంగ కార్మికులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు. కార్మికులకు నాలుగు లేబర్ కోడ్ ను రద్దు చేయాలని, కనీస వేతనం 26,000 ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ పరిశ్రమల అమ్మకాలను ఆపాలని, కాంట్రాక్ట్ విధానాన్ని రద్దు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. రైతులకు మద్దతు ధర పై ప్రత్యేక చట్టం చేయాలని, పాత అప్పులను రద్దు చేయాలని, దీంతో పాటు రైతులకు నష్టం కలిగించే అమెరికా వాణిజ్య ఒప్పందాన్ని రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పని రోజులు 200కు పెంచాలని, రోజు కూలి 600 రూపాయలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇటువంటి కార్మికుల సమస్యలపై మే 20న జరిగే సార్వత్రిక సమ్మె గ్రామీణబందు కు పెద్ద ఎత్తున కార్మికులు రైతులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు కోర్సు లక్ష్మయ్య, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు కామల్ల నవీన్, అరుణోదయ జిల్లా అధ్యక్షులు ఉదయగిరి, ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి నరసింహ రావు, పి వై ఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రవి తో పాటు కామల్ల శ్రీను, మేకల కనకారావు, అంజయ్య, నరేష్ తదితరులు పాల్గొన్నారు.




## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నమయ్య జయంతి



*నేరేడుచర్ల మే 12 ప్రభాతవార్త* తెలుగు పద కవితా పితామహుడు అన్నమయ్య జయంతిని, బుద్ధ పూర్ణిమ సందర్భంగా సోమవారం నేరేడుచర్ల లయన్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నమయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి, నంతరం పోటీల్లో గెలుపొందిన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జిలకర రామస్వామి. డిస్ట్రిక్ట్ చైర్మన్ బట్టు మధు, ప్రధాన కార్యదర్శి గుండ్రెడ్డి సైదిరెడ్డి, కోశాధికారి యూసుఫ్, సభ్యులు గుండా సత్యనారాయణ రెడ్డి, కే సూరిబాబు, లాయర్ విశ్వనాథం, తక్కెళ్లపల్లి నాగార్జున, ఉపాధ్యాయులు యాదగిరి, నగేష్, నాగమణి, బాలు తదితరులు పాల్గొన్నారు

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

*నేరేడుచర్ల మే 12 ప్రభాతవార్త:* నేరేడుచర్లమండలంలోని దిర్శించర్ల 33/11 కేవిసబ్ స్టేషన్ పరిధిలోని 11 కేవి ఫీడర్ క్రింద నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ ఇంచార్జీ ఏఈ వందిరి శ్రీనివాస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఫీడర్ పరిధిలోని విద్యుత్ లైన్ల క్రింద ఉన్న చెట్ల కొమ్మల తొలగింపులో భాగంగా ఉదయం 7 గంటల నుంచి 10 గంటల వరకు విద్యుత్ సరఫరాలో నిలిపివేస్తున్నట్లు తెలిపారు. కావున వినియోగదారులు సహకరించాలని కోరారు.

## శ్రీ గోపయ్య సమేత లక్ష్మీ తిరుపతమ్మ అమ్మవారి కళ్యాణం

*హుజూర్ నగర్ టౌన్, మే 12, ప్రభాతవార్త :*



పట్టణంలో ఒకటో వార్డు పరిధిలో వద్దనాల చెరువులో ఆతుకూరి వెంకటప్పయ్య వ్యవసాయ క్షేత్రంలో వెలసి ఉన్న శ్రీ గోపయ్య సమే త శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ అమ్మ వారి కళ్యాణ మహోత్సవం సోమవారం అంగరంగ వైభవంగా కన్నుల పండుగ గా నిర్వహించారు. కళ్యాణానికి ముందుగా మేళ తాళాల తో డప్పుల మోతలతో ఊరేగింపు నిర్వహించి అనంతరం స్వామి వారి కళ్యాణం పురోహితులు ఆతుకూరి సందీప్, గోపిలచే జరిపిం చారు. భక్తులకు తీర్థ ప్రసాదాల తో పాటు 1000 మంది కి అన్నదానం నిర్వహించారు. ఈ కార్య క్రమంలో కమిటీ సభ్యులు చావా ప్రసా ద్, జక్కుల శంబయ్య, తండు ప్రసాద్ జక్కుల లింగయ్య, రాజ మల్లు, తండు శీను, ఆతుకూరి మల్లయ్య వెంకటేష్, పాల్గొన్నారు.

## 14న దివ్యాంగుల శిబిరం

*హుజూర్‌నగర్‌టౌన్ మే 12 ప్రభాతవార్త* ఈనెల 14న నియోజకవర్గంలోని 7 మండలాల దివ్యాంగులకు హైద్రాబాద్‌కు చెందిన అలింకో సంస్థ ద్వారా దివ్యాంగుల ఉచిత పరికరాలు ఇచ్చేందుకు ప్రత్యేక క్యాంప్ నిర్వహిస్తున్నట్లు దివ్యాంగుల సంఘం నాయకులు ఇందిరాల పిచ్చయ్య, పొనుగుపాటి లక్ష్మణ్‌రావు, రూపారాణిలు సోమవారం తెలిపారు. ఈ శిబిరంలో దరఖాస్తు చేసుకునేందుకు అన్ని మండలాల దివ్యాంగులు తమ వైకల్యం తెలిపే సర్టిఫికెట్, ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు, ఫొటోలు, ఆదాయ ధృవీకరణపత్రం తీసుకొని రావాలని కోరారు. నియోజకవర్గంలోని వికలాంగులు ఈ ఉచిత పరికరాలు అందించే దుకు నిర్వహిస్తున్న శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# అంగరంగ వైభవంగా శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం

*తుర్కపల్లి, మే 12 ప్రభాత వార్త*

త్తుర్కపల్లి మండలం వెంకటాపురం గ్రామంలోని స్వయంభు వెంకటగిరి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో సోమవారం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం కళ్యాణోత్సవంలో భాగంగా అమ్మవారిని, స్వామి వారిని ఎదురుకోలు కార్యక్రమాన్ని నిర్వహించి కళ్యాణ మండపానికి తీసుకొని వచ్చి వేద బ్రాహ్మణులు వేదమంత్రోచ్చరణాలతో కళ్యాణ తంతును కమనీయంగా నిర్వహించారు. అనంతరం అమ్మవారికి భక్తులు ఒడిబియ్యాన్ని సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. సాయంత్రం శ్రీ రామ భక్త భజన మండలి మల్లాపురం, శ్రీ శివరామకృష్ణ భజన మండలి వేల్పు పల్లి వారిచే భజన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం రథోత్సవం, స్వామి వారి సేవ, ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో స్వామివారికి పట్టు



వస్త్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వంశ పారంపర్య పూజారి రమాకాంత్ శర్మ, దేవాలయ కమిటీ సభ్యులు కల్లూరి వాసుదేవ రెడ్డి, గుంటి మహేష్ యాదవ్, కల్లూరి శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ కల్లూరి ప్రభాకర్ రెడ్డి, వెంకట నరసింహారెడ్డి, వేముల దశరథ, పల్లెపాటి కరుణాకర్, చంద్రహాస్, కొండపాక మహేష్, కర్రే రాజ్ కుమార్, ఉపేందర్, కరుణాకర్, చిలువేరు రవి ,చిన్న నరసింహారెడ్డి, ఆరుట్ల ఉదయ్ రెడ్డి, అన్నదాతలు కల్లూరి జగన్మోహన్ రెడ్డి, కల్లూరి సతీష్ రెడ్డి ,గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కల్యాణోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ..... శ్రీ లక్ష్మీ నరసింహస్వామి కల్యాణోత్సవంలో ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఐలయ్య



దంపతులు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, ముఖ్యమంత్రి చీఫ్ పి ఆర్ ఓ బోరెడ్డి అయోధ్య రెడ్డి లు పాల్గొని స్వామివారికి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి యాదగిరిగుట్ట దేవస్థానం వారు సమర్పించిన తలంబ్రాలు, పట్టు వస్త్రాలు, పూలదండలను అందజేశారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యగౌడ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సుధ గాని హరి శంకర్ గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి, మాజీ ఎంపీపీలు బోరెడ్డి రామ్ రెడ్డి, బబ్బురి రవీంద్రనాథ్ గౌడ్, నాయకులు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి ,ఏశ బోయిన రాజయ్య, డాక్టర్

# స్పందించిన అధికారులు.. డబ్బులు రికవరీ..

## వార్త" ప్రభావం

**. కొనుగోలు కేంద్రం నుంచి లారీ తొలగింపు..... పునరావృతమైతే కేసులు నమోదు చేసున్నట్లు హెచ్చరించిన ఏవో పద్మ**

*రాజాపేట, మే 12 ప్రభాతవార్త*

ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతుల నుంచి వెయిటింగ్ చార్జి పేరున వసూలు చేసిన డబ్బులను రికవరీ చేసి సోమవారం వ్యవసాయ అధికారిని పద్మజ రైతుకు అందజేశారు. బాల నర్సయ్య కొలనుపాక (లారీ నెంబర్ ఎ. పి.16టీవై1839 ) ధాన్యం కొనుగోలు కేంద్రాలలో నడవకుండా తొలగించినట్లు తెలిపారు. సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ధాన్యం



కొనుగోలు కేంద్రాలలో జరుగుతున్న అవినీతిని అదివారం "వార్త" జాతీయ దినపత్రిక ద్వారా బయట పెట్టగా అధికారులు స్పందించి మోసపోయిన రైతుకు వ్యవసాయ అధికారి పద్మజ రైతు రాజం సత్యనారాయణకు 1500 రూపాయలు లారీ డ్రైవర్ నుంచి రికవరీ చేసి అందజేశారు. అనంతరం వ్యవసాయ అధికారిని మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రంలో కాంటా కాగానే ఎన్ని బస్తాలు కాంటా అయ్యాయనే రసీదు ఇవ్వాల్సి ఉండగా ఇవ్వకుండా నిరక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వెంటనే మార్చుకోవాలని సిబ్బందిని హెచ్చరించారు. కాంట రసీదు ఉన్న తర్వాత ఎలాంటి కోతలు విధించరాదని అలా విధిస్తే కలెక్టర్ కు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. మరోసారి ఇలాంటి సంఘటనలు పునరావృతమైతే లారీ డ్రైవర్ల పై కేసు నమోదుకు సిఫారసు చేయనున్నట్లు చెప్పారు. స్పందించిన అధికారులకు సిపిఐ మండల కార్యదర్శి చిగుర్ల లింగం కృతజ్ఞతలు తెలుపుతూ రైతుల పట్ల నిరక్ష్యంగా వ్యవహరించడం తగదు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ ఆంజనేయులు, రఘుపాల్, గోపగాని యాదగిరి, రైతులు ఉన్నారు.

## భూమి వాపసు ఇప్పించండి

*రాజాపేట, మే 12 ప్రభాతవార్త*



తన కొడుకుకి చేసిన భూమి మళ్ళీ నాకు రిటర్న్ చేయించాలని యాదాద్రి కలెక్టర్ కార్యాలయం ప్రజావాణిలో సోమవారం మండలంలోని కుర్రారం గ్రామానికి చెందిన మహిళ వేడుకొన్నది. వివరాల్లోకి వెళ్తే రాజపేట మండలం కుర్రారం గ్రామానికి చెందిన బొంగోని అండమ్మ సర్వేనెంబర్ 69/లు లో 1.03గుంటలు భూమిని తన కుమారుడు బొంగోని కనకయ్యకు తనని పోషిస్తానని నమ్మిస్తే రిజిస్ట్రేషన్ చేసినట్లు తెలిపింది. నేను రిజిస్ట్రేషన్ చేసిన తర్వాత తనను పలు రకాలుగా భౌతికంగా మానసికంగా శారీరకంగా హింసలు పెడుతూ వేధిస్తున్నాడని తిండి కూడా పెట్టడం లేదని వెంటనే తన భూమి తనకు రిటర్న్ చేయించేందుకు కృషి చేయాలని ఫిర్యాదులో వేడుకున్నది.

## మృతిని కుటుంబానికి వెంకటేష్ ఆర్థిక సాయం

*రాజపేట, మే 12 ప్రభాతవార్త*

దూది వెంకటాపురం గ్రామానికి చెందిన ఎండి మైబు మరణించగా కుటుంబానికి సోమవారం ఇరుగదిండ్ల వెంకటేష్ (ఏసు) 5000 రూపాయల ఆర్థిక సాయం చేసి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు. వెంకటేష్ ను పలువురు అభినందించారు.

## భద్రాచల కళ్యాణ అక్షింతల పంపిణీ

*రాజాపేట, మే 12 ప్రభాతవా ర్త*

రాజాపేట మండల కేంద్రంలోని మహిమాన్విత శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో భద్రాచల శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ అక్షింతల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ అక్షింతల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఆలే ట్రస్ట్ శాశ్వత గౌరవ అధ్యక్షులు నంగునూరు చంద్రశేఖర్ పర్యవేక్షణలో ట్రస్టు అభివృద్ధి సేవా కమిటీ



సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. భద్రాచల స్వామివారి కల్యాణ అక్షింతలు లభించడం సంతోష కరమని సంవత్సర కాలం పాటు ఇట్టి అక్షింతలతో విశేష కార్యక్రమాలు పండుగ సందర్భాలలో

## కన్నతల్లి లాంటి ఉన్న ఊరు రుణం తీర్చుకోవడం అభినందనీయం



*రాజాపేట, మే 12 ప్రభాతవార్త*

ఉన్న ఊరు కన్న తల్లి లాంటిది అంటారు, ఆ రుణం తీర్చుకునేందుకు అందరికీ అవకాశం రాదు, అవకాశం వచ్చిన వినియోగించుకోవడంలో ముందుకు వచ్చినవారు బహు కొద్ది మంది ఉంటారు. అందులో కానుగంటి నరసింహారెడ్డి పద్మ దంపతులు ముందంజలో నిలిచారు. తమ వంతు సమాజానికి సేవ చేయాలనే విశాల దృక్పథంతో రఘునాధ పురం గ్రామానికి చెందిన కానుగంటిదంపతులు సోమవారం కలెక్టర్ హనుమం తరావు ను స్వయంగా కలిసి ప్రభుత్వం స్థలాన్ని కేటాయించగలిగితే తమ వంతు బాధ్యతగా హాస్పిటల్ నిర్మించేందుకు చర్యలు తీసుకుంటా మన్నారు. కలెక్టర్ ఆ దంపతులిద్దరిని సన్మానిస్తూ సమాజ సేవ చేసేందుకు ముందుకు రావడం గర్వకారణంగా ఉందని, తప్పనిసరిగా సహకారం అందించగలమని ఇదే రీతిలో దాతలు స్ఫూర్తినందుకొని ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు.

# యాదగిరి గుట్ట




## స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి జెండాను ఎగురవేయాలి



*తుర్కపల్లి ,మే 12 ప్రభాత వార్తా*

స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి జెండా ఎగురవేయాలని ఆలేరు అసెంబ్లీ కన్వీనర్ చిరిగే శ్రీనివాస్ అన్నారు. సోమవారం బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మండల కమిటీ సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇటీవల మరణించిన భారత జవాన్ మురళి నాయక్ కు నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత్, పాకిస్తాన్ యుద్ధంలో దేశ ప్రధానిగా మోడీ ఉన్నారు కాబట్టి దేశ ప్రజలు గుండెల మీద చేతులు పెట్టుకొని నిద్ర పోతున్నారని అన్నారు .భారత సైనికులకు పూర్తి స్వేచ్ఛని ఇచ్చి మన భారత సైన్యం యొక్క శక్తిని ప్రపంచానికి చాటి చెప్పారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు యాటపెంటయ్య, మాజీ మండల అధ్యక్షులు శత్రు నాయక్, లక్ష్మీనారాయణ, కందుకూరి చలమయ్య, నరేంద్ర నాయక్, ఆకుల రమేష్, ఆకుల సైదులు, చాంద్ పాషా, జక్కుల వెంకటేష్, ఆంజనేయులు, బొల్లు నరసింహ, మోత్కుపల్లి బిక్షపతి, రమేష్ నాయక్, రాము నాయక్, ఆకుల భాస్కర్, చిలుకూరి రమేష్, గోనే కృష్ణ, రాగుల శేఖర్, పాముల రవి, రామచంద్రన్ ,ఆకుల శ్రీనివాస్, కందుకూరి వేణు, భాను ,పాముల ప్రవీణ్ కుమార్, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## విజయ్ కుమార్‌కు ప్రొఫెసర్‌గా పదోన్నతి



*ఆలేరు, మే 12 ప్రభాత వార్త*

శర్బనాపురం గ్రామానికి చెందిన డాక్టర్ కందుల విజయ్ కుమార్‌కు ప్రొఫెసర్ గా పదోన్నతి లభించింది. హైదరాబాదులోని ఖైరతాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ అసోసియేట్ ప్రొఫెసర్‌గా ప్రస్తుతం విధులను నిర్వహిస్తున్న విజయ్ కుమార్ కు ప్రొఫెసర్ గా పదోన్నతి కల్పిస్తూ ప్రభుత్వ కళాశాల విద్యా కమీషనర్ ఉత్తర్వులను జారీ చేశారు. విజయ్ కుమార్ తన ప్రాథమిక విద్యను శర్బనాపురం, కొల్లూరు ప్రభుత్వ ప్రాథ మిక పాఠశాలల్లో, ఆరు నుండి పదవ తరగతి వరకు ఆలేరు జడ్పీ హైస్కూల్లో పూర్తి చేశారు. హైదరాబాద్‌లోని మలక్ పేట్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్, నారాయణగూడ భవాన్స్ న్యూ సైన్స్ కళాశాలలో డిగ్రీ, ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాలలో ఎం ఏ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ చదివారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్‌లో పీహెచ్ డి పూర్తి చేసి డాక్టరేట్ అందుకున్నారు. అనంతరం అసిస్టెంట్ ప్రొఫెసర్ గా ఉద్యోగంలో చేరి హైదరాబాద్ భవాన్స్ న్యూ సైన్స్, సిటీ కాలేజీలలో విధులను నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ గా, అకడమిక్ కోఆర్డినేటర్ గా, యు జి సి కోఆర్డినేటర్ గా ఆయా కళాశాలల్లో బాధ్యతలను కూడా చేపట్టి సమర్థవంతంగా నిర్వహించారు. 25 సంవత్సరాల బోధన అనుభవం కలిగిన విజయకుమార్ నిరంతర విద్యారంగ కృషికి గుర్తింపుగా ప్రొఫెసర్ పదోన్నతి లభించింది. శర్బనాపురం గ్రామంలో బుచ్చయ్య, పెంటమ్మ దంపతులకు జన్మించి, పేదరికంతో ఎన్నో కష్టనష్టాల ను ఎదుర్కొని విద్యనే అభివృద్ధికి సాధనంగా ఎంచుకొని బహుముఖ కృషితో రాణించి ప్రొఫెసర్ స్థాయికి ఎదిగిన డాక్టర్ విజయ్ కుమార్ ను పలువురు ప్రజా ప్రతినిధులు, విద్యావేత్తలు, యువజన, స్వచ్ఛంద, ప్రజా సంఘాల ప్రతినిధులు, గ్రామస్తులు అభినందించారు.

## శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలి

*ఆలేరు మే 12 ప్రభాతవార్త*

ప్రభుత్య పాఠశాలలో వేసవి శిక్షణ శిబిరాలను సద్వియంగం చేసుకోవాలని మండల విద్యాధికారి ఎర్ర లక్ష్మి కోరారు. సోమవారం ఆమె మాట్లాడుతూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆలేరు, కొలనుపాక, శారజీపేట, పాఠశాలలో ఇండోర్, అవుట్ డోర్ క్రీడలు, స్పోకెన్ ఇంగ్లీష్, చిత్రలేఖనం, విభాగాలలో 6వ తరగతి నుండి 9వ తరగతి పూర్తి చేసుకున్న

# కమ్యూనిస్టులు ఐక్యం కావాలి

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*

కమ్యూనిస్టులు ఐక్యం కావాలని, అమరవీరుల ఆశయ సాధన కోసం ప్రజా పోరాటాల నిర్మాణమే ఏకైక మార్గమని ఎం సిపిఐ (యు ) జాతీయ ప్రధాన కార్యదర్శి మద్ది కాయల అశోక్ ఓంకార్, సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి లు అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా ఆత్మకూరు (యస్) మండలం ఏపూరు గ్రామంలో సిపిఎం మండల కార్యదర్శి కామ్రేడ్ అవిరె అప్పయ్య అధ్యక్షతన ఏపూరు ఎర్రజెండా ముద్దు బిడ్డ వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ శతజయంతి వార్షికోత్సవం సందర్భంగా ఆయన సొంత గ్రామం ఏపూరు నుండిఅమర జ్యోతి ప్రారంభ సభ జరిగింది. ఈ కార్యక్రమంలో ఎం సిపిఐ (యూ) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి, ఓంకార్ పెద్ద కుమారుడు మద్ది కాయల సుధాకర్, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, ఎం సిపిఐ( యూ) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వరికుప్పల వెంకన్న, వస్కుల మట్టయ్య, జిల్లా కార్యదర్శి షేక్ నజీర్, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు, కోట గోపి, సిపిఎం జిల్లా కమిటీ



సభ్యులు దండ వెంకటరెడ్డి, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, ధనియాకుల శ్రీకాంత్, వేల్పుల వెంకన్న, వీరబోయిన రవి, బెల్లంకొండ సత్యనారాయణ, ఓంకార్ కోడలు మద్ది కాయల ప్రభావతి, ఎం సిపిఐ (యూ)నాయకులు వస్కుల సైదమ్మ, ఏపూరి సోమన్న, నక్క శ్రీనివాస్, పోతుగంటి కాశి, సిపిఎం సీనియర్ నాయకులు అబ్బ గాని బిక్షం సిపిఎం మండల కమిటీ సభ్యులు సాన బోయిన ఉపేందర్, నూకల గిరి ప్రసాద్ రెడ్డి, వరికుప్పల మహేష్ , ఎరుకలి నాగరాజు, నాయకులు యాతాకుల వెంకన్న, న్యూ డెమోక్రసీ నాయకులు సూదగాని వెంకన్న, జిలేరు, ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు బచ్చల కూర రాంబాబు, కాంపాటి శ్రీను, శ్రీకాంత్, పిడమర్తి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# మే 16 న మారోజు వీరన్న వర్ధంతిని విజయవంతం చేయాలి

*తుంగతుర్తి. మే 12.ప్రభాతవార్త.*

వీరన్న వర్ధంతిని విజయవంతం చేయాలని ఉద్యమ నాయకు డు మట్టపల్లి సంతోష్ అన్నారు.సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నాడు దేశంలో కుల గణన జరగాలని అప్పుడే జనాభా దామాషా ప్రకారం మేమెంతో మా కంత వాటా సాధించు కో గలిగిన వారమవుతామని అన్నారు .సుప్రీంకోర్టు విధించిన 50 శాతం సీలింగ్ ఎత్తివేయాలని అన్నారు.మేము ఎంతో మాకు అంత వాటా సాధన ,కుల పోరాట సంఘాల నుస్థాపించి ఒక కుల వర్గ సిద్ధాంతాన్ని రూపొందించిన మారోజు వీరన్న వర్ధంతిని విజయవంతం చేయాలని అన్నారు .మారోజు వీరన్న కుల గణన జరగాలని చెప్పిన మాటలు నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆలంబిస్తున్నాయని అన్నారు .మారోజు వీరన్న చేసిన పోరాటాల కృషి , తన స్ఫూర్తితో తెగించి కొట్లాడిన బీసీ ఉద్యమకారుల వల్ల 2014లో తెలంగాణ రాష్ట్రం సహకారమైందని అన్నారు .మారోజు వీరన్న తనతో పాటు గొల్ల కురుమ ,డోలు దెబ్బ మోగించిన బెల్లి లలితక్కలను తెలంగాణ మర్చిపోలేని పోరు బిడ్డలని అన్నారు. వీరిద్దరిని సీమాంధ్ర పాలకులు తమకు మనుగడకు ముప్పుగా భావించి బూటకపు ఎన్కౌంటర్లో వీరన్న , బెల్లీ లలితను కిడ్నాప్ చేసి బలి తీసుకున్నారని అన్నారు .వారిద్దరి పోరు పాటలు మాటలు తెలంగాణ బిసి సమాజాన్ని కదిలించిందని అన్నారు. ఈ ఇద్దరి యోధుల స్వప్నం తెలంగాణ రాష్ట్ర సాధన బహుజన రాజ్య స్థాపన అని అన్నారు.తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న బహుజన రాజ్య స్థాపన సాధించుకోవాల్సిన లక్ష ్యంగానే ఉందని అన్నారు.వీరితో కలిసి మనమందరం నేటి పరిస్థితులకు అనుగుణంగా ఊపిరి ఉన్నంతవరకు బహుజన రాజ్య స్థాపన లక్ష ్యంగా పంచాయతీల నుంచి పార్లమెంట్ వరకు చట్ట సభల్లో బీసీల వాట కోసం కుల జన గణన కోసం పాదయాత్రలు ,సమావేశాలతో బీసీ సమాజాన్ని చైతన్య పరుస్తూ ముందుకు సాగాలని అన్నారు . తుంగతుర్తి మండలం లోని కొత్తగూడెంలో మే 16న మారోజు వీరన్న వర్ధంతి ,మే 26 భువనగిరిలో జరిగే బెల్లి లలితక్క వర్ధంతి సభలకు తీన్మార్ మల్లన్న , ఒట్టే జానయ్య, ఏపూరి సోమన్న , సుధ గాని హరి శంకర్ గౌడ్ , బెల్లి కృష్ణ, సంగెం సూర్యారావు తదితరులు హాజరవుతారని. తెలిపారు.

# సామాజిక కార్యక్రమాలతో సేవలందించడమే లక్ష్యం

*త్రిపురారం.ప్రభాతవార్త:*

ప్రజా, సామాజిక సమస్యలపై తనదైన శైలిలో స్పందించి పదవులతో సంబంధం లేకుండా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందించడమే తమ లక్ష ్యమ ని త్రిపురారం తాజా మాజీ సర్పంచ్ అనుముల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేసిన సందర్భంగా మాట్లాడుతూ మండల కేంద్రానికి వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజల సౌకర్యార్థం తమ సొంత కర్మలతో చలివేంద్రం తో పాటు, మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ కేంద్రాన్ని ఏర్పాటు చేసి ప్రజలకు వాటిని అందిస్తున్నారన్నారు. అవే కాకుండా గ్రామంలో తమ దృష్టికి వచ్చిన త్రాగునీరు, డ్రైనేజీ, పారిశుద్ధ్య సమస్యలతో పాటు ఆపదలో ఉన్న ఆపన్ను లను ఆదుకోవడంలో తమ వంతు సహకారమందిస్తా మన్నారు. ఈ మధ్యకాలంలో వినూత్నంగా దేశ సేవలో తమ గ్రామానికి చెందిన జవాన్ల తల్లిదండ్రులకు పాద పూజా కార్యక్రమాన్ని చేపట్టటం పట్ల సర్వత్ర హర్షా తి రేకా లు వ్యక్తమ య్యాయి. ఈ సందర్భంగా ఆయనను పలువురు



# సీఎం సహాయనిధి పేదల పాలిట ఒక వరం

*నూతనకల్..మే12 ప్రభాతవార్త.*



.సీఎం సహాయనిధి పేదల పాలిట ఒక వరమని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి అన్నారు. సోమవారం తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ ఆదేశానుసారం సీఎంఆర్ఎఫ్ చెక్కును మండల పరిధిలోని మిర్యాల గ్రామానికి చెందిన కొమ్ము పరమేష్ లింగంపల్లి గ్రామానికి చెందిన మహబూబా లకు. చెక్కును అందజేసి మాట్లాడారు. అనుకోని ప్రమాదాలకు గురైన, అనారోగ్యానికి గురైన నిరుపేద కుటుంబాలకు సీఎం సహాయ నిధి ఒక గొప్ప వరము అని, పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పుల పాపయ్య అనంతుల శీను కారింగుల ఏక సాయిలు రాచకొండ అయోధ్య సజ్జన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు

*త్రిపురారం. ప్రభాతవార్త:*

మండల కేంద్రంలో యాదవుల ఆరాధ్య దైవమైన ను సోమవారం యాదవ సోదరులుఘనంగా, సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా విచ్చేసిన ఎమ్మెల్సీ ఎం సి కోటిరెడ్డి కి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి వారికి అభినందనలు తెలుపుతూ ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక సేవను అలవర్చుకోవాలన్నారు. ఆయనను ఘ నంగా సన్మానించారు. రాం చందర్ నాయక్ ప్రత్యేక పూజలు.... గంగ దేవమ్మ తల్లి పండుగలు ట్రైకా ర్ మాజీ చైర్మన్ ఇస్లావత్ రాం చంద ర్ నాయక్ కల్పనదంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా జిల్లా కాంగ్రెస్ నాయకులు మర్ల చంద్రారెడ్డి గంగమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అ ల్లి పెద్దిరాజుయాదవ్, స్థానిక తాజా మాజీ సర్పంచ్ అనుముల శ్రీనివాస్ రెడ్డి, అనుముల శ్యాంసుందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, పి.బి శ్రీనివాస్, కసిరెడ్డి నరేష్, బాలరాజు యాదవ్, బాల్తి సత్యనారాయణ, బైరం కృష్ణ, జంగిలి శ్రీనివాస్, బతుకు నాగయ్య, పల్లెబోయిన సైదులు తదితరులున్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు

*చౌటుప్పల్, మే 12 ప్రభాతవార్త*

చౌటుప్పల్ మండలం జైకేసారం గ్రామ పరిధిలో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో కరంటోతు విజయ్‌కుమార్(20) తీవ్రంగా గాయపడినట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. వలిగొండకు మోటార్ సైకిల్‌పై వెళ్లి తిరిగి వస్తున్న సమయంలో గ్రామ శివారులోకి రాగానే చౌటుప్పల్ నుంచి వలిగొండ వైపు వెళ్తున్న ట్రాక్టర్ ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో గాయాలకు గురైన విజయ్‌కుమార్‌ను చికిత్స నిమిత్తం హైద్రాబాద్ ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.




# టార్పాలిన్ పట్టాలు అందుబాటులో ఉంచాలి

*ప్రభాతవార్త, నడిగూడెం, (సూర్యాపేట)*



కాంటాలు వేసికొనుగోలు కేంద్రాల నుండి ధాన్యం వెంటనే మిల్లులకు తరలించాలని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు పేర్కొన్నారు.సోమవారం వారం చివ్వేంల మండలంలోని కుడకుడ మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు సందర్శించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటివరకు 9725.06 క్వింటాల ధాన్యం కుడకుడ కొనుగోలు కేంద్రం నుండి తరలించడం జరిగిందని తెలిపారు.రైతులు తాలు లేకుండా తూర్పాల పోసి శుభ్రమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకి తీసుకోనిరావాలని తేమ శాతం 17రాగానే సీరియల్ ప్రకారం కాంట వేసి మిల్లులకు తరలించాలని నిర్వాహకులనకు సూచించారు.ఆకస్మిక వర్షాలు పడుతున్నందున వడ్లు తడవకుండా టార్పాలిన్ పట్టాలు అందుబాటులో ఉంచుకోవాలని నిర్వాహకులకి ఈ సందర్భంగా సూచించారు.ఈ కార్యక్రమంలో సెంటర్ ఇన్చార్జి చిట్టెమ్మ,సభ్యురాలు గణిత రైతులు తదితరులు పాల్గొన్నారు

# పోలీసు కుటుంబానికి ఆర్థిక చేయూత

*ప్రభాతవార్త, నడిగూడెం, (సూర్యాపేట)*



సూర్యాపేట జిల్లా కోదాడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లోపని చేస్తున్న కానిస్టేబుల్ రాంబాబు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగినది. దివంగత పోలీసు సిబ్బంది కుటుంబాల అవసరాలు తీర్చడం లో భాగంగా పోలీసు చేయూత పథకం ద్వారా కానిస్టేబుల్ రాంబాబు కుటుంబ సభ్యులకు 2 లక్షల రూపాయల పోలీసు చేయూత పథకం చెక్కును ఎస్పీ నరసింహ జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం రాంబాబు కుటుంబ సభ్యులకు అందించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సిబ్బంది కుటుంబాల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ పోలీసు శాఖ కృషి చేస్తుంది. రాంబాబు కుటుంబాన్ని పోలీస్ శాఖ అన్ని విధాల ఆదుకుంటుందని ఎస్పి తెలిపారు. చేయూత పథకం నిర్వహణకు జిల్లా పోలీసు సిబ్బంది ప్రతి నెల జీతం నుండి విరాళం అందిస్తున్నారు అని అభినందించారు, పోలీసు కుటుంబాలకు అండగా నిలుస్తున్నారు అన్నారు. ఏ ఆర్ అదనపు ఎస్పీ జనార్ధన్ రెడ్డి సెప్షల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నాగభూషణరావు, పోలీసు సంఘం అధ్యక్షులు రామచందర్ గౌడ్, వెల్ఫేర్ ఆర్ఎస్ఐ సాయిరాం, కుటుంబ సభ్యులు కిరణ్, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# వేల్పుల నాగయ్య కుటుంబాన్ని పరామర్శించిన గిరిధర్ రెడ్డి

*నూతనకల్.. మే 12 ప్రభాతవార్త..*

. మండల పరిధిలోని మిర్యల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వేల్పుల వెంకట మల్లు తండ్రి వేల్పుల నాగయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి సోమవారం పరామర్శించి వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాగయ్య మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో దరిపెల్లి వీరన్న అనంతుల శీను గుణగంటి వెంకన్న గోరుగంటి రామచంద్రరావు సామ సుధాకర్ రెడ్డి మ్నేచు లింగమల్లు కొమ్ము పరమేష్ మండల యూత్ అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్ కాస శంకర్ వేల్పుల రఘు బోల్క సైదులు ముత్యం మహేష్ మరికంటి అశోక్ కాసరవి తదితరులు పాల్గొన్నారు

# దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

### కొలిశెట్టి యాదగిరిరావు సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యు లు

*తుంగతుర్తి. మే 12. ప్రభాత వార్తనెల*

20వ తేదీన దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు కొలిశెట్టి యాదగిరిరావు అన్నారు సోమవారం సిపిఎం పార్టీముఖ్య కార్యకర్తల సమావేశం లో పాల్గొని కందాల శంకర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగాహాజరై మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక కార్మిక వ్యతిరేక కర్షక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశంలో అన్ని ప్రాంతాల్లో ఈనెల 20వ తేదీన సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని అన్నారు. దేశంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు పెట్టుబడిదారులకు పెద్ద ఎత్తున రాయితీలను పేద మధ్యతరగతి వర్గాలకు అనేక రకాలైన బారాలను మోపుతూ వారి బతుకులను బజారున పడే విధంగా నిర్ణయాలను తీసుకుంటుందని విమర్శించారు బిజెపి ప్రభుత్వం నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అయినంక 11 సంవత్సరాల కాలంలో పెట్రోల్ డీజిల్ ధరలను అనేకసార్లు పెంచిందని నిత్యవసర వస్తువుల ధరలకు అదుపు లేకుండా పోయిందని నిరుద్యోగ సమస్య విపరీతంగా పెరిగిపోయిందని అన్నారు దేశంలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయకపోగా ఎన్నో సంవత్సరాలు కొట్లాడి సాధించుకున్న కార్మికుల 29 చట్టాలను తొలగించి వాటి స్థానంలో నాలుగు కోడులను తెచ్చి కార్మికుల పొట్ట కొట్టిందని అన్నారు రైతులకు స్వామినాథన్ కమిషన్ నిర్ణయాన్ని అమలు చేయకుండా రైతాంగానికి తీవ్రమైన నష్టాన్ని



చేకూర్చే చట్టాలను తీసుకొచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు బిజెపి ప్రభుత్వం ప్రజల మేలు కోసం కాకుండా కొద్దిమంది ఆదాని అంబానీ లాంటి కార్పొరేటు శక్తులకు ఈ దేశ సంపాదన దోచిపెడుతుందని దుయ్యబట్టారు అందుకే ఈ దేశంలో ఉన్న అన్ని ట్రేడ్ యూనియన్ రైతు సంఘం కార్మిక సంఘం ఉద్యోగ సంఘాలు ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఈనెల 20వ తేదీన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జరుగుతున్నందున అన్ని వర్గాల ప్రజలు మేధావులు ఉద్యోగ సంఘాలు పాల్గొని ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని అన్నారు ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బుర్ర శ్రీనివాసు పులుసు సత్యం మండల కార్యదర్శి వద్దే శ్రీనివాస్ పో లోజు సైదులు గుమ్మడవెల్లి ఉప్పలయ్య దేవరకొండ యాదగిరి తోపాటు పళ్ళ సుదర్శన్ బత్తుల జనార్ధన్ వీరయ్య లో పాల్గొన్నారు

# రొడ్డ అంజయ్య ఆశయ సాధన కోసం పాటుపడాలి

*చౌటుప్పల్, మే 12 ప్రభాతవార్త*

రొడ్డ అంజయ్య ఉద్యమ స్ఫూర్తితో ప్రజా సంఘాల నాయకులు పనిచేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి.జహాంగీర్ అన్నారు. సోమవారం స్థానిక కందాల రంగారెడ్డి స్మారక భవన్‌లో రొడ్డ అంజయ్య తృతీయ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఆయన ప్రజా సంఘాలను ఏకం చేస్తూ సిపిఎం పార్టీ అభ్యున్నతికి, ప్రజల సమస్యలపై చేపట్టిన ఉద్యమాలను ప్రస్తుతించారు. ఆయన ఆశయ సాధన కోసం పాటుపడాలన్నారు. అనంతరం భూమి ఉపాధి హామీ– పాలకుల వైఖరి అన్న అంశంపై బొల్లు యాదగిరి అధ్యక్షతన సదస్సు నిర్వహించారు. వ్యవసాయ కార్మియ సంఘాల ఆధ్వర్యంలో రొడ్డ అంజయ్య నాయకత్వంలో చేపట్టిన ఉద్యమాలు, సాధించిన విజయాలు తదితర అంశాలపై ఈ సందర్భంగా చర్చించారు. ఈ కార్యక్రమాల్లో బట్టుపల్లి అనురాధ, బూర్గు కృష్ణారెడ్డి, గంగదేవి సైదులు, ఎండి.పాషా, రాగీరు కిష్టయ్య, గోశిక కరుణాకర్, రాచకొండ రాములమ్మ, సిర్పంగి స్వామి, బొజ్జ బాలయ్య, వీర్లపల్లి ముత్యాలు, గుంటోజు శ్రీనివాస్‌చారి, అంజయ్య, చొక్కా కుమారి, కోట రామచంద్రారెడ్డి, చీరిక సంజీవరెడ్డి, మోహన్, సుదర్శన్, యాదయ్య,



శ్రీశైలం, రవీందర్‌రెడ్డి, అశోక్, శ్రీను, రమణారెడ్డి, శ్రీనివాస్, శ్రీను, నందీశ్వర్, సాలయ్య, శ్రీకాంత్; వెంకటేశం, రొడ్డ భగత్, రొడ్డ రాములమ్మ, కొంతం శ్రీనివాస్‌రెడ్డి, బాలరాజు, ముత్యాలు, శేఖర్ తదితరులున్నారు.నాయకులు ఎండి.పాషా, ఎర్ర ఊషయ్యల ఆద్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బోయ యాదయ్య, గోశిక కరుణాకర్, బండారు నర్సింహా, బత్తుల దాసు, బి.స్వామి, రాజు, విక్రమ్, ప్రకాష్, ఎండి.ఖయ్యూం, ఎండి.ఖాసీం, నందిపాటి మనోహర్, రామచంద్రారెడ్డి, దాసరి ప్రకాష్ తదితరులున్నారు.

# క్రీడలు మేధస్సును పెంచుతాయి

### ఉచిత శిక్షణ శిబిరాన్ని ప్రారంభించిన ఎస్పీ

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*

వేసవి సెలవుల సందర్భంగా జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో సూర్యాపేట పట్టణంలో జిల్లా పరిషత్ పాఠశాల లో పిల్లలకు వేసవి ఉచిత శిక్షణా శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని జిల్లా పోలీసు , జిల్లా బాల భవన్ ఆధ్వర్యంలో ఎస్పీ నరసింహ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు పిల్లల కోసం కాలనీ పిల్లల కోసం ఈ శిక్షణ శిబిరాన్ని ప్రారంభించామని దీనిలో పిల్లలకు మేధస్సు, జ్ఞాపకశక్తి, ప్రయోగాత్మక విధానం పెంపొందించే విధంగా ప్రయోగాత్మక ఇంటలిజెన్స్, యోగ, క్రాఫ్ట్, మ్యూజిక్, కర్ర సాము, సాంప్రదాయ నృత్యం, సంగీత పరికరాలు, ఇండోర్ ఆటలు మొదలగు అంశాల గురించి శిక్షణ ఇవ్వడం జరుగుతుంది, పాఠశాల పిల్లలు ఎవరైనా ఈ శిక్షణను సద్వినియోగం చేసుకోవచ్చని అన్నారు. పిల్లలు భావిభారత పౌరులని,బావి భారత పౌరులు దృఢంగా ఉండాలి, తల్లిదండ్రులు గురువులు చెప్పేది బుద్ధిగా నేర్చుకోవాలి, మేధస్సును, జ్ఞాపకశక్తిని పెంచే ఆటలపై దృష్టి పెట్టి అలాంటి ఆటలు ఆడుకోవాలి, పిల్లలు మొబైల్ ఫోన్లకు దూరంగా ఉండాలని అన్నారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి, మంచి స్నేహితులను ఏర్పాటు చేసుకోవాలి అన్నారు. గురువుల నేర్పే విషయాలను జ్ఞాపక శక్తితో కూడిన అలవాట్లను మంచిగా నేర్చుకుని భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవాలి అన్నారు. పోలీసులు సమాజ రక్షణకోసం ఉన్నారు, సైనికులు నిజమైన హీరోలు అన్నారు. మద్యం మత్తులో వాహనాలు నడిపిన, దొంగతనాలు, అసాంఘిక చర్యలు, విద్యాసంస్థల్లో వేదింపులు ఇలా ఏవైనా స్థానిక పోలీస్ లకు, డయల్ 100 కు తెలపాలి అని విద్యార్థులకు తెలిపారు. ప్రస్తుత సమాజంలో మహిళలు ఉన్నత స్థాయికి ఎదుగుతున్నారు, అన్ని రంగాల్లో రాణిస్తున్నారు, ఆపరేషన్ సిందూర్ ను ముందుకు తీసుకెళ్ళి విజయవంతం చేసినది ఇద్దరు మహిళా అధికారులే అని అన్నారు.అంతరిక్షానికి వెళ్లి ప్రయోగాలు చేస్తున్నారు, పిల్లలు మంచి భవిష్యత్తులో స్థాయికి వెళ్ళాలని అన్నారు.కార్యక్రమం అనంతరం రిఫ్రెష్మెంట్ కోసం పిల్లలకు పండ్లు, బిస్కెట్ అందించారు.ఈ కార్యక్రమం లో ఏఆర్ అదనపు ఎస్పీ జనార్ధన్ రెడ్డి, సూర్యాపేట డివిజన్ డి.ఎస్.పి పార్థసారథి, జిల్లా బాల భవన్ సూపరింటెండెంట్ రాధాకృష్ణా రెడ్డి, భాల భవన్ సభ్యులు రిటైర్డ్ అధ్యాపకులు అమిధ్ ఖాన్, యోగా గురువు, జిల్లా బాల భవన్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు






# కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం

*మిర్యాలగూడ. మే 12 ప్రభాతవార్త*



కాంగ్రెస్ ప్రభుత్వంతోనే మిర్యాలగూడ నియోజక వర్గం అభివృద్ధి సాధ్యమని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కెతావత్ శంకర్ నాయక్ అన్నారు. సోమవారం దామరచర్ల మండలంలోని దిలావర్ పూర్ కొత్తగూడెం డబుల్ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి ప్రారంభించి వారు మాట్లాడారు. దిలావర్ పూర్ గ్రామం నుండి వయా మిట్టగూడెం, కొత్తగూడెం వరకు డబుల్ రోడ్డు నిర్మాణ పనులకు రూ. 9కోట్ల నిధులను విడుదల చేసి పనులను ప్రారంభించడం జరిగిందన్నారు. రోడ్డు నిర్మాణంతో గ్రామస్థుల సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. మరి కొద్ది రోజుల్లో ఇందిరమ్మ కాలనీ నుంచి దిలావర్ పూర్ వరకు రూ.11కోట్ల నిధులతో రోడ్డు నిర్మాణ పనులను, అదేవిధంగా మిర్యాలగూడ నుంచి వయా టీక్యాతండా, కొత్తపేట, గోన్యాతండా, కేజేఆర్ కాలనీ, కేతావత్ తండా, దిలావర్ పూర్ వరకు రూ.15కోట్లతో డబుల్ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తామన్నారు. అనంతరం దామరచర్ల మండల కేంద్రంలో నిర్వహిస్తున్న శ్రీ ముత్యాలమ్మ తల్లి జాతరకు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గాజుల శ్రీనివాస్, కొమ్ము దాసు తదితరులు ఉన్నారు.

# స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం ఖాయం

### కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మార్క రఘుపతి గౌడ్

*పరకాల మే 12 (ప్రభాత వార్త*

)ప్రభుత్వం ఏ క్షణాన స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించిన కాంగ్రెస్ అభ్యర్థులు ఘన విజయం సాధించటం ఖాయం అని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మార్క రఘుపతి గౌడ్ ఒక ప్రకటనలో ధీమా వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం చేసిన అప్పుల కారణంగానే ఇచ్చిన హామీలను నెరవేర్చటంలో కొంత ఆలస్యం జరుగుతుందని ఆయన చెప్పారు.ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయాలన్న సంకల్పంతో ప్రభుత్వం ముందుకు సాగుతుందని గతంలో భూ ఆక్రమణలు అవకాశం ఉన్న ధరణి స్థానంలో భూ భారతి చట్టాన్ని అమలులోకి తెచ్చి జిల్లాకో మండలంలో పైలట్ ప్రాజెక్ట్ గా సాగిస్తుందని ఆయన తెలిపారు. తెలంగాణా ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణాను అభివృద్ధి పథాన నడిపించాలన్న పట్టుదలతో ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణా దేశంలో అభివృద్ధి సాధిస్తున్న రాష్ట్రంగా రూపొందటం ఖాయం అని అన్నారు. పరకాల నియోజకవర్గం లో మెగా టెక్స్ టైల్ పార్క్ తో ఎంతో మందికి ప్రతక్ష ర్యంగా వేలాది మందికి పరోక్షంగా ఉపాధి లభిస్తుందని అన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతుందని ఆర్థిక పరిస్థితి బాగా లేని కారణంగా కొంత సమయం పడుతుందని తెలిపారు.ప్రజా పాలనలో అన్ని వర్గాలు అభివృద్ధి చెందటం ఖాయం అని అన్నారు. ఎస్సీ వర్గీకరణను దేశంలో మొదట అమలు చేసింది తెలంగాణా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్న విషయాన్ని గుర్తు చేశారు. తెలంగాణాలో చేసిన కులగణనను ఆదర్శంగా తీసుకుని కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా కులగణనకు శ్రీకారం చుట్టిందని అన్నారు. భారతదేశం పై పాకిస్తాన్ ఎన్ని కవ్వింపులు చర్యలు చేపట్టిన భారత్ దే విజయం అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. దేశానికి అండగా ముక్త కంఠంతో ప్రజలందరు సైన్యానికి అండగా నిలుద్దాం అని అన్నారు.

# ఏసీబీకి చిక్కిన సూర్యాపేట డిఎస్పీ

## పట్టణ సీఐకేసులో రిమాండ్ చేయకుండా ఉండడానికి 25 లక్షల రూపాయలు డిమాండ్

## 16 లక్షలకు కుదిరిన డీల్

*సూర్యాపేట టౌన్, మే 12, ప్రభాతవార్త*



:మెడికల్ కేసుకు సంబంధించి 25 లక్షల రూపాయలు లంచంగా డిమాండ్ చేసి 16 లక్షలకు డీల్ కుదుర్చుకున్న కేసులో సూర్యాపేట డిఎస్పీ కే.పార్థసారథి, పట్టణ సీఐ పి. వీరరాఘవులను సోమవారం సాయంత్రం ఏసీబీ అధికారులు ట్రాప్ చేసి పట్టుకున్నారు. ఏసీబీ హైదరాబాద్ రేంజ్ ఏఎస్పి కమలాకర్ రెడ్డి, ఏసిపి జగదీష్ చందర్, ఏసీబీ నల్గొండ యూనిట్ అధికారులు సంయుక్తంగా సోమవారం సాయంత్రం సూర్యాపేట డిఎస్పీ కార్యాలయంలో సోదాలు నిర్వహించారు. ఈ మేరకు సోమవారం సాయంత్రం డిఎస్పీ కార్యాలయం వద్ద ఏసీబీ అధికారులు విలేకరులకు విషయాలను వివరించారు. సూర్యాపేట పట్టణ పరిధిలో క్రైమ్ నెంబర్



166/2005 కేసు కు సంబంధించి స్కానింగ్ సెంటర్ నిర్వాహకుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఏసీబీ అధికారులు దాడులు జరిపారు. ఈ కేసులో ఫిర్యాదు దారుని అరెస్టు చేయకుండా, రిమాండ్ చేయకుండా ఉండడానికి గాను పట్టణ సీఐ ఫిర్యాదుదారున్ని డిఎస్పీతో మాట్లాడాలని చెప్పగా ఫోన్ సంభాషణ ద్వారా 25 లక్షల రూపాయలు మొదటగా డిఎస్పి, సీఐ డిమాండ్ చేశారని, ఈ విషయాన్ని ఫోన్ సంభాషణ ద్వారా నిర్ధారణ చేసుకున్నామని ఏసీబీ అధికారులు తెలిపారు. తదుపరి ఫోన్ సంభాషణల ద్వారా 16 లక్షల రూపాయలు ఇవ్వడానికి పోలీసులు, ఫిర్యాదుదారుడు పరస్పరం అంగీకరించుకున్నారు. అనంతరం ఫిర్యాదుదారుడు తన వద్ద అంత డబ్బులు లేవని చెప్పడంతో ఏసీబీ అధికారులను ఆశ్రయించడం జరిగిందన్నారు. సూర్యాపేట డిఎస్పి, కస్టడీలోకి తీసుకున్నామని, కోర్టు ముందు హాజరు పరుస్తామని ఏసీబీ అధికారులు వివరించారు. ఎవరైనా ప్రభుత్వ అధికారి, ఉద్యోగులు లంచం డిమాండ్ చేసినట్లయితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని, ఏసీబీ టోల్ ఫ్రీ నెంబర్ 1064 ను సంప్రదించాలని ఏసీబీ అధికారులు చెప్పారు. అంతేకాకుండా ఏసీబీ తెలంగాణ సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ లో వాట్సాప్ నెంబర్ 94404 46106 , ఫేస్బుక్, ట్విట్టర్ ద్వారా కూడా ఫిర్యాదు చేయవచ్చని, ఫిర్యాదు దారిన వివరాలు గోప్యంగా ఉంచబడతాయని చెప్పారు.

# వైభవంగా గరుడ సేవ మహోత్సవం

## పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులు

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*

గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామంలో శ్రీ నూతన పూరి వేణుగోపాల స్వామి గరుడసేవ మహోత్సవం సోమవారము అంగరంగ వైభవంగా జరిగింది. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆలయం నుండి బయల్దేరిన స్వామివారిని ప్రజల దర్శనార్థం గరుడసేవపై పురవీధుల గుండా ఊరేగించారు. పెద్ద ఎత్తున భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామివారికి మంగళహారతులు కట్న కానుకలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. గరుడ సేవ మరుసటి రోజైనా మంగళవారము ఉదయము స్వామివారి రథోత్సవం జరగనుంది. గరుడ సేవ మహోత్సవం పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా గ్రామంలో జాతర సందడి నెలకొని ఉంది. రథోత్సవానికి తరలివచ్చే



భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ కమిటీ చైర్మన్ నాగపురి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు దగ్గరుండి ఏర్పాట్లు చేస్తున్నారు.

# బాధితుల సమస్యల పరిష్కారమే గ్రీవెన్స్ డే

*సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త*



ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ బి గితే మహేష్ అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయం లో నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 26 ఫిర్యాదులను జిల్లా ఎస్పీ స్వీకరించారు . ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు.

# అంగరంగ వైభవంగా వేణుగోపాలస్వామి కళ్యాణం

*.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..*

తంగళ్ళపల్లి మండలం రామన్న పల్లె గ్రామంలో రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి కళ్యాణం వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య కనుల పండువగ జరిగింది. ఈ కళ్యాణ మహోత్సవంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం కళ్యాణ మహోత్సవాన్ని తిలకించడానికి వచ్చిన భక్తులకు,గ్రామస్తులకు శ్రీరామ ట్రాక్టర్ అసోసియేషన్ వారు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు,ఆలయ కమిటీ నిర్వాహకులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ సేన అంటే భయం ఎందుకు

## .గ్రామ,గ్రామాన కేటీఆర్ సేనాను బలోపేతం చేస్తాం

*..తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.*

.తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కేటీఆర్ సేన నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ సేన మండల అధ్యక్షుడు నందగిరి భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ కేటీఆర్ సేన అంటే భయం ఎందుకని కాంగ్రెస్ నేతలను ప్రశ్నించారు. కేటీఆర్ సిరిసిల్లలో ఐదుసార్లు గెలిచి దేశ రాజకీయాల్లో యూత్ ఐకాన్ గా గుర్తింపు పొందారని పేర్కొన్నారు. ఆరు గ్యారెంటీలు,ఫ్రీ బస్,రైతు రుణ మాఫీ లో ప్రభుత్వం దారుణంగా ఫెయిల్ అయిందని అన్నారు. రాజీవ్ యువ వికాసానికి సిబిల్ స్కోర్ పెట్టి తప్పించుకొనే ప్రయత్నం చేస్తున్నారు తెలిపారు. కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మెంగని మనోహర్ పై చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ఖండించారు. సిరిసిల్ల నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి గొప్ప నాయకుడు కేటీఆర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో కేటీఆర్ సేన మండల అధ్యక్షులు నందగిరి భాస్కర్ గౌడ్,ఉపాధ్యక్షులు మామిడాల విజయ్,రేగుల రాజు, ప్రధాన కార్యదర్శి తౌటి శివ,మండల ఇంచార్జ్ మామిడాల ఉమా శంకర్,సోషల్ మీడియా అధ్యక్షులు విన్ను బాబు,సోషల్ మీడియా ఉపాధ్యక్షులు,బోట్కు అజయ్,కేటీఆర్ సేన గ్రామ శాఖ అధ్యక్షుడు బాలసాని వెంకటేష్,ఉపాధ్యక్షులు బోను గాని మహిపాల్,కార్యదర్శి మిడిదొడ్డి శ్రీకాంత్తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వం

*సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త*

కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేసి కార్మిక చట్టాలను యధావిధిగా కొనసాగించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ డిమాండ్ చేశారు. మే 20 న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు సంబంధించిన పోస్టర్లు , కరపత్రాలను సోమవారం సి ఐ టి యు జిల్లా కార్యదర్శి కోడం రమణ సిరిసిల్ల మున్సిపల్ కార్మికులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ గారు మాట్లాడుతూ కార్మిక చట్టాల , హక్కుల పరిరక్షణ కోసం మే 20 న దేశవ్యాప్తంగా జరుగుతున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో సిరిసిల్ల మున్సిపల్ కార్మికులందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు సుల్తాన్ నర్సయ్య , కార్యదర్శి కాసారపు శంకర్ నాయకులు ఏల్పుల బాలయ్య , దేవరాజు , మల్లేశం , రాజయ్య , నరేష్ , అర్జున్ , మమత , లచ్చవ్వ , ఉమ , రమ మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు



# మే 20న జరిగే సమ్మెకు కార్మికులు కదలి రావాలి

*.ప్రభాతవార్త, ముస్తాబాద్*



కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేసి కార్మిక చట్టాలను యధావిధిగా కొనసాగించాలని సిఐటియు ముస్తాబాద్ మండల అధ్యక్షుడు లోకిని శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మే 20 న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు సంబంధించిన పోస్టర్లు , కరపత్రాలను సోమవారం సి ఐ టి యు ముస్తాబాద్ మండల అధ్యక్షుడు లోకిని శ్రీనివాస్ కార్మికులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు లోకిని శ్రీనివాస్ మాట్లాడుతూ కార్మిక చట్టాల , హక్కుల పరిరక్షణ కోసం మే 20 న దేశవ్యాప్తంగా జరుగుతున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో ముస్తాబాద్ మండల కార్మికులందరూ పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ముస్తాబాద్ సిఐటియు అధ్యక్షుడు లోపిని శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కొల్లాటి బాబు, ప్రధాన కార్యదర్శి లచ్చి గారి రమేష్, బడుగు బిక్షపతి, కోమట పోచయ్య, రాజు, దేవరాజు, శ్రీను, సుధాకర్, బాబాయ్, రేణుక వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కార్మికులు పాల్గొన్నారు.

# బదిలీ పొరపాటు వేతన గ్రహపాటు

**బ్యాన్‌లో బదిలీ కావడమే చేసుకున్న పాపమా..**

**వేతనాల మంజూరిలో బదిలీ ఉద్యోగులకు ట్రెజరీలో తప్పని కొర్రీలు**

**నెలల తరబడి వేతనాలు నిలిపివేత**

**మాకేం సంబధం లేదని దాటవేస్తున్న ఉన్నతాధికారులు**

ప్రభాతవార్త -భువనగిరి

ఉన్నతాధికారులు చేసిన బదిలీ పొరపాటు ముగ్గురు రెవిన్యూ ఉద్యోగుల వేతనాలకు గ్రహపాటుగా మారింది. పరిపాలన సౌలభ్యంలో భాగంగా బదిలీ కాబడిన సదరు ముగ్గురు ఉద్యోగుకలు నెలల తరబడి వేతనాలు అందడం లేదు. వేతనాల బిల్లు మంజూరు విషయంలో అధికారుల ధోరణి తప్పించుకునేలా కొట్టోచ్చినట్లు కన్పిస్తుంది. అసలు బదిలీ జరిగిన విధానమే తప్పంటు తేల్చి చెబుతున్న ట్రెజరీ అధికారులే ఇతర శాఖా అధికారులపై తప్పును నెట్టేస్తూ ట్రెజరరీ శాఖలో పనిచేసే కొంత మంది అధికారులు కొర్రీలు పెడుతుండటంతో తీవ్ర గందరగోళానికి గురౌతున్నారు. మోటకొండూరు తహాశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహాశీల్దార్‌గా పనిచేస్తున్న ఎం.సురేష్ గత ఏడాది అక్టోబర్ మాసంలో కలెక్టరేట్‌లోని భూ సేకరణ విభాగానికి బదిలీ అయ్యారు. అలాగే రామన్నపేట డిప్యూటీ తహాశీల్దార్‌గా పనిచేస్తున్న ఎ.శివగణేష్ కుమార్, భువనగిరి తహాశీల్దార్ కార్యాలయంలో రెవిన్యూ ఇన్స్‌పెక్టర్‌గా పనిచేస్తున్న కదారి శ్రీనివాస్‌రెడ్డిలను ఎస్‌డిసి యూనిట్ -1కు బదిలీ చేశారు. నెలలు గడిచి పోతున్నా వేతనాలు మాత్రం మంజూరు కావడం లేదని బాదిత ఉద్యోగులు ట్రెజరరీ కార్యాలయానికి వెళ్లి ఆరా తీస్తే మీరు బదిలీలు బ్యాన్ ఉన్న సమయంలో బదిలీ అయినందున వేతనాలు చేయడానికి నిబంధనలు అడ్డు వస్తున్నాయని తేల్చి చెప్పడంతో తీవ్ర గందరగోళానికి గురయ్యారు. చేసిన తప్పును సరి చేయాల్సిన అధికారులే తప్పు చేస్తే తమ గోడు ఎవ్వరికి చెప్పుకోవాలో దిక్కుతోచని సుడి గుండంలో కొట్టుమిట్టాడుతున్నారు. బదిలీల పుణ్యమా అంటూ తాము నెలల తరబడి నుంచి వేతనాలు పొందలేని దుస్థితి నెలకొందని వారు ప్రభాతవార్తతో వాపోతున్నారు. తమ సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర స్థాయి ట్రెజరరీ అధికారులతో పాటు రెవిన్యూ అసోసియేషన్ సభ్యులకు మొర పెట్టుకున్నా ఫలితం లేకుండా పోవడంతో గత్యంతరం లేక బాదిత రెవిన్యూ ఉద్యోగులు సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో తమ గోడును లిఖితపూర్వకంగా విన్నవించుకున్నారు. వాస్తవంగా గత ఏడు మాసాల క్రితం బదిలీ అయిన డిప్యూటీ తహాశీల్దార్‌కు వేతనాలు అందకపోవడంతో తమ కుటుంబ పోషణ కష్టంగా మారిందని ఆవేధన వెలుబుచ్చారు. మరో డిప్యూటీ తహాశీల్దార్ ఎ.శివగణేష్‌కుమార్ కిడ్నీ సమస్యలతో బాదపడుతున్నామని, చేతిలో చిల్లి గవ్వ లేక వడ్డీ వ్యాపారుల వద్ద అప్పులు చేసి వైద్యం పొందాల్సిన దుస్థితి నెలకొందని ప్రభాతవార్తతో కన్నీళ్ల పర్యంతమై తన ఆవేధన వెలుబుచ్చారు. ఒకరి తప్పులను మరొక్కరిపై నెట్టేస్తూ అసలు సమస్యను పరిష్కరించకుండా నెలల తరబడి వేతనాలు అందకుండా చెప్పులు అరిగేలా తిప్పించుకుంటున్న బాధ్యులపై చర్యలు తీసుకుని ఎలా బాదితులను హక్కున చేర్చుకుంటారో వేచి చూడాల్సిందే.




# వైభవంగా వైశాఖ పౌర్ణమి అర్చనలు

**- ఘనంగా అన్నమయ జయంతి ఉత్సవం**

**శ్రీస్వయంభు శివలింగమునకు ఘనంగా రుద్రాభిషేకములు**

మేళ్లచెరువు మే 12 ప్రభాతవార్త

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో, శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామివారి ఆలయంలో, శ్రీనగర్ కాలనీ లో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకల్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో, ప్రియానగర్‌లో వేంచేసియున్న శ్రీవేణుగోపాలకృష్ణ ఆలయంలో, కోదండ రా మాలయంలో సోమవారం వైశాఖ పౌర్ణమి సందర్భంగా, అన్నమయ జయంతి సందర్బంగా ప్రత్యేక అభిషేకములు, సహస్రనామ అర్చనలు, పారాయణములు, సు దర్శన యాగములు, హోమములు, పూర్ణాహుతి, పల్లకీ సేవలు, దైవ నామస్మరణ భజనలు, కీర్తనలు, గుడి సేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత వైభవం గా జరిగాయి. ఈ సందర్భంగా భక్తులనుద్ధేశించి నల్లాన్ చక్రవర్తుల వేంకట ప్రసాదాచార్యులు మాట్లాడుతూ వైశాఖ పౌర్ణమి రోజున విష్ణుమూర్తి 2వ అవతారమైన కూర్మావతారం అవతరించిన పవిత్రమైన రోజు అని మరియు 12 మంది అళ్వారులలో ముఖ్యమైన నమ్మా ఆళ్వార్ జన్మించింది వైశాఖ పౌర్ణమి రోజున అని, సాం ప్రదాయపరంగా కూడా వైశాఖ పౌర్ణమి చాలా అపూర వ్వమైనదని, ఈరోజు మహా వైశాఖిగా పిలుచుకుంటారని వివరించారు. కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ మాట్లాడు తూ వైశాఖ పౌర్ణమిరోజున 8 పాదాలతో, సువర్ణ రెక్కలతో, సింహపు దేహంతో శరభేశ్వరుడు అవతరించాడని శివభక్తులకు చాలా ముఖ్యమైన పవిత్రమైన రోజు అ ని అన్నారు. వాసుదేవాచార్యులు మాట్లాడుతూ నేటి వైశాఖ పౌర్ణమి విష్ణు భక్తులకు, శివ భక్తులకు చాలా విశిష్టమైన, పవిత్రమైన రోజుగా భావిస్తారని అన్నారు. శి వ కేశవులకు ముఖ్యమైన



నేటి వైశాఖ పౌర్ణమి అన్ని దేవాలయాల్లో భక్తి శ్రద్దలతో జరుపుకున్నారు. శ్రీవేంకటేశ్వరుని ఆలయాల్లో అన్నమయ (అన్నమాచారు ్యలు) వి గ్రహాలకు, చిత్రపటాలకు అనేక రకాల పూలను అలంకరించి అన్నమయ జయంతిని విశేషంగా నిర్వహించారు. శ్రీవేం కటేశ్వరస్వామివారిని వేలాది కీర్తనలతో ఆరాధి ంచిన అన్నమయ జయంతి చాలా విశేషమైనదని, చాలా పవిత్రమైనదని వేద పండితులంతా అన్నమయ భక్తి కార్య క్రమాల గురించి వివరించారు. ఈ కార్యక్రమా లలో కొంకపాక శివధనుం జయశర్మ, సుదర్శనం ప్రసాద ాచార్య లు, మోహ నకృష్ణవ ాచార్యులు, బట్టర్ శేషు, స్వర్ణ యాజివెంకట నారాయణ, వామదేవ శివా చార్య, మారేపల్లి పవన్‌కు మారాచార్యులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# జర్నలిస్టుల అధ్వర్యంలో...

## వీరజవాన్ మురళీనాయక్‌కు ఘన నివాళులు

మిర్యాలగూడ, మే 12 ప్రభాతవార్త



భారత్ పాక్ యుద్దంలో అమరుడైన వీరజవాన్ మురళినాయక్‌కు మిర్యాలగూడ జర్నలిస్టులఅధ్వర్యంలో సోమవారం రాత్రి పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద కొవ్వొత్తులతో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టులు ఖాజాహమీదొద్దీన్ మాట్లాడుతూ భారత్ పాక్ యుద్దలో శత్రువులను అంతం చేసేందుకు తమ ప్రాణాలను లెక్క చేయకుండా పోరాడారని కొనియాడారు. అయన దేశానికి చేసిన సేవలు మరువలేనిదన్నారు. మురళినాయక్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అయన కుటుంబానికి జర్నలిస్టులు అండగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు మహమ్మద్ అస్లాం, అయూబ్, వాడపల్లి రమేష్, నాజిమ్, నరేందర్‌రెడ్డి, జంగా లక్ష్మణ్‌యాదవ్, మహేష్, జర్నలిస్టులు బొంగరాల మట్టయ్య, బాలాజీరావు, భాస్కర్, నాగా చారి, విరిగినేని లక్ష్మణ్, జయరాజు, మంద సైదులు, నడ్డి శివకుమార్‌యాదవ్, హరీష్, నాగభూషణం, సుదర్శన్, నర్సింహ్మా, భరత్‌కుమార్, కొత్తపల్లి సైదులు తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారణ చేయాలి

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట



)ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమల్లోకి తెచ్చిన భూభారతి చట్టం క్రింద రైతులు ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలన జరిపిన మీదట క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ చేయాలని కలెక్టర్ తేజస్ నందు లాల్ పవర్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ పి రాంబాబుతో కలిసి కలెక్టర్ రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించారు. భూభారతి దరఖాస్తుల పరిశీలన, విచారణ అంశాలపై మార్గ నిర్దేశం చేశారు. ముందుగా డస్క్ వర్క్ ద్వారా రెవెన్యూ రికార్డులతో దరఖాస్తులు వివరాలను సమగ్రంగా పరిశీలన చేసుకోవాలి, అనంతరం క్షేత్రస్థాయికి వెళ్లి నిబంధనల కనుగుణంగా విచారణ జరపాలన్నారు. విచారణ జరిపేందుకు వెళ్లే ముందుగా దరఖాస్తుదారునికి నోటీసు అందజేయాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు వేగవంతంగా చేయాలని తెలిపారు. హుజూర్నగర్ ,కోదాడ డివిజన్లో 98!! దాన్యం కొనుగోలు పూర్తి అయ్యాయని, తుంగతుర్తి, సూర్యాపేట డివిజన్ లోని సెంటర్లో ఇంకా కొనుగోలు జరుగుతున్నాయని తెలిపారు. రెవెన్యూ సిబ్బంది ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించాలని, ఎండలు బాగా ఉన్నందున జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ వారం రోజులలో ధాన్యం కొనుగోలు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మీసేవ లో పెండింగ్ సర్టిఫికెట్స్ లను పరిశీలించి త్వరగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కోర్టు కేసులు త్వరగా పరిష్కరించబడాలని దీనికోసం కార్యాలయంలో ఒక ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేయాలని కలెక్టర్ తాసిల్దార్లకు ఆదేశించారు. జిల్లాలోని అన్ని రెవెన్యూ గ్రామాలలో గ్రామాల వారిగా గ్రామ ప్రొఫైల్ తయారు చేయాలని తాసిల్దార్లకు కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో భూభారతి కార్యక్రమంలో భాగంగా పైలెట్ ప్రాజెక్టు క్రింద చేపట్టిన గరిడేపల్లి లో జరిగిన రెవెన్యూ సదస్సులలో మొత్తం 1690 దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ తెలిపారు. ముందుగా సిబ్బంది భూభారతిలో దరఖాస్తు చేసిన వారికి నోటీసులు పంపాలని దానిలో క్షేత్రస్థాయిలో పరిశీలనకు వచ్చే తేదీలను కూడా చేర్చాలని కలెక్టర్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజావాణి, జిల్లా ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సూర్యపేట ఆర్డిఓ వేణుమాధవరావు, కోదాడ సూర్యనారాయణ, హుజూర్నగర్ శ్రీనివాసులు, అన్ని మండలాలకు చెందిన తాసిల్దారులు ,ఆర్డై, డీటీలు సిబ్బంది పాల్గొన్నారు.